ంబు ల్వారసేవకు ల్గజతురంగవ్రాతము ల్గల్గి శ్రీం
గోద్భాసి కుచేలగేహ మని పల్కం జెన్ను మీఱెన్ ధరన్
అ త్తఱిమిత్రుఁ డేఁగిర చ్యుతుఁడు న్బలభద్రుఁడు న్సహో

త్తములార వత్తునని సాదరుఁడై పురికేగెనాతఁడున్
శ్రము లుల్లసిల్లఁగఁ గుచేలు నెదుర్కొనవచ్చి పుత్త్రిల
త్తమ మైనపత్ని నయనోత్సవముం బచరించి రట్టిచోన్

ఒకభృత్యుఁ డేతెంచి సకలోపచారము
ల్గావించి మడివల్వఁ గట్ట నిచ్చె
నొకసేవకుఁడు దేవునకు నర్చన మొనర్పఁ
బుష్పగంధాదు లొప్పుగ నమర్చె
నొకపరిచారకుం డొగిఁ బంచభక్ష్యాన్న
మును దెచ్చి తాను వడ్డన యొనర్చె

నొకకింకరుంను భక్తియుక్తుండై విరజాజి
వీవన నొప్పుగా విసరం జొచ్చె

పుత్రమిత్రకళత్రసంపూర్ణహర్ష
యుక్తుండయి భోజన మొనర్చి యున్నతాగ్ర
సౌధముం గాంచి శ్రీకృష్ణు సంస్తుతించి
ప్రబలె [illegible] కుచేలవిప్రవరుండు



శ్రీ [illegible]

ప్రహ్లాద చరిత్రము

గా॥ శ్రీలక్ష్మీపతిద్వారపాలురు మునిశ్రేష్ఠోగ్రశాపావృత
త్రైలోక్యప్రళయావహాసురతను ల్దర్పాంధకారు ల్మహా
హ్యాశాకల్పులు కశ్యపాత్మజులు దుర్వ్యాపాంగలోలాత్మకుల్
వెలిం బేర్చి రిలన్ హిరణ్యకశిపుండక్కాంచ నాక్షుండొగిన్

॥ బాహుబలాఢ్యుఁ డయ్యును దపంబున బ్రహ్మవరంబు
లంది ఘో
రాహవభూమి దేవతల నందఱ నోర్చి హిరణ్యనేత్రుఁడు
స్సాహ మెలర్ప భూగ్రహణతత్పరబుద్ధి నదల్ప యజ్ఞవా
రాహ మెదిర్చి యద్దనుజు వ్రచ్చి వసుంధరఁ బ్రోచె నుద్ధతిన్

॥ అనుజునివార్తయు న్హరిపరాక్రమము న్విని శోకవహ్నికి
న్మనమున రోషమారుత మమందజవంబునఁ దోడు సూప న
నుజవరేణ్యునగ్రజుఁ డుదగ్రతపంబును మందరాద్రిపై
నొరుచు నుండెఁ దేవనికరోగ్రవనంబు దహించుకోరికన్

॥ అట్టితఱి న్మహేంద్రుఁడు భయంకరవృత్తిని దాడి వచ్చి త
త్పట్టణము న్వెస న్విడిచి పాఱెడిదైత్యులఁ జూచి నవ్వుచుం
ట్టపురాణి గర్భవతి పాపభయంబును దక్కి పెన్నరుల్
ట్టిపరాభవించుచు నభంబునకుం గొనిపోవఁ జొచ్చినన్

॥ నను రక్షింప సమర్థు లెవ్వరో కదా నాథా, దయాం
భోనిధీ

తిను వెల్ల న్వడఁగంగఁ జొచ్చె నకటా దైన్యంబు వాటిల్ల నీ
స్తనుఁ వజ్రాయుధుఁ డయ్యె నేమొ విపుల వే, దక్కించి తే
హా, విధీ
యని పెల్లేడ్చెను సాధ్వి; నారదుఁడు దాయన్నచ్చెలానిల్లనన్

ఉ॥ ఓస తిపవిత్రాతిలక దీనతను గానక యేడ్వ వలదే సి
మ్మానినిగర్భజాతుఁ డసమానుఁడు వైష్ణవభక్తుఁ డక్కటా!
స్త్రీనిహతి స్వకీర్తి చెడు; ధీనిధి వయ్యును నింద గాంచెదే?
మానుము మాను మిప్పనిఁ బ్రమాదము సుమ్మిది దేవతాధిపా

చ॥ అన నతఁ డోమహాత్మ వినుమంతటి మున్ను నుద్భవించు పు
త్త్రిని దెగటార్పఁ బూనితి హితుం డతఁ డొట వచించి తీవు మే
ని చనియె నాతిమణిఁ బ్రియంబునఁ బ్రోవ మునీంద్రుఁ డాశ్రమం
బున నిడి తత్త్వబోధఁ బరిపూర్ణముగా నొనరించి యంపినన్

ఉ॥ రాక్షససార్వభౌముఁడు వరంబుల నంది మదించి యాసహ
స్రాక్షముఖామరావళి నిరంతరముం జలపట్టి పోరి త
ద్రక్షితలోకము ల్గొని నిరంకుశవృత్తిని యజ్ఞభోక్తయై
దక్షత మీఱి లోకతతి దగ్ధ మొనర్పఁగఁ జాలి భాసిలెన్

ఉ॥ సేవ లొనర్చుచుం గతసశిక్షల నుల్కుచుఁ దల్లడిల్లుచు
న్మా వెత వాయు టెన్నఁడొ రమాపతి బ్రోవఁ దలంచు టెన్నఁడో
హో, విధి! యంచు దేవగణ మార్తిని జెంద భవిష్యదర్థము
శ్రీ వెలయన్న భస్థగ వచించెఁ; దథాస్తని దేవతాళియున్

గర్భస్థుఁడై నవాఁడు పు
ణ్యవ రహితంబు లయిన నారదు వాక్కుల్

నిర్భీతి స్మరణ చేయుచు
నర్భకుఁ డుదయించె రాక్షసాగ్రణిసుతుఁడై

శా॥ ఆలగ్నంబు శుభగ్రహావళియుతం బాచార్యుఁ డీక్షించి ర
క్షోలోకాంతకుఁ డౌనెయుంగుటను సంక్షోభిల్లె నింద్రామరుల్
మీ లంచు న్మొద మంది రట్టితతిఁ జేర్చెం బుత్త్రిభిక్షాదులం జై
త్రిలోక్యప్రజగాంచెఁ దండ్రి పిలిచెం బ్రహ్లాదయాఖ్యచు న్నుతున్

ఉ॥ ముద్దుగ నిత్తమ్ముల నుప్పరిలి ముచ్చటగాఁ బెనుపొందనగ్రజుం
డవ్వనజోదరుం దలఁచి యాడుచుఁ బాడుచు నుండెఁ దండ్రికిన్
జెవ్విధి శౌర్యసారుఁ డగు నేక్రియ బుద్ధిని గాంచు గాంచుఁ దా
నెవ్వగ నొంది విద్యలను నేర్ప విధించెను శుక్రపుత్త్రులన్

మ॥ చదివెన్ శాస్త్రములస్త్రశస్త్రసమితిన్ సాంగంబుగా వేదతంత్రం
ముద మొప్పంగ గ్రహించె నెయ్యది గురుల్ మోదంబుతోఁ జెప్పిర
య్యది పెన్వేడ్కఁగ నప్పగించుఁ గడు ప్రహ్లాదుండు సుధీసంపదా
స్పదుఁడై తజ్జనకుండు విద్యఁ గనుఁ దిచ్చెం బిల్వ నంపెన్ సుతున్

చ॥ గురువులు తోడ తెచ్చిరి ముకుందుని బాడుచువచ్చు బాలకుం
గరములఁ గ్రుచ్చి యెత్తి కృపఁ గన్గొని పెందొడలందుఁ జేర్చి నే
ర్పరి వనిపించుకొంటె? యొకపద్యము చెప్పుము కన్నతండ్రి నా
హరిమయ మెల్లలోకములు నన్యము లేదన దైత్యుఁ డిట్లనున్

శా॥ ఏమేమీ, దనుజారివర్ణనలు నీ కేరీతి వాక్రుచ్చె నీ
ద్యామాహాత్మ్యము మాపవచ్చిరెగురుల్ ధైర్యంబుతో నన్ను

స్వామి!, మాకెన లేదు నేరము భవద్గర్భాను లాచార చే
ష్టామర్కృపలు చెప్పినార మని లాచార్యాత్మజు ల్భీతులై

చ॥ అసురవిరోధి యాజ్ఞ గురు లర్భకునిర్ణని సామ దాన భే
దములకు బోధ చేయు కులధర్మము లైన త్రివర్గపద్ధతుల్
విమతుల కొఱకు అంపెను వివేకముతో వంశపద్మధర్త్రితో
గ్రహము మఱియు మోక్షమార్గము నగాధ విరక్తిఁ దెలంగ బాలకుల్

సీ॥ వైత్యారిని అంటుతనము మానఁ పుత్త్రుఁ
జంపింతు నని తాను తెంపు చేసె
శూలగదాఖడ్గ శుంభత్కరాళితోఁ
గసరుచు మూఁగె రాక్షసచయంబు
బహు ప్రొక్కికొనుచు దిగ్భయఘీంకృతులతోడఁ
బొంగుచు వచ్చె నేనుంగుగుంపు
కూర్చిరవిషాక్త లుక్కునఁ గ్రిక్కిఱిసి బుసగొట్టి
పెగుచుఁ జనుదెంచె భోగికులము

విసరె సుడిగాలి హోమాగ్ని వెలిఁది మండె
నిరనిధి పొంగె ధర క్రుంగె మేరు వడరె
వీరు లభిచార హోమంబు వేల్వఁ జనిరి
భానుఁడు వెలింగె శశి మంచు సోన గురిసె

మ॥ మఱియున్మారణకర్మము ల్వెలిఁగెరమ్మాదుర్మతి! యంచు నెం
డలు నెక్కొట్టు లదల్చి పాల్గడినఁ జిత్తస్థైర్యుఁడై చొచ్చుచు

స్వాంతవ స్వాంతక శ్రీహరిస్మరణతో వెల్గెం గుమారుం డెద
స్వాంతచిం దైత్యుఁడు పుత్త్రునైరమునను వ్రీడోగ్రశాంతికిన్.

చ॥ నృపులుగృహస్థులాడఁదలు నేర్వ విధించెను దైత్యుఁ డగ్గురు
ల్నిపుణత నేర్పుచో విమతనీతులు పొమ్మని తోడి బాలురం
గృపఁ గని బోధ చేసి హరికిన్ బ్రియభక్తులఁ జేసి బాలుఁడ
ప్యపకృతిఁ జెప్పి తండ్రికడ నగ్గురు నిల్పిరి శుక్రపుత్త్రకుల్

క॥ తేజము వెల్లఁగ రాక్షస
రాజు కనలి కటము లదరఁ బ్రహ్లాద సుతా
త్రాఁ జెడినకోతి వనముం
బోఁ జెఱిచినయట్లు కులముఁ, బొలియించెదవే?

శా॥ శత్రుల్, భూతచయంబు, దిగ్వ్రతతులు, శస్త్రాస్త్రపంక్తుల్, దివా
రాత్రంబు, ల్వర దేవయక్షనరతిర్యగ్జాతులు న్దిక్పతుల్
పుత్త్రా, బ్రహ్మవరప్రభావమున నన్బోకార్పఁగాఁ జాల రిం
కేతోవం గనుగొన్న మత్సములు లేరీరేడు లోకంబులన్

చ॥ దనుజవిరోధి మున్ను పినతండ్రి వధించినపాపి వాఁడు నే
నని మొనఁ జంపఁజూచితి భయంపడి డాగెను, మన్కి వీడెనో,
జనకవిరోధివై సహజశౌర్యము వమ్మొనరించి వంశవ
ర్థనపదవిం గలంచుచుఁ గృతఘ్నుఁడ వైతివి దుర్మతీ యవెన్

ఉ॥ వేదవిదుండు సత్వగుణవిశ్రుతకీర్తి విరాజితుండు లో
కాదరుఁ డార్యసమ్మతుఁ డహంకృతిదూరుఁడు భక్తియోగ

త్రోవదయుఁ డబ్జనాభవిహితాత్మ జ్వాలశీలుఁడు బాలుఁడైన ప్ర
హ్లాదుఁడు తండ్రిఁ జూచి వినయాన్వితుఁడై సవిశేష స్తుతిచే నిట్లనెఁ

సీ॥ నేను నీవ నెడియజ్ఞానంబు విడనాడి
చక్కఁగఁ జూడు రాక్షసకులేంద్ర
యీభూతసంఘంబు నీదిగ్వితానంబు
నీజీవకోటియు నీజగంబు
నెవ్వాఁడు కల్పించు నెవ్వాఁడు రక్షించు
నెవ్వాఁడు హరియించు నెఱిఁగి యుండు
నెవ్వనిమాయచే ఋషులు బ్రహ్మాదులు
నైన పరంజ్యోతిఁ గాన నేర


గీ॥ రట్టిబ్రహ్మస్వరూపుఁ డా హరిప్రపంచ
మయుఁడు దీనదయాళుండు నయవిదుండు
నమరుఁ డజరుఁ డజేయుండు నద్వితీయుఁ
డనుచుఁ గొనియాడు ప్రహ్లాదుఁ గని విభుండు

శా॥ సర్వవ్యాపకుఁడైనచో హరి నయస్తంభంబున జూపుదే
గర్వం బేటి కతండు లేనితఱి నిన్ఖండింతు నన్వల్కుచో
దుర్వారోగ్రకరప్రహార మిడె దైత్యుండాగ్రహాబాదగుఁడై
సర్వేశుండు నృసింహరూపధరుఁడై సాక్షాత్కరించెన్ వెసన్
సీ॥ బ్రహ్మాండభాండంబు పగిలించుగజార
వంబుచే స్తంభంబువ్రక్కలయ్యెఁ
బాషాణజాలంబు భస్మంబుగావించు
రౌద్రాగ్నిచే మిన్ను రాజి మండె

గంభీర ఘార్భుఘు ఘుర్ఘురార్భటు లెసఁగుచు
బ్రహ్మాండచే దిగ్భ్రమింపఁ బడగ
దిగ్దంతియూథంబు బెదరలంచుదంత సం
ఘట్టనచేఁ బృథ్వి కంప మొందె

గీ॥ హుంకృతి నదల్చి దైత్యేంద్రు నొడిసిపట్టి
యూరువులఁ జేర్చి నఖకరో రోగ్రధార
వక్షమును వ్రచ్చి ప్రేవుల వ్రెక్కలించి
హారములు దాల్చె నరసింహుఁ డాగ్రహమున

ఆ వీరాకారమగు నాయఁడమ్యో దివ్య తేజోభంగులు స్వాడిసం
జేర స్థితిలో లక్ష్మి; భక్తుఁడు పాలించెను; ప్రీతుఁడై శాంతుఁడై
శ్రీరామాయుతుఁడై మహీరమణుగాఁ జేయుచు ప్రహ్లాదునిక్
శ్రీరంజిల్లఁ దద్దయాసుధాంబుజలఁ బ్రోచెం జక్రి సంతుష్టుఁడై



గుండు అచ్చమాంబికా గ్రంథములు.

రామేశ్వరయాత్రా చరిత్ర [పద్యములు] ...	0	8	0
శ్రీకాళహస్తీశ్వర కల్యాణోత్సవము [వచనము] ..	0	8	[illegible]
విక్టోరియా మహారాజ్ఞీ చరిత్రము [పద్యములు] ...	0	8	0
స్యమంతకమణి [నాటకము]	0	8	0
కలహ రగంప	0	2	0
సత్కథామంజరి ప్రథమ భాగము	1	0	0
డిటో ద్వితీయ భాగము	1	0	0
డిటో పీఠిక	1	0	0
పూజావిధానము, పెండ్లిపాటలు, వరుసపాటలు వగైరా	0	9	[illegible]

గుండు సూర్యానంతనరహరిరావు బి. ఏ., బి. ఎల్.

జరాసంధవధ నాటకము [ప్రదర్శించుటకు గంటుపట్టును]	0	6	0

భువనగిరి కోదండపాణిగారివి.

అద్వైతబ్రహ్మేశ్వరీ తారావళి	0	4	0
పసిపాప	1	6	[illegible]

గుండు అద్వైతబ్రహ్మశాస్త్రిలుగారివి.

సత్రాజిన్నాటకము [యక్షగానము]	0	8	0
కుసుమకోమలీనాటకము [యక్షగానము] ..	1	0	[illegible]

పై పుస్తకములు గుంటూరు జిల్లాకోర్టు ప్లీడరయిన గుండు సూర్యానంతనరహరిరావు బి. ఏ., బి. ఎల్., యొద్ద దొరకును.

గణేశ్వరీయము [రఫ్]	0	12	0
డిటో [గ్లేజు]	1	0	0

ఇది భువనగిరి విజయరామయ్యగారు బి. ఏ., రామచంద్రపురాగ్రహారము గుంటూరు అని వ్రాసిన దొరకును.

సౌగంధిక పుష్పాపహరణము [నాటకము] ...	0	8	[illegible]
కోటప్పకొండ ప్రహసనము [హాస్యము] ...	0	2	0

ఇవి భువనగిరి బుచ్చిపరదేశ సోమయాజులుగారు, క్రొత్తపేట గుంటూరు అని వ్రాసిన దొరకును.

గుండు అచ్చమాంబికా ప్రణీతములయిన బుషభమహాకావ్యము ఘోషయాత్రా నాటకము త్వరలోనే వెలువడును.

గుండు సూర్యానంతనరహరిరావు, బి. ఏ., బి. ఎల్.,

Sree Satkathamanjari.

Vol. II.

(HEROINES)

By

G. ATCHAMAMBA.

PRINTED AT THE CHANDRIKA PRESS, GUNTUR

1920

PRICE RE 1

శ్రీ సత్కథామఞ్జరి.

(ద్వితీయభాగము)

శ్రీమతి భండు, అచ్చమాంబికా ప్రణీతము.

చంద్రికా ముద్రాక్షరశాల

గుంటూరు.

1920

దీనివెల 1—0—0

1. సీత (శ్రీరాముని భార్య)
2. శకుంతల (దుష్యంతుని భార్య)
3. దమయంతి (నలచక్రవర్తి భార్య)
4. సావిత్రి (సత్యవంతుని భార్య)
5. చంద్రమతి (హరిశ్చంద్రుని భార్య)
6. సుకన్య (చ్యవనఋషి భార్య)
7. మంగళాంబ (మంగళగౌరీవ్రతవిఖ్యాత భార్య)
8. సత్యవతి (ప్రేమానందస్వామి భార్య)
9. పద్మావతి (జయదేవస్వామి భార్య)

శ్రీమెఱయఁగ ముమ్మూర్తులుఁ
దామైమేల్గోరఁదగు సుధానిధి వాత్మా
రామబ్రహ్మము సీతా
రామా! యవధారు లోకరక్షణకామా॥

శ్రీ పరబ్రహ్మణే నమః

పీఠిక.

ఇయ్యది శ్రీ సత్కథామఞ్జరియందు రెండవ సంపుటము. ఇందు తొమ్మిది పతివ్రతామణుల చరిత్రలు వ్రాయఁబడినవి. సీత, శకుంతల, చంద్రమతి, దమయంతి, సుకన్య, సావిత్రులమాట వేఱుగాఁ జెప్పవక్కఱలేదు. మంగళాంబ చరిత్ర మంగళగౌరీ పూజతోఁ బాటు సుప్రసిద్ధమే. పద్మావతి, 'అష్టపదులు' వ్రాసిన భక్తాగ్రేసరుఁడు జయదేవుని ధర్మపత్ని. నవీనచరిత్రములలో నాంగ్లేయుల మొదటిదినములలో నిక్కట్టులపాలైన పతివ్రత సత్యవతిచరిత్ర కూడఁ నిందుఁ జేర్పఁబడినది.

ఈ గ్రంథమున మొదటిసంపుటమును బ్రచురించునపుడు నా మేనమామ గారైన కీ॥ శే॥ గుండు వాసుదేవశాస్త్రిగారు నా పేర పండితాగ్రేసరులకుఁ జేసిన విజ్ఞాపననే తిరిగిఁ వక్కాణించుచు నీ సంపుటమును బ్రచురించుచున్నాను.

చ॥ ఇలఁగల సత్కవిప్రకర మెంతయు లక్షణవేత్తలై సభా
స్థలులఁ జెలంగు పండిత వితానములుం దమ కూర్మిప్రీతియుం
దెలియులుఁగాఁ దలంచినను జిత్తముల న్గరుణించి తప్పుల
గ్గలిగినఁ జూచిదిద్దుదురుగాత క్షమింతురుగాత నిచ్చలున్॥

వాసుదేవసదనమ్,
అరండల్ పేట,
గుంటూరు. 7-11-20

ఇట్లు
గుండు అచ్చమాంబ

శ్రీ సత్యభామఞ్జరి

(ద్వితీయ భాగము)

సీత

ఉ॥ శ్రీమిథిలాధిపాత్మజ విశిష్టయశోనిధి ధర్మశీల శ్రీ
రామనృపాలుభార్య పతిప్రాపునఁ జక్కనిపర్ణశాలలోఁ
బ్రేమ వసించి కాంచి యటవీస్థలిఁ జిత్రమృగంబుఁగోరఁగా
వాఁసహానీయుఁ డాపితృవరాదరుఁడేగెఁ దదర్థ మవ్వనిన్॥

చ॥ పరువిడుచున్ నెసల్గనుచుఁ బచ్చికమేయుచు వాలమూర్చుచున్
ఖురమున నేలఁ ద్రివ్వుచు దిగుల్పడులాగున మేను గుంచుచున్
గరమలయించు కైతవము గన్గొని కూల్చెను రాముఁ డామృగం
బొరగుచు లక్ష్మణా! యనుచు నొక్కయెలుంగిడె దుష్టబుద్ధియై

శా॥ ఆయార్తధ్వనితోడనే నిలువు నీరై సీత 'హా! లక్ష్మణా!
మీయన్నన్ గని తోడుచూపి రిపు బల్మిం గూల్పవే' యన్న 'న
మ్మా! యేలోకము లందు రాము నెదిరింపన్జాలరెవ్వారు నేఁ
డీమె ట్లెట్టిదో' యంచు నేగ నతఁ డయ్యేణాక్షి వాక్యాలిచేన్—

పంతము మీఱ రావణుఁడు బ్రాహ్మణుఁడై చనుదెంచి భిక్ష ము
-ంత యొసంగు వేళఁ దనకర్కశరూపము జూపనాత్మ ని
ంతిని జెంది మూర్ఛిలినపట్టునఁ గైకొని పోవఁ జొచ్చినన్
తగఁ గన్ను విచ్చి తెలివిం గని భూసుత పల్కె నార్తయై

ఎక్కడ పర్ణశాల! యిపు డెక్కడ కున్నను చున్న దాన! నా
ృగు రామభద్రుఁ డెట! ధీనిధి లక్ష్మణుఁ డేడ నున్న వాఁ
డట! యీయరణ్యమున నాఁడి పాలయిపోవు దాననే!
ృసుఁ డెట్లు వచ్చె! ననురక్షణఁ జేసెడువార లేరొకో!

॥ మృగముం దెచ్చుచు నుండె రామనృప? స్వామీ!
కనం బోయి తే?

ంగ చాల్గం బడు చున్న మానినికి దిక్కెక్క కావరే దేవతల్!
కు వారెవ్వరు లేరె నీతిఁ దెలుపం ధర్మంబు లేదే భువి
గ బొందింపఁ దొడంగె రాక్షసుఁడు; వేవేనన్నుఁ గాపాడరే!

॥ హా! లోకైకధనుర్ధరా! పరమకల్యాణాత్మకా! సీతపా
లా గంచును నీకుఁ దెల్పఁగలవారెవ్వారు లేరైరిగా
లం బీగతి వచ్చె రాజ్యబుణ మక్కైకేయి యతిర్చె ని
న్నాలోకించెడి భాగ్యము న్గలుగ దాహా రామ నిరామకుఁ ?

వ॥ అని శోకించుచు ఋశ్యమూకగిరిపై నవ్వానరానీకముం
ని భూషావళి మూటఁ గట్టి విసరెం గల్యాణి; క్రవ్యాదుఁడా
పను మింట న్గొనివచ్చి లంక నిడె బల్మి న్నాతి సన్ స్త్రీలు బో

ధనముం జేయఁ దొడంగిరొక్క మొగిఁ దద్ధైర్యాము లుద్యద్గతిన్ ॥

ఉ॥ అచ్చుటలక్ష్మణుంగని భయంపడి రాముఁడు పర్ణశాలకున్
వచ్చి నిజేశ్వరి న్వెతకి వార్త జటాయువు దెల్ప వాయుజుం
డిచ్చిన భూషణం గొని దినేశ్వర సూనుని మైత్రి వాలిఁ గో
ల్పుచ్చి కపీంద్రులం బనిచె భూసుత వార్త నెఱుంగఁ గోరుచున్

చ॥ అడవులుఁ బట్టనంబులు మహాద్రులుఁ ద్రిమ్మరి తెన్ను
గానమిం
బడలెను రామసేనబలవంతుఁడు వాయుజుఁ డబ్ధి దాటి క
ట్టెఁడిదనుజుం డశోకవనిడించిన సాధ్వి దురంతదుఃఖ మే
ర్పడ వినఁ జెట్టుపై నిలుచు పట్టున వచ్చి దశాస్యుఁ డిట్లనున్

ఉ॥ ఈమహనీయసౌధచయ మీసుమవల్లరు లీవనంబు లీ
కోమలవాయువుల్ చిలుకకోయిలలు న్గనుఁగొమ్ము తెమ్మని
మోనిటు త్రిప్పి దిగ్విజయముం గొను మద్విభవంబు చూడు మీ
రాముని యాస వీడు మని రాక్షసుఁ డాడఁగ సీత భీతయై

శా॥ ఈ రెల్గొష్టఁ దృణంబుఁ గన్గొనుచు నయ్యేణాక్షి
వాక్రుచ్చె 'మా
శ్రీరామాస్త్రము వచ్చి శాత్రవశిరశ్ఛేదంబు గావించు'నం
చారక్షఃపతి ఖడ్గమెత్తి కొని డాయన్ రాఁగఁ దద్భార్యధ
ర్మామాఢి న్మరలించె; వాయుతనయుం డమ్మాతతో నిట్లనున్ ॥

సత్కథా యుజ్జ

। జననీ! రామునిబంట నన్గనుము నీసద్భూషలనా రఘువేం
ద్రున కర్పించితి లక్ష్మణాన్వితుఁడు శత్రుఘ్నాల్ప నున్నాఁడనన్
ప్రాణేశ్వరు నానవాల్గొనుచు నుర్వీజాత నిస్సంశయం
నఁ జూడామణి నిచ్చెదూత సమరంబుం జేసి శత్రుంగనెన్

। అట్టితఱిం దశాస్యుఁడు దురాగ్రహుఁడై కపితోఁకఁ
గాల్పఁగాఁ
ట్టడఁ జేసె దూత పురిఁగాల్చి రఘూద్వహుఁ గాంచి సీతఁగ
ట్టితెఱంగుఁ దెల్పె లవణాంబుధిఁ గట్టి కపీంద్రసేనతో
ముట్టడి వైచె లంక బలము న్జలముం గలరాముఁ డుగ్రుఁడై

॥ కదనతలంబునందు దశకంధరుఁ గూల్చి; విభీషణాఖ్యు రా
ప్రదవిని నిల్పి; వాయుజుఁ బంచిన సేమ మెఱింగి కాంత వ
చ్చిద నన రాఘవప్రభుఁడు సీత నలంకృతఁ జేసి తెమ్మనెన్
పదిని విరక్తయయ్యుఁ బతిమాట హితంబని తాల్చె నాదలన్

॥ చెఱనుండి వెడలి వచ్చినకాంత నిలమెచ్చు
నెట్లొకో యని రాముఁ డెంచుచుండెఁ;
బతిమోము దురదృష్టవతి నైన నేనెట్లు
చూతు నా యనుచింత సీత కొదవెఁ;
నన్నమో మొకవింతయై గనంబడె నేమి
కత మంచు సౌమిత్రి కలఁగఁ జొచ్చెఁ;
తులఁ దొలఁగించి సీత పల్లకిఁ దోవ
నణఁకువతో విభీషణుఁడు వచ్చె;

గీ॥ సింధుకోలువుండి రప్పించి నెలంత భర్త
జయము విన్పించి మదిని నిర్దయతఁబూని
ఖ్యాతికై రావణు వధింపఁగల్గినాఁడ
ననువుగల చోట వసియింపుమని వచించె!

మ॥ మొఱ గంపింప శిరంబు వంచి కడుతాల్మిన్ నిల్చి
కాల్గన్నులం
బయిపై వచ్చు నినీరు గాఱ మదినొవ్వన్వ్రీడి నిట్టూర్పుల
న్నయిరింప నగవలేకమాఱు పలుకన్ శక్తాత్మగాకున్కి ని
ర్దయుఁడౌనే రఘురాముఁడంచుఁ బతి చెంత స్సీత తానిట్లనున్.

ఉ॥ రాముని మందహాసముకరంబనురక్తినిఁ జూడ నోమనా
రా! మును గన్నకూరిమి తిరంబని యెన్నుచు నుంటినాత్మ నేఁ
డేమి తలంచుదాననిఁక నెయ్యది దిక్కన నేర్తు మారుతిన్
భూమిజఁ జూచిరమ్మనుచుఁ బుచ్చిన పల్కులు వీడఁ బాడియే॥

శా॥ పాణిం బట్టెడి వేళ నీపదములం బాయంగ లేదంచు వి
న్నాణం బొప్ప వచించె మా జనకుఁడెన్నన్ భీకరారణ్యముం
బ్రాణేశా! నినుఁ గాంచి స్వర్గమనుచుం భావించితి న్నాయుతం
బ్రాణంబుల్విడనుంటి నిట్టిపలుకుల్ వ్రాక్రువ్వ నెట్లెంచితో!

మ॥ పతిచిత్తంబిటులో యెఱింగి భరియింపన్వచ్చునే లక్ష్మణా!
చితిఁ బేర్పంగదె హవ్యవాహనునకున్ జేమోద్భవోడం బతి
వ్రతలాశించు ఫలంబు గాంతుననుచున్ వాపుచ్చె నాసాధ్వియ

ంలంపు న్గనియట్లొనర్చి నతిఖిన్న స్వాంతుఁడై యాతఁడుఁ.

ిలుగు పసిండి వల్వఁగొన చెంగులు చక్కఁగఁ జెక్కి రామచం
లమది నిల్పి, మ్రొక్కి, కరతో యుజముల్మొగిడ్చి నిష్ఠతో
నుసకుం బ్రదక్షిణము సల్పి, పతివ్రతనేని యజ్జగం
ఱుఁగ హవ్యవాహనుఁడు బ్రోచునుగాక నియగ్నిఁ దూఁకెన్ !!

హాహారావము దిక్కులం బ్రబలె; మిన్నం దెన్నిఖజ్వాలలో
బాహా సీత మహాపతివ్రత' యటంచో క్షుమ్మడిన్దుందుభు
హోత్స్యంబును జాటె; దేవతతి రామా' యంచుఁ బ్రార్థించె, నై
ం న్బాల్కడలిన శ్రీమామణిగ వ ర్తిల్లగనె న్లోకముల్ !

అలయిక లేదు మేన మొఱుఁగైకహా పట్టెడు చాయ వస్త్రము
ఁగదు పూలదండయుఁ ఖునర్ జిగిమాయదు జంకుఁ గొంకుఁ గొం
మును గానరాదు సతిధన్యత మెచ్చుచు జాతవేదుఁ డ
ంుఁ తుక సచ్చరిత్రియని భూపతి కిచ్చి వచించెఁ దత్సభర్

దేవతలెల్ల మెచ్చిన సతిన్గని భర్త తదీయ సద్గుణ
ంవరించె సీత తనచిత్తమునన్గడు సంతసిల్లెన
యు రామలక్ష్మణులు దివ్యవిమానము నెక్కి సేనతో
పలయుంబుఁ గాంచుచు నభోగతి నేగిరి మౌనిపూజ్యులై

భరతారాధితులై యయోధ్యముద మొప్పన్జేరి రాజ్యాత్మప్రస
రణంబు ల్భజియించి; రంతిపురి నిచ్చన్సీత చెల్లెం ద్రము

వ్వారఁగ నెంచుఁ గవుంగిలించి సుఖమే ప్రాఁబోండ్లన న్నొక్కియా
వురుమాచున్నని వచ్చితే యనిరి యాభూపుత్రిన కాంతలుౝ

ఉ॥ తల్లితలంప ధాత్రిఘనత త్యజ వార్థము చేల ఁ న్ని రా
జిల్లెడి పెట్టియున్ని సువు సీతయ నజ్జనకుండు పెంచెఁ బె
న్విల్లొ కసుంక మయ్యెఁ బది వేవురు మెచ్చిరి పెండ్లి లోకమం
దెల్లెడఁ గీర్తి పర్వెనిది యేఁ దివేలని రింతి నెచ్చెలుల్

సీ॥ అభిషేక సమయంబెయని యరుంధతి రాము
　　　　స్థానసంబుపై నతివనుచి చ
　బట్టాభిరాముఁ డై భర్తయుండ్రని కాన్క
　　　　సతికిచ్చి యిష్టంబు సలుపుమనియెఁ
　బతిమోము చూచిపావనిఁగాంచి వరువాజ్ఞ
　　　　రామభక్తునకుహారమునొసఁగె;
　దుడుకురక్కసిపించు దునుమవొల్లనిసీత
　　　　కరుణార్ద్రబుద్ధి లోకములు పొగడె;

గీ॥ సేనపేడ్కాల్చి సోదరుల్చెలఁగి కొలువ
　　　రాముఁ డర్ధాంగలక్ష్మితో రాజ్యమేలె
　　　నంతిపురి నేత్రపర్వంబె నైయె తనర్చె
　　　భర్తృసేవానిరతి సాధ్వివరఁగుచుండె!

శకుంతల

శా॥ శ్రీరుచిరాంగి మేనక విశేషతపం బొనరించు కౌశికుం
గూరిచి యింద్రుఁడంపసుత కూర్మిజనించె శకుంతజాలమా
హారమొసంగువేళఁ గృప నారసికణ్వ మహర్షి పెంచెనె
వ్వారికెఱుంగరాని భగవంతుని సత్కృప బాలఁ బ్రోసిలెన్.

చ॥ కిలకిలనవ్వునుం గొనును గేరునుఁ జేతులు చాచినప్పుడి
క్కులు పరికించి బోరగిలి కొంచెము నెమ్మొగ
మెత్తిచూచు నిం
పొలయఁగ బ్రాఁకులాడు నను మొయ్యననిల్చుచుఁ
గూరుచుండుఁ దే
నెలొలుకఁ 'దాతతాత' యనఁ నేరుచు ముద్దులపాప యాటలన్

క॥ విద్దెము చేయుచు నిలుచుచు
ముద్దుగ నడుగిడుచుఁ బెరిగి మునిసన్నిధి న
మ్ముద్దియ చనువున భయమున
విద్దె గఱచుచుండెఁ గడువివేకప్రౌఢిన్.

ఉ॥ ఆడుచుఁ బాడుచు న్మునికు లాగ్రణి చెంగటఁ
బ్రొద్దుపుచ్చు నీ
డీడగు కన్నెల న్గలిసి యింపగు చెట్లకు నీరుపోయు నా
డాడఁ జెలంగు తీవియల యందలి పూవులఁ గోసి తెచ్చుఁ బెన్
వేడుక దండఁ గుచ్చుఁ గను విందుగ వర్తిలు కాంతనిచ్చలున్

మ॥ ఒకనాఁడమ్మునియాశ్రమంబునకు నయ్యుర్వీశుఁ డేతెంచి ప
ర్ణకుటీరంబునఁ గన్వోఁగానక ప్రభాభాసిన్నరోజాక్షిఁ జి
ల్కకు బద్యంబు వచించుదానిఁ బెనువేడ్కఁ గాంచి
మాటాడుకో
రికతోఁ గొన్నినిమేషముల్నిలిచి వర్ణించెన్మదిన్గోమలిన్.

ఉ॥ చక్కదనంపుఁగాను నెఱచందురుఁ గేరెడినెమ్మొ
గంబు మే
ల్పెక్కులు వింతలేనగవుఁ జేరలఁగొల్చెడి కన్నుదోయి పెం
పెక్కిన ముద్దునాసమెఱుఁ గెక్కిన బంగరు చాయమేను నీ
చక్కెర లొల్కుపల్కులు నిజంబగుభూషలు కన్నెమిన్నకున్

మ॥ అని యుప్పొంగెడివానినే దతిథియయ్యబ్జాడనేతెంచె నం
చును బూజింప సుమాదులన్గొనుచునచ్చోనిల్చి త్రైలోక్యమో
హనలీల న్విలసిల్లుతేని మొగము య్యబ్జాక్షి చూచెన్మనో
ధనముల్నమ్మిచ్చిలువానిఁ గాంచుగతి నాత్మన్సొంపుదీపింపఁగన్.

సీ॥ నవమోహనాంగి క ణ్వముని మెచ్చుట నాఁగ
జనకుఁడుపనిమీఁదఁ జనియెననియోఁ;
దాతశావలెనె యు త్తమ తపస్వియనంగ
ననుఁ బ్రేమతోఁ బెంచు గౌనియె ననియోఁ;
దలిదండ్రులెవరు చంద్రనిభాస్య యనిపల్క
సకియమేనకయుఁ గౌశికుఁడు ననియె

రాచబిడ్డవె రా జ్యం రమనేలుమని వేడఁ
దల వంచి సిగ్గునఁ బలుకకుండెఁ;

గీ॥ పౌరవవిభుండు హ్రీజగావఁ బం చెనన్ను
మగువ! ముని లేమి కొంకెంత వగతునని యె
నతనిమాటల కర్థంబు లరసికొనుచుఁ
జెలులచట లేమి కొక్కింత కలఁగె నబల!

కలఁతన్మానిచి పెక్కుధర్మములు వక్కాణించి రాజన్యస
లజన్మెచ్చు వివాహభేదములఁ రక్తుండై చుబోధించియు
లుకుల్కణ్వ మహర్షి మెచ్చునని యొప్పంబల్కి నమ్మించినన్
నైనన్వీడనంచు బాసలిడి వేడ్కం బెండ్లియాడెన్సతిన్

అలదుష్యంతవిభుండు పట్టనముడాయన్వచ్చు వేళన్నకుం
దీనాననము న్గనుంగొనుచుఁ జెంతన్నిల్చి యేణాక్షి! నిన్
పింతున్మది నూరడిల్లుమని చెప్పెన్గంటనీటిం గొలం
నింకించుచు వీడుకొల్పె సతిదిక్కుల్సూచు చు న్లజ్జ న్

తోఁచియుఁ దోఁపనిమదిసం
కోచముతో నుండెనల శకుంతల జనకుం
జూచి చెలులు వచియించిన
లేచిపని నెపమున నవ్వలికినామెచనన్

అంతట మౌనిపుంగవుఁడు నాహ్నికము ల్నెఱవేర్చి సత్యధీ
కుఁడు యోగదృష్టిఁ గనిమంచినరుండని సంతసిల్లిచు

ష్యంతమహీశవంశకరు సర్వసులక్షణలక్షితున్సుతుం
గాంతువటంచుఁ దెల్పెఁదనగాదిలిపట్టిని గారవించుచున్

క॥ నిండెను వర్షత్రయమును
బంధువుగా సకియకొక్క బాలకుఁడొదవెన్
దండి మగంటిమితో ను
ద్దండుండై రాజ్యమేలఁ దగువాఁ డనఁగన్

చ॥ దినములు మాసముల్గడచెఁ దెల్విని బాలకుఁ
డొప్పుచుండె; నెం
డ్లనుగను వేడ్కరాఁ బొడగ లోకము మెచ్చఁజరించుచుండెఁ దా
తనిగమవేత్తయౌటఁ గులధర్మసుకర్మములొప్పఁ జల్పెఁ ద
జ్జననిసుతున్గనుంగొనుచు సంతసమొందుచు నుండెనాత్మలోన్

శా॥ సాంగోపాంగముగాఁగ వేదములు సచ్ఛాత్రాళివల్లింపసా
రంగశ్రేణిని బైకిఁ దోలు నగుచున్రాపుల న్బట్టు మా
తంగంబుల్ గర మీడ్చి రెంటఁగొనుచుం ఘట్టించి కొట్టున్భువిన్
సింగంబుల్గొని యాటలాడును మునిశ్రేష్ఠుం డెద న్మెచ్చఁగన్

క॥ అలదుష్యంతుఁడు రామికిఁ
గలఁగుచు సుత నంపఁ దలఁచి కణ్వుఁడు తగువా
రలఁ దోడు చేసి నీతులు
జలజలఁ గన్నీరు దొరఁగ సకియకుఁ దెలిపెన్

తల్లిరో ! సత్యమే జయము దైవసమానుఁడు నుమ్ము భర్తని
ల్లము నెవ్వనా నుతజీనోర్చ్వవహింపుము మాఱుమాటరాఁ
గను బాగ యందుఁ పతి చిత్తమెఱింగి మెలంగుమమ్మ వి
ల్లరు మెచ్చఁగ న్నతి యిచ్చు మెయిన్ మనుమమ్మ నన్నతిన్

। అనుచు న్మన్మనిఁగౌఁగిలించి సుతమూర్ధాఘ్రాణము న్జేసి దీ
ల న్నాశ్రిక్కుల నందుచుం బలికి యంప న్నారెతో మాపవె
నుకం దండ్రి మొగంబు వాశ్రిముముకై వీక్షించుచున్గంటినీ
గ్రగింబుచ్చుచునిల్చి నిల్చిచనె ధీరుల్మెచ్చ నయ్యింతియున్॥

అదె యిదె పట్టనం బనుచు నల్లనఁ జూచుచు హాస్తినాపురం
దరియఁ జొచ్చెఁ గణ్వముని ముద్దులపట్టి ధరాధినాథుఁ డ
య్యదనున సత్సభాంతరమునందు వసించెను మంత్రియుక్తుఁడై
దమున మౌనిశిష్యులు ప్రభు న్గని పల్కి రుదాత్తచిత్తులై

ఘనుఁడౌ కణ్వమహర్షి పల్కులివె యిక్కాంతామణిన్

స్వామిం

। నేలేనితఱి వ్వరించితివి మ త్పుత్రి న్సతీలోకమా
ను గైకొంటకు సంతసిల్లితిని దు ష్యంతప్రభూ! వంశవ
ఁడౌ నీభరతుండు త్వత్సుతుఁడు సద్ధర్మంబు పాలింపుమా

అన విని కర్ణముల్ హరహరా! యనిమూసి

నరేశ్వరుండు మీ

ర యెవర్తొ కణ్వముని వాక్యము లెట్టివొ నే నెఱుంగఁబో

మ్మని కనుఁ ద్రిప్పఁ జేసి యల యంగన మేను వడంక భర్తపా
మునఁ దిగులొందుచుండఁగ నెనుబోతులు వచ్చెఁ దుఃఖమాఁపు నంతన్.

చ॥ జ్వలనుని పొంత్తిఁ దోఁచు మహతి చయ్యఁదలంచుచుఁ గాంత మేనునే
ప్పులఁ బొరలించి కట్టుమనఁ బొంగుచు వచ్చెడి శోకవేదన
న్నలఁగుచు నిల్చి నిల్చి పలుక న్నసుకట్టిన మాటరాక గొం
దలమున మోమువంచు దయతప్పఁగ దాయనితల్లడిల్లుచున్.

మ॥ మొగ మొక్కించుక యొగగాంచి పలుకన్ మోమాటమ్మింతొ చెడెన్
బగసాధింపఁ దలంచె నేమిగతి భూపశ్రేష్ఠుఁ డిట్లాడట
న్నగుబా టౌనుగదా తలంప బ్రతుకె న్నన్యాభరమ్మైతొఁ జెసె
జగతి న్గల్గినపంచభూతములు నా సత్యంబె పాలింపవే !

ఉ॥ నన్ను వరించునాఁ డనిన న్యాయము లిప్పుడు కానరావు ము
న్నెన్నఁడు నిట్టిమోసము మహీస్థలిలో వినరాదు నేఁడు నా
పున్నెమె యిట్లుపండెను దపోధను నానతి వేఁడ నైతి నీ
కన్నసుతుండె ఱేఁ డనియొఁ గాఱియఁ బెట్టుటి దేమిధర్మమో!

క॥ అని తలఁచి ధర్మబోధన
మనూనముగఁ జేయుసాధ్వి నతినిష్టురతన్
గని ఱేఁడు పీఁడు నాకొడు
కనెడె? నగరి జనులు కడు రయంబ చను మనన్॥

మ॥ వినరే దేవతలార నాదు మొఱ! నావే ప్రాభవ సర్వేశ్వరా!

రే న్యాయము నేఁడుదిక్పతులు నాకష్టంబుల న్బాపరే!
రదుఃఖాంబుధి నుద్ధరించి మనుపన్గాంక్షింతు నన్పల్కు—తో
ఏ వెల్ల న్వడకంగ నావుర మానె న్దన్వంగి పేరెల్గునన్॥

వీఁడు నీపుత్రుండు విపులేశ! సతి పతి
వ్రత సత్యమున్ని మింట వాక్కు లొదవె
పరు లెవ్వ రెఱుఁగ రీతరుణిఁ గైకొన లోక
మునకు జంకితి నంచు ననియె భర్త;
మంత్రిసామంతరా ణ్మండలంబును సాధ్వి
సాధ్వి యంచు నుతించె సకియకీర్తి
భరతుఁ గౌఁగిటఁ జేర్చి భామ నంతఃపురం
బున గౌరవించె న ప్పుడమిఱేఁడు

తగుచుఁ బతిభక్తితో శకుం తల దనర్చె
సాధ్వియని యామె మెచ్చె దుష్యంతవిభుఁడు
కణ్వముని నెమ్మనము హర్ష కలనఁ గాంచె
ధరణి యువరాజ గరిమతో భరతుఁడొప్పె.

దమయంతి

ఉ॥ శ్రీదనర స్స్వయంవరము చెల్లుతఱి న్దమయంతి దిక్పతుల్
సాదర లౌచు నన్నలుని చందముఁ దాలిచి యుంట నించుకే
భేద మెఱుంగ లేక మది భీతిలి యర్యమ తేజుఁ గూర్చి లో
లోఁ దలపోసి నిల్చి సభ లోఁ దల వంచి వినీతచిత్తయై

సీ॥ నిషధేశు రప్పించు నియతిమై నీస్వయం
వరము మాతండ్రిచే ధరఁ జెలంగెఁ;
జిరకాలమునుండి వరియింపఁబడె మనో
వాక్కులచేత న వ్వైరసేని;
నక్కట సురదూతయై వచ్చి యతఁడె స
ద్ధర్మనిర్మల కీర్తిఁ బేర్మిఁ జూపెఁ
దలిదండ్రులట్లును తక్కులశీలములఁ గావఁ
దలఁపరే సురలార! ధర్మ మరసి

గీ॥ నిక్కముగ నలు లేప్పరై నిలిచి రార!
దిగధినాథపరీక్షగా నెగడె నేఁడు
దయకుఁ బాత్రిను గరుణింపఁ దలఁపరయ్య
యనుచు నాసాధ్వి దేవతా వినుతి సలిపె.

ఉ॥ ఆసతిచిత్త నిశ్చలత కచ్చెరు వందుచు మెచ్చి భూపద

సము మాని యయ్యనిమిషాధిపముఖ్యులు స్వేదవర్జిత
రణి గ్గనంబడిరి చిత్త మెలర్ప సరోజనేత్ర సం
తపుష్ప మాలగను పందునృగానిఁ కంఠమందిరేన్.

ఇంద్రాగ్నిధర్మవరుణులు
సాంద్రానందులు వరము లొసఁగి, యరిగిరి య
చ్చంద్రాస్యతో నలుఁడు ని
స్తంద్రియశోధనుఁ డు చనె నిషధగతి వేడ్కన్.

తగురీతి నుజ్జనెఁ గొన్ని వర్షములు సంతానంబు గల్గె న్నలు
ము న్మేలన జన్నము లిరిగె నీర్ష్య న్నృపములుం డవ్విభుం
(జొప్పించె దురోదరంబునకు నిద్ధాత్రిం గలిపేరిటుం
టట నేఁడు పణంబు లొడ్డుచును సాహంకారుఁడై వర్తిలెన్

సీ॥ యాగంబులను హవిర్భాగంబు లింద్రుండు
నిజరూపమునఁ గొంచు! నెమ్మిఁ జూపు
నక్షయధనవంతుఁ డక్షౌహిణీభర్త
బ్రహ్మణ్యుఁ డనుకీర్తిఁ బరగె ధరణి
ననుకూలవతి యైన వనితకా వ్వన నొప్పి
లోకసుపుత్రుఁడుఁ బుత్రియును దలంపఁ
గోరినచో నగ్ని నీరమ్ము లొదవించు
సచ్ఛక్తి గలఁడంచు జగము పొగడు;

గీ॥ నట్టి నలచక్రవర్తి కిక్కట్టులగునె

యక్కటకా ! మాయజూద మెల్లాపహృత్తె
భూమియుఁ బఱంబుగాఁ బోవ్ర కేమొయనుచు
దలఁచి దమయంతి యోజించెఁ దగినరీతి.

ఉ॥ ఆయమ భర్తయాజ్ఞఁగొని యాప్తపురోహితు కౌనసంగ వా
ర్ష్ణేయునిచే విదర్భపురిఁ జెచ్చెర బిడ్డల నిల్వఁబంచె జేఁ
డాయెడ రాజ్యమోలుపడి యప్పురి చెంగట మూడునాళ్ళు భా
ర్యాయుతుఁ డౌచు నిల్చి కడుపాఁకటి పెల్లునఁ గుందుచున్నెడన్.

సీ॥ కనకపక్షములఁ జక్కనిపక్షు లందొంద
కనుపించు గాంచి కాంక్షించుచుండెఁ;
చేలంబువైచి పక్షునిబట్టి నాహార
మగునంచు నలుఁడట్టు లాచరించె;
నయిరా సకాలంబు పయిబట్టుతో మింటి
కెగసెపక్షులు నిక్క మెఱుఁగఁ బలికె;
సతిమేనఁ దనచేన సగముగా నొకచీర
సవరించి యడవిలోఁ జనెడి త్రోవఁ;

గీ॥ గొందలము నొందుమదితోడఁ గూర్మిగదుర
రాజ్యముల కేగుబాటల బ్రబముగఁ జూపి
యబల ఘోరాటవులకష్ట మగ్గలంబు
బంధువుల చెంత మను మంచుఁ బలికె నలుఁడు.

ఉ॥ కన్నుల నీరుగ్రమ్మఁ బతిఁ గన్గొని రాజ్యవిభూతిఁ బాసి నీ

విధంబె. నెమ్మదికి నుమ్మలికంబగు నన్ను, బాయఁగా
నె భర్తకష్టముల నీఁది తరించును భాగ్య,గూడినా
మాలకింపు పృథివీ వర ! నీపద సేవఁ జేసెదన్ !

ని విలపించుసాధ్వి వినయాన్విత సత్యనురాగశీలఁ గ
కనుఁగొల్కుల న్దొరఁగు కూరిమిబాష్పచయంబు లొప్పనే
విడనాడ నంచుఁగడు నెయ్యముమీఱ వచించె భర్తపా
భూమిఁ దత్సతి పథశ్రమ నిద్దురఁజెంది మేల్కనన్.

నువిచ్చి కతిచెంతఁ వినరామి బెగడొంది
దిగ్గున లేచె స త్రీవెఁబోఁడి
ర నగంబు చించినయట్లులై తోఁప
గడగడ వడఁకె నక్కలికిమిన్న
లవంచి నేలఁ గొందలమొప్పఁ బరికించి
దీనత నొందె నిందీవరాస్య
పదముల పెనుతొట్రుపాటుతో దెసలెల్ల
నెఱుఁగక చూచె నయ్యేణనయన

గీ॥ పొదల వెదకుచుఁ బతిరాకఁ బొల్పులేక
యేకతంబున నెందుల కేప్పుడరిగి
తెట్టు లేతెంతు విటకుఁ బ్రాణేశ యనుచు
మాట వెడలని స్వరముతో, మగువ పలికె

॥ జాలిందూలితొ, దప్పినొందితివొ, పజ్జన్నిద్దుర న్జెందున

న్నాలోకింపవో, చేల మిట్టు లగునే హా! నాథ! దిక్కెవ్వరీ
నేలం ద్రిమ్మరు పిట్టు లొంటిమెయినే ని న్నాసి యిక్కానల
న్గాలెట్లాడెను నీకు నన్విడిచి యేగం దెంపు గావించుచో!

మ॥ అని యున్మత్తవిధంబున న్వెదకె న య్యుత్తాపులం బన్నగం
బనివార్యంబుగ మ్రింగుచో నెఱుకు డాయు న్వచ్చి రక్షించి కో
ర్కినెఱింగించి యమాలయంబు గని నారీరత్నము న్భర్తృద
ర్శనకాంక్షుందిరిగె న్మహాటవి సంజేచ్ఛం దన్మనోవేదనన్

సీ॥ పుణ్యాశ్రమం బొండుబొడఁ గాంచి సన్న్యాసి
శ్వరులకుఁ బ్రణమిల్లె భక్తి నామె;
యెవ్వరిదాన విం దేకతంబున నుండు
కత మేమి యనుప్రశ్న కలిగె నచటఁ,
గఁజూపు చెప్పి మత్కాంతుఁ గంటిరె వార్త
వినరామిఁ బ్రాణంబు విడుతు ననియె;
నలపత్నిఁ గాంచి మ న్నన మును లీని భర్తఁ
గలిసి రాజ్యసుఖంబు గాంతు వనిరి!

గీ॥ యగ్నిహోత్రము లమరు సుఫలపుష్ప
వనమదృశ్య మయ్యె వారిజాక్షి
చనుచుఁ గొంచునేగు సార్థవాహులు తోడు
చూపఁ జేదిపురము సొచ్చి నడిచె.

ఉ॥ ఆయింతి న్గని రాజమాత దయ డాయన్బిల్చి భాషించుచో

స త్య భా మ ఝ రి

యింట న్వసియింపు నీవిభుని సేమం బారయ న్వత్తునాన్
జ్ఞాలను నీచకృత్యముల నుచ్ఛిష్టంబు ముట్టన్ హితం
ఋప్ప ల్కనిన న్సునందఁ సుతదోడిచె న్నతి న్నిల్పుచున్

సైరంధ్రీవ్రత మూని సాధ్వీకడునిష్ఠం బుణ్యకార్యంబులన్
చారవివేకసంపదల ని చ్చ ల్పెంపు దీపింప గం
వ్యంతముతోఁ బ్రవర్తిలుచు హ్యాద్వీధి న్మనో నాయకుం
గ్గనుపించునో యనుచు నే మేమో తలంచు న్వాతన్

సుమము లైనాని దండగ్రుచ్చి తఱిఁ జూచు న్సంతసించు
న్వైరుల్
మొప్ప న్గొనిచేతికిచ్చు ననురాగం బొప్పఁ గేల్గందుని
మను న్మాలికసొంపు మెచ్చుఁ బతిప్రాపున్బాసి నేసట్లుప్రా
తోఁ నిల్చితి నింతపాపమని యెన్నన్బొబ్బలునే యక్కటా!

కలపంబు న్సమకూర్చ నీకు ననురాగం బొప్పు సద్రవ్యముల్
పున్బారుటఁజేసి నీదరికిఁ జిత్తంబత్త జ్ఞేరిని
తజ్ఞెందు నిమేషమక్కటకటా! సాన్నిధ్యము న్గానమిం
తజ్ఞెందునిఁ కెట్టులోర్వఁ దగు దుఃఖంబగ్గలంబయ్యెడున్!

మనియున్నవాఁడవే ననుఁబాసి ప్రాణేశ
ఘనమృగాకుల మైనకానలోన
నినుఁ గాంచిసుఖయింతు నని మానులనినారు
కల్లయోనిజ మొచక్కఁగ నెఱుంగ

నావార్తలెఱిఁగి మన్నన జూపెదవొ లేదొ
యెట్టులు నీయునికి నెఱుఁగ నేర్తుఁ
దలిదండ్రులును బిడ్డ లిల నెట్టులున్నారొ
వారలసేమమే పగిదిఁ దెలియుఁ

గీ॥ బుట్టితిని గౌరవము గల్గునట్టియింట
నమరతతి మెచ్చ నీకు నిల్లాల నైతి
మందభాగ్యనై నేనిట్లు కుందవలసె
ననుచుఁ బతిఁ గూర్చి విలపించె నతివమిన్న!

మ. ఒకవిప్రుం డరుదెంచి రాడ్గృహములో నెప్పైనపుణ్యాహవా
క్సుకృతిన్గ్గొని పద్మరేఖఁగల యాసుభ్రూవిలోకించి పో
లిక గుర్తించి సుదేవుడ న్గనుము తల్లీ! సౌఖ్యమున్నారు పు
త్త్రికయుంబుత్త్రుడు తల్లిదండ్రులు నినుం దేఁబంపిర మ్మాన్యయనెన్

సీ॥ కన్నీరు మున్నీరుగాఁ బర్వఁ దనబంధు
జనులసేమపు వార్త. సఖియ వినియెఁ;
దత్కారణ మెఱింగి తగ రాజమాతచె
ల్లెలిబిడ్డవని కౌఁగిలించి పలికెఁ;
దగుగౌరవమున నందలముతోడ విదర్భ
కనిపిరి రాజన్యుఁ డతనితల్లి
తలిదండ్రు లాత్మసోదరులు బిడ్డలుతోడ
రానామె యంతఃపురంబుచేరెఁ;

స త్క థా మ ఞ్జ రి.

జనని జనకుండు సోదరు ల్సొంతసిలిరి
యెలమిఁ గోసిరింద్రసేనుండు నింద్రసేన
కలబలగ మెల్లఁ దనచెంతఁ గలిగియుండి
కలవరము నొందె పతిఁ బాసి, కలికిమిన్న!

ంధులకడ నన్ను బ్రతుకుమీ యనుచు నీ
వెట కేగియుంటివో యెఱుఁగ రాదు;
మ్మ! నాయనఁ జూపుమని పిల్ల లడుగ నో
రాడ కున్నది శోకమాపుఁ బెట్లు?
స్వాంతలనుహర్ష మిడుటకు మాఱుగా
దుఃఖాకరంబు లై తోఁచుచుండుఁ;
సిబిడ్డలను రాజ్య పదవి వీడెడినాఁడు
నీ ప్రాపుబలిమి నెన్నితిని నాథ!

హా! మహారాజ! నే భారమైతిఁ గాదె
సగము వస్త్రంబుతో నెట్లు చనితి వకట!
యనుచు విలపించి పతిజాడ లరయఁదలఁచి
జనకుఁ డనిపెడి విప్రుతో ననియె సాధ్వి!

కులసతిని గాన నఱవలువమెఱు నొంటి విడఁ
గలరె యని పల్క నృపతులసభల నచ్చోఁ
ంఁగి యెవరేనిఁ బ్రతిఁ బలికిన వచింపుఁ డనె
నలనుడి కయోధ్యకడఁ బలికె నొకకుబ్జుం
ం విభునిదోసమెదఁ దెలిసియును నైచిఁ యము

కులనెలవులం దతనిఁ గలిసి సతి సౌఖ్యం
బుల ననుభవించు నని మెలఁకువ రహస్యముగఁ
దెలుపుట నొకండు చని వెలఁది కెఱిఁగించెన్.

సీ॥ విని సాధ్వి నలుఁ డతండని తోఁపఁ బరలోక
మనుట రామికి హేతు వని తలంచి
యలవిదర్భను దమయంతీ ద్వితీయస్వ
యంవరం బెల్లి యం చన విధించి
యవమానఘనరోష వివశుండు శతయోజ
నము లెంత యని నిశ్చయము వచించి
పతివచ్చుతఱి బుద్ధి మతి యెన్నిరథనేమి
ఘోషం బెఱింగి మక్కువ వహించి

గీ॥ మంచి చెలికత్తియను జూడఁ బంచి యారసి
యతనిఁ గని చెయ్దము దలంచి యడలె నబల
కలియటు లొనర్చెఁ జనె నేఁడు నలుఁడ నేనె
ధర్మమె స్వయంవర మొనర్పఁ దరుణి! యవియె

చ॥ అలనృపుఁడేని నశ్వహృదయప్రతిభ న్వడివచ్చునంచు నేఁ
బలికితి నట్లు బిడ్డలఁ గృప న్గని వందురుట న్శుచి న్నలం
బుల రుచిరాన్నపాకములఁ జొల్కి యెఱింగితి నింక దేవతల్
గలరని శోకవేగమునఁ గ్రాఁగుచు సాధ్వి వచించె భర్తకున్.

చ॥ పవనుడుఁ మింటఁబల్కె 'నరపాలక! నేనును సూర్యచంద్రులి

స త్క థా మ ఞ్జ రి.

తిని మహాదుఃఖపర్వములఁబ నొందింతి మహితమానశీల యం
ఁ పుష్పవృష్టిఁ గని యన్నలుఁ డున్నను సర్పమిచ్చినాఁ
సము స్థరించి నెగ డెన్నిజరూపముతోడ నత్తటి

కిరూపుఁ గని మాన వతి కొందలమునొందెఁ
దగురీతి నోదార్చెఁ దరుణి భర్త
గాట వెల్వడక కన్నీట నొప్పెలతాంగి
కడుఁ గృశించితి వంచుఁ గలఁగె భూపుఁడు
రుఁ బాసియును బ్రాణములు వీడ వనె సాధ్వి
యది నాతపఃఫలం బనియె ఱేఁడు
ల్లలు గని 'తల్లడిల్లిరో యనె నింతి
కౌఁగిలించెను వారిఁ గాంచియతఁడు;

నలరిరెల్లరు నచ్చట నెలవసించి
పుష్కరు జయించి రాజ్యంబు పొందెనలుఁడు
పిల్లలును దాను బెనువేడ్క నిల్లుచేరి
వసుధ దమయంతి పతిభక్తి నన్నెకెక్కె !

సావిత్రి

క॥ శ్రీసత్యవంతు సూర్యా
భాసమ తేజోజ్జ్వలాంశువరగుణకీర్తిం
జేసి వరింప సునిశ్చిత
యై సావిత్రి పెనువేడ్క నలరుచు నుండెన్!

ఉ॥ నారదవాక్తతి న్నడిచి సాధుగ నొండొకని న్వరింపఁగాఁ
గోరెను దండ్రి కాంతమదిఁ గూరిమి పెంపున మోమువంచి స
ద్దారవవాఙ్మనఃకలనఁ గైకొని పీడఁగఁ బాడియౌనె యె
వ్వారికి నైనశీలమె శుభం బిదునంచువచించె ధీరయై

సీ॥ వరపుత్త్రి! నాతపః ఫలమ వీవనినమ్మి
యుంటి నిన్నీశ్వరుం డోముఁగాత!
సద్దేవివరము బ్రహ్మవచించు వాక్యంబు
మునిబోధమును నిన్నుఁ బ్రోచుఁగాత!
ధైర్యం బెదిరికాపు తపకాపు ననుమాట
సత్యంబుగా నిన్ను సాఁకుఁగాత!
ధర్మపథప్రాప్తిఁ దనరి సౌభాగ్యంబు
చిరజీవిని! నిన్నుఁ జెందుగాత!

గీ॥ మనుచుఁ బుత్త్రికశిరము మూర్కొనుచుఁ బ్రీతి
తగినవస్తులతో వనాంతరముఁ జొచ్చె

చిన్నిసావిత్రి, పెండిలిఁ జేసితండ్రి
దీవన లొసంగి పురిఁజేరె దీనుఁడగుచు.

అత్తమామ గన్నవారు విపినాంతర మందటు డించియేగవ
న్యత్తలపాటు మాని పతి నుల్లమునం గడుభక్తిఁ గొల్చుఁదా
నత్తకు మామకుం దగిన యట్టులసేవ లొనర్చుచుండు న
య్యుత్తమశీల సాధ్వి వినయోజ్జ్వల లోకము మెచ్చునట్లుగాన్.

॥ తలిదండ్రుల్ బలె నత్తమామలను మోదంబొందఁ బ్రాణేశ్వరుం
బలిమిం బొద్దులు పుచ్చుచుండ మునిపల్లెవ్వేళలం బాయమిం
గలతం జెందెడి నెమ్మనం బకట! యీ గండంబు వారింప శ
క్తులెవారో పరమేశ్వరా! యనితలంచు న్సాధ్వియెల్లప్పుడున్.

పతినిద్దురకు భంగ పాటుగల్గునొయంచు
మెలఁకువ సేవ లర్మిలి నొనర్చు;
వేకువఁ దత్కాల విధులఁ దీరిచి యింటి
పనులు పొందికమీఱఁగను నొనర్చుఁ
దారతమ్య మెఱింగి తగురీతిఁ బిన్న పె
ద్దలయెడ నర్హ్యవిధుల నెలంగు
కమ్రిరుచుల్ చెలంగఁగ బంచభక్ష్యాన్న
ములు గంటలోఁ బక్వములుగఁ జేయు;

గీ॥ నత్తమామయు భర్తయు న్నారగింపఁ
దగినపరిచర్య లొనరించి మగువ గుడుచుఁ;
దనవిధులయందు లోపంబు దగులనీక
పతిబ్రతుకువిధాఁ దితలఁపుతో నతివమిన్న!!

మ॥ దినము ల్వారములై పక్షములు దోతెంచె న్నెల ల్సెళ్లుచు౯
డెను వర్షావధియు న్సమీపమయి నా డెందంబు పె౯ భీతిలో
మునుఁగం జేయ దొడంగె నేమిగతి ప్రాప్తింజూపు వారెవ్వరో
యని లోలోనఁ దలంచు సాధ్విపతి నెయ్యంబొప్ప నీక్షించుచు౯

చ॥ కలదు గృహస్థుఁడైన నొక గండము వర్షమునిందు వేళకు౯
పలుకునఁ బెండ్లిమాని నృపబాలుని సేవ లొనర్ప నెమ్మదిం
దలఁపక తప్పు చేసితిని దైవకృతం బెటు తప్పు బాల్యచా
పల మగుబుద్ధి నెవ్వగలఁ బాల్పడఁ జేసె నిఁ కేమిసేయుదు౯!

క॥ అరమరిక లేని నెయ్యము
కరుణగల హృదంతరంబు గౌరవసౌఖ్యా
కరసన్నిధి యగు ప్రాణే
శ్వరుఁ జేతలపోయ నీప్రపంచము సతికి౯!

ఉ॥ పాత్రుఁడ సద్గుణాన్వితుఁ డపారకళానిధి సుందరాంగుఁడౌ
పుత్రుని బెండ్లిఁ గోరితలపోయు టెఱుంగరు వృద్ధదంపతుల్
ధాత్రి భరింపలేదు పరితాపము దైవము ప్రోవు మంచు సా
విత్రి తలంచు దీనయగు వెండియు ధైర్యము నూను నెమ్మది౯,

ఒడలి కారోగ్యంబు నొందించు వస్తువుల్
గొని వంటకములు చేసి కుడువఁ బెట్టుఁ;
నెఱిశుద్ధమగు నీట నుఁతికినవా పతికి యా
తనివస్త్రాలనె గట్టుకొన నొసంగుఁ;
ప్రాఁతబావిజలంబు వడఁబోసి తామ్రపా
త్రను శుద్ధిఁగావించి త్రావ నిచ్చు
నడయాడుచో ముల్లఁ బడిచి యోపిక మీఱఁ
బురువుఁ బుట్రియు లేని తెరవు సేయు

గీ॥ మంచి తేగాడ్పు దెస సెజ్జ నించి వైచు
నాయురభివృద్ధికరము లౌ నని తలంచి
మదికి సంతోషమొదవించు మాటలాడుఁ
బతిహితము గోరికొని సాధ్వి ప్రతిదినంబు!

సీ॥ దిగులుపొంగెడి వేళఁ గ్రొంజెమటలుద్దీపింప నిస్త్రాణమై
మొగము దీనత నొంద వెచ్చనగు నూర్పు లెసంగగాఁ దోఁపఁ బె
ల్లగఁ గన్నుంగవ నశ్రుధార లొదవ న్లోలోన డంబం బలిం
బెగడొందించుట మేలుగా దనుచు సాధ్వీరత్న మయ్యాతనిన్,

వ॥ ఒకపనిఁ జేయఁబూనుఁ జనియొండొనరించు మఱొక్కవేళ వే
ఱొకదెస కేగ నెంచు మది నూహ యొనర్చుచు నట్టె నిల్చుఁ దోఁ
పక తిరుగాడు నస్సరసఁ బల్కులు యోజనసేయు దిక్కుల
వ్యాకులత నొంది చూచుఁ దెలివింగని వర్తిలు సాధ్వి క్రమ్మఱన్!

మ॥ సరిగా వర్షము నాల్గునాళ్ళ కని తీక్ష్ణంబౌ త్రిరాత్రోపవా
సరతిన్ సద్వ్రత మూసి పెద్దలెద మెచ్చం బేర్మి వర్తించు న
త్తరుణీరత్నము సత్యవంతుఁడు ఫలార్థం బేగుచోఁ గాంచి దు
స్తరకష్టార్ణవదుర్దినం బని వని న్దాఁ జూడ వేఁడెన్ విభున్

ఉ॥ కోరిక సమ్మతించెఁ బతి కోమలి వేఁడఁగ నత్తమామలుం
బారణఁ జేసి పొమ్మనిరి వచ్చి భుజించెద నంచు మ్రొక్కి యు
వ్వారిగ దీవనల్వడసి వంతఁ గలంగుచు నేఁగె నామె శృం
గారవనీవిహార మని కాంతుఁడు నెమ్మదిలోఁ దలంపఁగన్,

సీ॥ కనువిందు గొల్పు ని వ్వనవాటి నందంద
  గాంచితే యని పల్కరించి చూపు;
వికసించుచున్న క్రొవ్విరిపోయుగవుఁ దావిఁ
  జూడుమీ యని వేడ్కతోడ నిచ్చుఁ
జిగురుఁ జొంపము లెంత సొగసుగా నున్న వో
  కంటివే యని కేల నంటి పలుకుఁ
బ్రిదిలి క్రొందేనె చిప్పిలుపండ్లగములు వీ
  క్షింపుమీ యని కొమ్మ వంపఁ బోవు

గీ॥ నందుకొను దివ్యఫలము లా నందమునను
సజ్జ నిండెఁ బూవులు చాలుఁ జాలు ననుచు
నాతనిమన్ననఁ గనుచు సన్నుతగుణాఢ్య
జాముపొద్దెక్క సెటిఁగి నిశ్చలతఁ దనరె!

సవిధ ధరాతలస్థ వర సాలముపైఁ గొనకొమ్మ నెక్కి కా
౦దకోసం బొనర్చుచుఁ దటాలున గొడ్డలి నేలవైచి కొ్రి
౦ధము దోఁపఁ జెట్టు డిగి తత్తఱపాటున మేను దూలన
్యపతి తొడం దలాడ నిడ నొయ్యనఁ బండె నతండు దీనుఁడై

పతిరా పిసు గని నాలుక
తడియాఱఁగ గుండె వ్రీలఁ దల్లడిలుచు మై
వడఁకఁ బతిం జూచుచు బ్రా
న్పుడుఁ దెలియుం దలఁకు సాధ్వి పరిపరిగతులన్.

॥ సతి సంకల్పచయంబు గ్రుంకఁ బతిరక్షొదక్షు పాలాంబకం
తికాంతి న్విలసిల్ల ధర్ముఁ గని యయ్యా! మీర లెవ్వారలం
తిభక్తిం బ్రణమిల్లె వేల్పపుడు సత్యంబాడి ధాత్రిం బతి
వ్రత నా దర్శన మిచ్చినాఁడ నని భర్తం గొంచుఁబో నున్నెడన్

॥ అచ్చట నిల్చి వానికర మందలియూపము చూచి వేఁడగా
చ్చఁదలంచి నాథుమెయి నిమ్మగ డాఁచి చనందొడంగిన
్చ్చెద వేల నిల్వుమని పల్కెను గాలుఁడు సజ్జనార్థ్యసం
చ్చయదాత నిన్గని శుభంబుల నొందక నిల్తునే యనన్.

॥ దానిప్రగల్భ వాక్యములఁ బద్ధయు మెచ్చిహృదీశుఁ దక్కనే
పనివరంబు వేఁడుమనియె బ్రవిసూనుఁడు మామకన్నుల
గ్గాన మొనర్పఁ గోరికొని దారినెరాఁ గని నిల్వుమీ యన
గ్నాసిని ధర్మనామ మహిమంబు వచించుచు వేఁడె సన్మతిన్ -

మ॥ వినయప్రౌఢి వివేకసంపద మనోదీప్తిం బ్రశంసించుచున్
మును పెట్లట్లె వరంబు వేడుమనె ధర్ముండామె రాజ్యంబు మా
మను బ్రాపింప వరంబు గైకొనియె నమ్మా! భక్తి పేర్భర్తఁ జెం
దెను రాఁ గట్టడి లేదు దుర్గమము సాధ్వీ! యంచు నాతండనన్

మ॥ తమధర్మంబుల నుజ్జగింపరు బుధుల్ ధర్మజ్ఞమూర్త్యో మహా లే
శము రానీక స్వధర్మమున్న డుప నిచ్చు ల్లెల్వాదా? ధర్మరా
జ! మహాత్మా! యనభర్తదక్క వరమిచ్చ న్వేడు నాఁ దండ్రిక
య్యామ సత్పుత్త్ర శతంబు గోరికొనవె య్యంబొప్ప నాతండనెన్

ఉ॥ దూరము వచ్చితివి తొయ్యలి! యంచు జముండు పల్క
నా
కారయదప్పిలేదు సుఖమై కనుపట్టెడు భర్తృసేవన
ద్గౌరవ మేడు మాటలనె గాఁ చెద రార్యులు మైత్రి నందురినే
నారయఁ జుట్ట మైతిఁ బరమాప్త మనోరథసిద్ధియౌనన్

ఉ॥ మెచ్చి తపస్విని న్గరుణ మీఱ యముండు నభీష్ట మెద్ది నా
నచ్చట నిల్చి ప్రాంజలియునై పతిభిక్షము గోరెఁ బాశము
ల్విచ్చి చతుశ్శతాబ్దములు వీని కగుఁ న్శతపుత్త్రలాభమా
నిచ్చితి భర్తనంచు నతఁడేగెఁ జనెం బతిచెంత కామెయున్

చ॥ మునుపటి యట్లె భర్తశిరముం దొడపై నిడియుండెనామెప
చ్చెసతని ప్రాణమప్డు కనుచీకటి సంధిలు నంచునొయ్యనో
య్యనఁ బతినిల్లుఁ జేర్చెకథ నల్లనఁ దెల్పుచు నత్తమామలుం

స త్క థా మ ఞ్జ రి.

నవిభుఁడు స్పృజింప వరదాతకు మ్రొక్కి భుజించె
సాధ్వియున్.

౹ శత్రునాశ మొనర్చి స్వప్రజల్చని దెల్పఁ
దమపీఠుఁ జేరి రుత్తములు వారు
వార్తాహరులును సర్వము నివేదింప న
శ్వపతి పుత్త్రిక చెంత కపుడె వచ్చెఁ;
జెలికత్తియలు తల్లి చేరరాఁ జూచి భో
రున నేడ్చెఁ బెనుశోకమున లతాంగి;
తండ్రి గౌరవమొప్ప దల్లి! నీధర్మంబె
మనిచె రెండుకులంబు లనివచించె;

గీ॥ సుతుని రాజ్యంబు గన్నులఁ జూచెమామ
యరణముల నిచ్చి తండ్రి సంబరముచూపెఁ;
దల్లియున్ దాను శతపుత్త్రి ధన్యలైరి
ధరణిఁ జెనుపొందె సావిత్రి వరచరిత్ర!!

చంద్రమతి

ల॥ శ్రీఁ దనరు చంద్రమతి నాఁ దగుపతివ్రత శు
భోదయ విభుంగొలిచి భూదయితుఁ డచ్చో
మోదమున వేఁటఁ జనఁ గాదనక వచ్చె గను
సై దనరు కౌశికుఁడు ఖేద మొనగూర్పన్
రాఁ దొడఁగె నగ్ని పతిచేఁ దనువు నమ్మఁబడె
గాదిలిసుతుం బురువు చేఁకు కడుసోకెన్
వాదడఁచె భర్త యురికై దొరకె నీశ్వరుఁ డె
సాదరుఁడు ప్రోచె నిందార్కు లెదమెచ్చన్

చ॥ సెగ దెస లాక్రమించెఁ బెను చీఁకటితో సుడిగాడ్పుతో దివి
న్బెగ తెగ యందొడంగె నెటుఁబోవుటకుం దఱిగాదు భూజముల్
బెగడు జనించు నల్లెగసి పెల్లున వ్రీలుచుమండఁజొచ్చె నే
మిగతియొ దైవమా మనుప నెవిధి నెంచెదో దీనరక్షకా!

గీ॥ తండ్రి లోహితాస్య తల్లడిల్లుచు వచ్చి
కదలనీయ వేర కౌఁగలించి
ప్రాణనాథ సత్యరక్షకై వనవహ్నిఁ
జొత్తు నదియు త్రోవఁ జూచి చనుఁడు

శా॥ హా! నాథా! ననునాఁపు జేయకుము చే యడ్డంబు
రానీకుమా

స త్య భా మ ఞ్జ రి.

సి నా వెనువెంటరమ్మనుకొనుమీ పుత్రుల్; ద్విజుంజూడుమీ
గర్భముం జొచ్చుదానఁ దెరవీ విప్పించి కాపాడవే
ాలాపము లాలకింపఁగదె మాదిక్కైన వైశ్వానరా!

। కనకనలాడునిప్పు లటు కానఁగ రావిది యేమిచిత్రమో
నలము నాయుచున్నయటు లైకనుపట్టుచు దారి నిచ్చె, నీ
నుపమసత్యమే మనల నందఱఁ బ్రోచెను బ్రాణనాధ! వి
ప్రుని ఋణమెట్లు తీఱుఁ దల పోతలకు న్వశమైతిమక్కటా॥

॥ అకటా! నన్నుఁ బతివ్రతాతిలకమంచైన న్విచారించి వే
కనిం గొల్చుట నీచకృత్యమని యయ్యో! యెంచఁడీవి
ప్రుఁ, డూ
క దిక్కు ల్పరికించు, నుస్సురను మత్ప్రాణేశ్వరుం డార్తితో
క నేమందును దైవమా! ఋణముకై యీజన్మమెత్తించితే॥

॥ పేరెన్నికకు నెక్కి పెంపు దీపించు సత్
క్షత్రియ వంశ సంజాతనైతి
నేడుదీవులమేర లేకంబు గావించి
పాలించుఱేని కిల్లాల నైతి
నెండవానలజాడ లెన్నండు గనఁబోని
భాసురాంతఃపురా వాస నైతి
గనుసన్న మెలఁగుమేల్వనికత్తియలు చెలుల్
వేనవేల్ సేవించు దాన నైతి

గీ॥ వింతచూపుల ననుగార వించుజేఁడు
దీనదృష్టిని బాష్పంబు లూనవలసె
నెట్టు లాడెద నక్షత్రికుం డిట్టిమాట
వినుకలిని గుండె వ్రీలదే మని తలంతు!!

మ॥ చెలువంబు న్వినయంబు నీతిగరిమం జెన్నొందుసద్వృత్తి నె
న్నిలలేనవ్వనితారపున్నడలు వర్ణింపం దరం బెట్టుగా
వెల లేనట్టివిసుమ్మటంచుఁ బతిచే వేమార్లు మెప్పొందు నే
వెలకుం బోదునె! యెంతపాప మకటా! పెంపెట్లు పోషింతునో!

శా॥ హా! సత్యవ్రతశీల! నిన్నుఁ గనుభాగ్యం బెన్నఁడో! నాకెసం
గాసిం జెందకు మయ్య రాజకుమర! చంకన్నిల్వరా! యిప్పుడే
నాసొమ్మిచ్చెనె కాలకౌశికుఁడు నెన్నం బుత్రునిం జట్టిగాఁ
జేసె న్వేరమటంచు విప్రుఁడనె నేచింతింప నింకేటికిన్!॥

ఉ॥ తీరెన నాథ! నాఋణము, తీరదు తీరదు విప్రవిత్తముం
దీరిచి నన్నుఁ గ్రైకొనుము దీవెన లిమ్మిదె పోయివత్తు నా
హారము మాని వేదనల నందకువిరాకడసారిమాట ని
న్నారయుభాగ్యమెన్నఁటికో! హా! విధియెంతటికౄరచిత్తుఁడో!

ఉ॥ ఇవ్విధి నేగుచుమ్మఁ గని యీపురవీధిజనంబు లెల్లరున్
నెవ్వగ నొంద నీతఁడతి నిష్ఠురవాక్తతితోడఁ గొంచుఁ బో
నెవ్విధి నోర్చుదాన! పరమేశ్వరుసత్కృపఁ జెందు టెన్నఁడో
దవ్వులనుండియుం బతికి దాస్యము సల్పెద నెమ్మనంబునన్.

స త్య ధా మా ఝ రి.

అతిశోకంబున మాటరాదు తెలివెళ్లియుండునో దైవమా
ం బసురికణంబు లేఁపుటకు నాశక్యంబు గాదయ్యె నీ
పైఁ గాల్చిలుప వ్వడం కేడుఁ గలంగెం జిత్తమెుక్కమ్మడి
లోనూహాలు పెల్లుగాఁదోడఁగెనెమ్మాడ్కిం బ్రవర్తింతునో!

అలవికిమించునట్టిపను లక్కట! చెప్పను జేయుసంతలోఁ
మఱువచ్చుచుం గఠినవాక్కుల సేవల నందుచుండుఁ బె
లివలె విప్రపుంగవుఁడు; పుణ్యము లిట్లు ఫలించె దైవమా!
నయిన న్విభుంగనెడి కాలము నాకికఁ గల్గఁబోవునే!.

అడవులచెంతఁ గష్ట మని హా! పతినన్నుఁదలంచికుందుచో
లు జనింప లేదు నినునారయుచుండుటె సౌఖ్యమంటి నో
డ నివసించు భాగ్యమున కేసియు నిప్పుడు నోమనైతి ని
ర్దయములు కోర్వఁజాల నన నెట్టులుతీరు దురంతదుఃఖముల్!

తొట్టెడు జాన కాల్ ద్రోపుతోఁ బడఁదన్ని
పరువెత్తె నక్కటా! పాడిఁయావు
కుండ నిండుగ వండు గుగ్గిళ్ళు దిని అంకె
వైచుచు నాఁబోతు పాఱిపోయెఁ
గడవనింపిన మంచి కుడితి బుస్సునఁదీల్చి
పరిక్క నిండక నిల్చె బక్కగేదె
కుండలోపల గంజి నుండనీయక యెద్దు
లెగఁజిమ్మి దిగఁద్రోచి యగడుఁజేసెఁ

చం ద్ర ము ఖం

గీ॥ జేయలేదని యిల్లాలు చెందు నేమొ
కారణము లేక యజమాని కనలు నేమొ
మితికిమీఱిన వెతతోడ మెలఁగుచుండి
యిట్టిమాటలు గొని లెక్కఁ బెట్టనేల ?

చ॥ అలసట నొందితీ వనుచు నట్టిమొగంబున జేఱి చూచుచు
న్వెలవెల వ్రాపుచుం దిరుగు వేదన లొందుచు మూలమూలలం
గలఁగుచు నిల్చి నిల్చి నను గాఱియ పెట్టెడి ముద్దుబిడ్డఁ డిం
దుల కిపుడేలరాఁడొ ! యెటుదోపక యున్నదిఁ కేమి సేయుదున్.

సీ॥ తీరని పనిఁజేసి తెచ్చికొంటివె బొబ్బ
లని నొచ్చుకొనువేళ యయ్యొ రార !
అన్నంబు వడ్డింతె యమ్మ ! నీవని బువ్వ
నారగించెడు వేళ యయ్యొ రార !
బడలికచే వెచ్చఁ బడెనంచు నామేను
నంటి చూచెడి వేళ యయ్యొ రార
పనిచాలు నిఁకవచ్చి పవ్వళింపవె యంచు
నడ్డగించెడి వేళ యయ్యొ రార !

గీ॥ సంజచీఁకటిఁ గనినేను జంకుచుంటిఁ
బనులకు విరామ మగుటయెప్పటికిలేదు
నిన్ను వెతకంగ నేనెట్లు నేర్చుదాన
నాటతమి నుండితివొ ముద్దులయ్య రార !

స త్య క థా మ ఞ్జ రి

చ్చిరి తోడిబాలకులు వారలలోఁ గనుపింపఁడేలొకో !
క నావరాలగని మాట యిఁకేమని తెల్పువారలో
ప్పటిపాపఁడరా ! వినుట కెట్టులునేర్తుర కన్నతండ్రి ! ని
ప్పటఁ జూతురా! మనువ నెవ్వరుదిక్కని వేఁడుకొందురా!

అయ్యో ! యే తెఱఁగైతివో తెలియరా దన్నా !
పనుల్చెప్పుచుం
ర్యాలింపరు వీరు; పొద్దరిగ నెక్కో! దైవమా! నీవెమా
మ్యం బ్రాణము లిచ్చికావఁగదవే హా! దిక్కు నీవేగదే
మ్య ల్లావు గుండియ త్రెఱఁగు పోల్పనాదు కన్నీటిచేఁ!

నిదురించుచుండితో యెనుఁజేలరావురా
వేఁడి రైయె నెమ్మేను వాడె నేర;
కన్నబొజ్జా! నన్నుఁ గను విచ్చి చూడరా
నవ్వుచున్నట్టు లు న్నాఁడ వేర!
కెగడొంది నన్నెంత పిలిచి వేసారితో
యలసి చెమర్చి న ట్లైతి వేర!
ప్రితికి యు న్నట్టి నామతిఁ దోఁచు నేమిరా!
పలవించు చుండ మార్పలుక వేర!

గీ॥ నిన్నుఁజూచుచు మనియుంటి నిన్నినాళ్ళు
నెట్టులు భరింతు నీశోక మేదిదారి!
యయ్యయో! నాకు దిక్కెవ్వరయ్య నేఁడు!
ఓమహారాజ! నీపుత్రు నోమరావె?

మ॥ కడుపార న్నినుఁ గన్న నాఋణము నీఁగ న్గాలమే తెంచెరా
కొడుకా; నిన్నిపుడెట్టుపాయుదునురా క్రూరాత్మనై పుట్టినేఁ
డడలం జెల్లునె చేతులారఁ బనులత్యాపన్న నై చేయఁగ
ట్టెఁడిదైవం బిటువ్రాసె నానొసటఁ బట్టీ, యెంతపాపంబురా!

ఉ॥ ఆఁగని రోదనధ్వని కహా! యెవరో చనుదెంచు వారజే!
వేగమె సుంక మిమ్మనుచు వేఁచుటకుం దలపెట్టె నెవ్వఁడో
యేగతి పన్నునిచ్చెద నిఁకెవ్వరి వేఁడుదుఁ దాళిబొట్టదే
లా గనుపించె మత్పతి కులంబును వీడెనొ సత్యరతుకై!

శా॥ అయ్యో; దైవమ; యేడుదీవులకు రాజైనట్టివాఁడిత్తఱిన్
దయ్యంబు ల్గలకాటికాపరిగఁ జెంత న్నిల్వఁ గన్గొంటినే
వ్రయ్యల్వాఱవు గుండియల్కొడుక! నాపాపంబిటుల్ పండెనీ
యయ్యం జూడర! సత్యసంధుఁడిదె నీకై నిల్చియున్నాఁడురా!

ఉ॥ సొమ్మని యానతిచ్చితివె పుత్త్రుని సుంకముపిప్పుఁడిచ్చునే
యెమ్మెయి వేఁడనేర్తుఁ దెరు వెయ్యది కాల్నిలుపంగలే నయో
సొమ్ములమూట యెక్కడిది చోరులు! చోరులు! విచ్చుకత్తులన్
గ్రుమ్మెద మంచు రాజభటకోటి యిదే యరికట్టె నేలొకో!!

సీ॥ రాణివాసం బిట్లు రచ్చపాలై పోవఁ
బతిప్రాపుఁ బాసి నే బ్రతుకు టెట్లొ
యయ్యయ్యో! పెడ జెక్క లంటఁ గట్టిరె రాజ
సభకెక్క వలసెనే చావు దక్కి

హా! దైవమా! జీవ హత్య పైవైచితే
యరిశిక్ష విధియింతె పరులచేత
నిత్తుటే ప్రాణేశుఁడే నన్నుఁ బొడుచునే
హా!నాథ! నేధన్య నైతిఁ గాదె!

గీ॥ మెఱసెఁ గ్రొవ్వాఁడికత్తి కన్మొఱఁగ నేల
యడ్డుపడెఁ గౌశికుఁడు వచ్చి రమరు లదిగొ
శరణు జగదంబ ! నాసుతుం గరుణఁ బ్రోవు
తనయు నొసఁగితే దేవి! సత్యమె జయంబు!

నవ్వుచుఁ గౌశికుండదె ఘనంబగుకూరిమి రాజ్యమిచ్చెనా
న్వగ నెల్లఁ దీఱె సుతునిం గడు నెయ్యమెలర్పఁ గంటి నేఁ
డ్వసుధేశపట్టి మని నెన్నిన నింద తొలంగె నీశ్వరుం
డ్వధి నాదరించెఁ బరమేశ్వరిసత్కృప గల్గె నాదెసన్!

వచ్చె వశిష్ఠమౌని గరువం బెలనవ్వునఁ దేజరిల్ల నీ
చ్చనపూజనీయులకు వందనము ల్సుతుతోడ భర్తతో
స్ఛుటఁ జేయఁ గల్గె జగ మెల్లఁ జెలంగెను సత్యకీర్తి నా
న్పినినింద వాసె నని వారిజనేత్రి చెలంగె నిద్దరన్!

సుకన్య

క. శ్రీవనజలకేళీ సౌ
ఖ్యావాస సుగంధలోలయై తోడిచెలుల్
సేవేర్గొలువ సుకన్యక
ఠీవిమెఱయ నాటలాడెడి యవసరమునన్.

ఉ. పువ్వులసెజ్జపై నొరఁగఁబోయి తటాలున లేచివింతలే
నవ్వోలయుం గనుంగొనుచు నాల్గడుగుల్చని చూచినిర్గురల్
దవ్వులఁగంటినంచు ములుదాఁకఁగమీటిని రక్తధారలై
చివ్వునఁ జిందెఁ బైఁటపయిఁ జిమ్మనఁ గ్రొవ్వులఁజిమ్మినట్లుగన్॥

చ॥ అదిగని జంకి కొంజివురులట్టి కరాంగుళులున్వడంక నె
మ్మది కొకకొందలంబొదవ మైఁజెమరింప నిమీలితాక్షియై
వదనముగంద నిల్చితలవంచి చెలుల్గని సంభ్రమింప వి
న్నఁదనముదోఁపఁ గన్నియ ఘనంబగు యోచన సల్పెనత్తరిన్

శా॥ ఆరాకన్నియ తల్లిదండ్రులకు సైన్యశ్రేణి జీవాళికిం
దోరంబౌనొకబాధ సంధిలుటఁ దోడ్తోఁజూపెవల్మీకమున్
ధీరత్వంబునఁ ద్రివ్విమౌనిఁగని భక్తిన్ జేఁతు ప్రార్థించుచో
దా రాజుంగని పుత్రినిమ్మనుచు నిర్దాక్షిణ్యుఁడాతండనెన్

చ॥ అనవిని తేఁడు మాఱుపలుకాడ నశక్తుఁడుగాన మౌనిక

యనొసంగె లోకవిదితంబుగ బాధ విముక్తమయ్యెఁద
యునెచ్చెలు ల్వాదలఁజాలక తల్లడమంద ధీరయై
సుకన్య యిట్టులనుఁ దల్లి మొదల్గలవారిఁ జూచుచున్

ఈ రాజోచితవస్తు సంతతులు నాకేలా మునిస్త్రీల కా
ల్గట్టెదవీనిఁ గైకొనుచు ధన్యం జేయరే నన్ను ద
ర్మాఘంజరియించునట్టులుగ నన్నాశీర్వదింప న్నమ
రంబిత్తుఁ దల్లిదండ్రులు గురుల్గైకోరె ముమ్మాటికిన్

అనవినికంటనీరొలుక నట్లగుఁగాక నేఁదండ్రిగోలుగో
విలపించెఁ దల్లియుఁ జెలుల్గడుదీనతనొందిరట్టుల
పతివానివీడ్కొనియె సత్కులజాతసమీపవర్తియై
సుకన్యకంగనుచుఁ దాపసియాచ్యవనర్షి యిట్లనున్

సుకుమారీ! చలివచ్చుచున్నదికదున్ శుష్కించెనెమ్మనో
లేదిప్పటిమంచుగాలి యకటా! పీడింపనేతెంచె బా
నోర్వంజలిమంటఁ జేయఁగదె చిత్తం బుత్తలంబయ్యె న
కఁగాపాడఁగ నీవెదిక్కనియె నయ్యేణాక్షి భీతిల్లఁగన్

కలఁగుచు దిక్కులం గనుచు గాలికి రాలిన యెండుటాకులన్
ఁకువఁ బ్రోవుచేసి తన మెత్తనిచేతులు కందఁ సాళిచే
కలసాంపువ్వొ మృదువు లౌపదము ల్వాడఁకంగనగ్గిరా
ఁగఁగ మంటచేసి చలి లేదనిపించెను సాధ్వి భర్తచేన్.

శా॥ కోసుంగొంచెము విశ్రమించుటకు సంకోచించు నిమ్మంతి యై
నేరీతి న్మనసొప్పునా యనుచు న య్యేణాక్షి తా గుల్కవాల్
దేరంబోయి చురుక్కునం దవులు నెంతేనిం బరీక్షింము న
ద్దారిం బెంజెడఁ గట్టుచీమలచు సంతాపంబు గావింపఁగన్.

ఉ॥ కత్తుల బోని శల్యములు గాఁజియ పెట్టెడి పాతినేల పై
నొత్తిడిఁ జేయుచున్నదన నొయ్యనలేఁ జివురాకు పూవులన్
మెత్తఁగ వైచి భర్తనిడి మించినభక్తిఁ జెలంగఁ బాదముల్
చిత్తమెలర్ప నొత్తి పతిసేవ సతీతిలకంబు భాసిలెన్.

చ॥ తొలుతఁ బ్రభాతవాద్యములతోఁ గనువిచ్చెడి
కన్య కోడికూఁ
తలు విని లేచుచుం జెలులు తన్గొలువ న్మనుకాంత మానిసే
వలు నొనరించుచుం బగటు బంగరుచేలముగట్టు నింతి నా
రలనె ధరించుచున్ మదిఁ దిరంబగు భక్తిఁ జెలంగె నిష్ఠమై

సీ॥ నెమ్మేను చెమరింపఁ గొమ్మలల్లనఁ గొట్టి
పర్ణశాలనుగట్టు బాటనేర్చె
కేలునొవ్వఁగఁ గంద మూలాదులను త్రవ్వి
తెచ్చి పక్వముసర్పు తీరునేర్చె
బడలికచేఁ దప్పటడుగు లొప్పఁగ ముంచి
నీరుపాత్రలలోన నింపనేర్చె
నలసటకోర్చి పూవులు పండ్లు దేవతా

ర్పనవస్తువులమర్చు సరణి నేర్చె

గీ॥ జడుపుతో మాని సేవించు నడత నేర్చె
బట్టఁదల నాశ్రమము శుద్ధ పఱుప నేర్చెఁ
జెలివితో మూఁడుజాముల తిండి నేర్చె
బుడమితేఁడైన శర్యాతి ముద్దుబిడ్డ!

శా॥ ఆరాకన్నె గుణంబు మెచ్చుకొను వారాయశ్వి నీదేవతల్
నీరంబుల్గొన నామె వచ్చుతఱి వర్ణింపన్మది న్గోరి శృం
గారం బొప్పెడిరూపముల్దనర నక్కాంతామణి న్వాక్చ
మత్కారోదారులు నీతిబాహ్యమగు వాక్యశ్రేణినో నాడిరన్.

మ॥ అతిరోషాన్వితచిత్తయై తరుణి కింపైదోఁచు కన్దోయితోఁ
బతిభక్తిం దగునన్ను నిట్లనఁగ మీ వాకెట్టులౌ డెన్ మహో
గ్రతపశ్శ్రీయుతు మద్విభుం దలఁప రౌరా దుర్మతుల్ మీరు దే
వత లెట్లైతిరటంచు భర్త కెరిఁగింపం బోయె నమ్మాటలన్.

ఉ॥ ఆవిధ మేర్పడ న్వాని హుతాశనునట్టెఁడ యాచుఁగ్రిమ్మఱన్
దేవభిషగ్వరుల్పనులు దీనిగుణంబు పరీక్ష చేసి మ
ద్భావ మెలర్చు టెట్లొ యని భావిఁ గనుంగొని దివ్యదృష్టితో
ధీవరుఁ డౌట నత్తరుణి తెల్వికి మెచ్చు మునీంద్రుఁ డిట్లనున్

శా॥ వరింగన్గొని వృద్ధుఁడౌ పతి వయోవంతుండుగా సద్వరం
బీరేయం చనుమీ మదాజ్ఞనని నయ్యేణాక్షి పెన్ భీతియుం

[illegible]

[illegible]

మ॥ చనవొక్కింతయు లేక మాఱువలుకన్ శాస్త్రాత్మ నెట్ల దఁ
ప్పిన నూఁకొంటయ కాని యొండెఱుఁగఁ బెన్ భీతిన్వితర్కింపఁ
మనునో యంచు గుబుల్జనించె నిఁక ధైర్యం బెట్లు వాటిల్లు
ట్లనుమానించుట ధర్మలోపమగు నంచ కాంత దీనాత్మయై

మ॥ వరుఁడౌ సన్మునిచంద్రు సెమ్మనములో భావించుచుం జేల
గరుమేనిం గనుమాటు చేయఁ బదము ల్గంపింపఁ గ్రాల్గన్నుల
ధరణిం జూచుచు మైం వడంకఁ దలఁపుల్ తార్వాఱుగా నత్తఁ
దరుణీరత్నము మానికోర్కి తెలిపెం దాల్మిన్ సురల్మెచ్చగ

ఉ॥ దానికి మెచ్చివార లల తాపసుఁడోడ్కొని రమ్మ నాఁగ
మ్మానవతీలలామ కడు మన్నన భర్తను దెచ్చె నమ్మదా
నానజలంబుల న్నృపుఁడు నాత్మవిధంబున [illegible] కమ్మఁజ
దీనిధు లాక్కొ ... లిక నె తీరము చేరితి దివ్యమూర్తులై.

చ॥ [illegible] సరసీరుహాలోచనదిక్కుఁ జూచి సి
[illegible] లేకనిల్చి నుము నాకసి యెవ్వనిఁ గోరుకొందు ని

జీవనుఁడౌ నతఁడని యుదాత్తవచస్స్ఫూర్తి నుగ్గడింపని
వ్వపడి చూచె నించుకయు భేదమెఱుంగమి సాధ్వి యుర్వరన్

॥ అక్కట మోసకృత్యమున నారడిబుత్తువె నన్ను నీశ్వరా
క్కను సత్ప్రవర్తనము నిల్పఁగ దేయని నిశ్చలాత్మయై
క్కనిజ్ఞానదృష్టిఁ గని సాధ్విపతివ్రత సత్యకీర్తియౌ
క్కమలాక్షి మారసముడౌ చ్యవనర్షి కరంబుఁ గైకొనెన్

॥ కురిసెం బువ్వులవాన తెల్వఁగ నెదిక్కుల్ దుందుభుల్ మ్రోసెన
వ్వరపాణిగ్రహణంబు నశ్వినులు తృప్తస్వాంతులై మెచ్చి రు
ర్వర సౌఖ్యోన్నతి నొప్పు పుత్త్రిఁగని యెవ్వాఁడీతఁడన్భ్రాంతిని
క్కరుణన్ భీకరచంద్రహాసధరుఁడై శర్యాతి మాపట్టినన్

॥ బొటబొటఁ గన్నీరొలుకఁగ
నటుమొగమై భీతచిత్తయై సతి నిలిచెం
గటకటపడి చ్యవనుండౌ
ప్పటివృద్ధుండగుచు మామ పదముల కెఱఁగెన్

సీ॥ ధన్యోస్మి యని మెచ్చి తనయ నల్లునిఁ బ్రీతి
దీవించి హర్షాబ్ధిఁ దేలె ఱేఁడు;
ఒకజన్న మొనరించుటకు మామఁ బురికొల్పి
యాశ్వినేయులఁ బిల్వనంపె మౌని
యది గాంచి వీరు సోమార్హులని వజ్ర
హస్తమెత్తెను సహస్రాక్షుఁ డల్గి

తద్భుజాస్తంభనోదగ్రుఁ డమ్ముని వేల్చె
నతిఘోరకృత్య యుద్ధతి నెదిర్చె

గీ॥ శరణుఁజొచ్చితినను సురేశ్వరుని బ్రోచి
యనఘు లశ్వులు సోమాహార్హు లని విధించి
కడు సమర్థుండు చ్యవనర్షి గణనఁ గాంచెఁ
బరమసాధ్వి సుకన్య యుర్వరఁ జెలంగె.

మంగళాంబ.

క॥ [illegible]

ఉ॥ మంగళనాడిప్రాజ కుసుమాంబులఁగోయుచు పూవులామువా
రింగసిబొమ్మపైకి విసరెన్ సతి గుచ్ఛము లంటి ప్రాచుతే
వం గనిపింపఁ జూచునృపబాలుని మామతలంచె సాధ్వియా
బంగరుబొమ్మ సత్యమని భావనచేసివినిశ్చితాత్మయై

శా॥ ఈబాలుండు వరప్రసాది మనువాఁడీగండముం బాసి నే
డీబాలన్వరియించుఁగాకనుచు వేయేతెంచితాఁగొంగుము
ల్లాబాటన్వడివైచె నత్తరుణి రోషాశ్చర్య భీతాత్మయై
తాఁబైకొంగువిదల్చి విప్పికొనిభర్తంజూచుచుం గ్రిమ్మతన్

ఉ॥ యెవ్వరొరాకుమారుఁడని యే మదిఁదోఁచెనువానిసోయగం,
బెవ్వరియందుఁజూచితిమె యిందు జయంత వసంత కంతులన్
గవ్వకుసాటిరా రతనిఁగన్గొనవర్ధనిమేమ మేని నే
నవ్వనిసల్పనైతినకటా! పెనులజ్జకులొంగి బేలనై

మ॥ జనకుఁడుర్ యోచనచేయుమనిం ప్రజరు లేరై నాగనుంగొంమరం
చనువాసించిను జగతు నొచ్చుకొనఁ బేరాస స్వీకరించుఁగ

[illegible]

[illegible]

[illegible]

[illegible]

ఉ॥ గారికి బూజఁ జేసి తనకన్నవ [illegible] నా
[illegible]
[illegible]
[illegible]

చం॥ అనుకొను పెండ్లి బాలకున కప్పుడె వచ్చెను కాకినాడ్క
ఘనమగు వ్యాఘ్ర లగ్న శుభ కాలము చేరువ యయ్యెఁ బాలకో
టనుగల రాజకుమారకు నడంకువఁ దెచ్చిరి వారలందఱుం
బనిచిరి మేనమామ ముదమందుచు నల్లుఁ బెండ్లికిన్

కం॥ అప్పుడు నక్షత్రయములు
చెప్పిరి పాణిగ్రహణము జేయించిరి నే
రొప్పఁగ బ్రాహ్మణవచనముల
నప్పెండ్లి వధూవరులు ముదంబున దేలన్

ఉ॥ మంగళవాద్యనృత్తవర మంత్రసమాదరధర్మసత్క్రియన్
మంగళసూత్రధారణము మవ్వపుఁ గూర్మిఁ జెలంగ నెల్లరున్
బొంగుచుఁ జూడ సప్తపదముల్ మొదలౌ విధులెల్లఁ దీర్చి
రింగని సాధులెల్ల భళిరే యని దీవన లిచ్చి రత్తఱిన్॥

శా॥ శయ్యాగార మలంకరించి [illegible] శ్చర్యంబు సంధి

మంగళాంబ.

క॥ [illegible]
[illegible]
[illegible]
[illegible]

ఉ॥ మంగళనా[illegible] పూజ కుసుమంబులఁ గోయుచు [illegible] కాలాంబుజా
రింగని బొమ్మపైకిఁ జనరే సతి గుచ్చుచు లంటి పూచుతే
వం గనిపింపఁ జూచు నృపబాలుని మామతలంచె సాధ్వియా
బంగరుబొమ్మ సత్యమని భావనచేసి వినిశ్చితాత్మయై

శా॥ ఈ బాలుండు వరప్రసాది మనువాఁడీ గండముం బాసి నేఁ
డీ బాలన్వరియించుఁగాకనుచు వేయే తెంచి తాఁగొంగుము
ళ్లా బాటన్వడివైచె నత్తరుణి రోషాశ్చర్య భీతాత్మయై
తాఁ బైకొంగు విదల్చి విప్పికొని భర్తం జూచుచుం గ్రిమ్మఱన్

ఉ॥ ఎవ్వరొ రాకుమారుఁడని యే మదిఁ దోఁచెను వాని సోయగం,
బెవ్వరియందుఁ జూచితిమె యిందు జయంత వసంత కంతులున్
గవ్వకు సాటిరా రతనిఁ గన్గొనవర్ధనిమేష మేని నే
నవ్వనిఁ గల్గనైతినకటా! వెనులజ్జకులొంగి బేలనై

మ॥ జనకు[illegible] యాచనచేయుచుం[illegible] శ్రీ నాగనుం గొంచు రం
చనుమానించెను జారుఁ డొచ్చుకొనుఁ జేరాస న్వితర్కించుఁగ

[illegible]

[illegible]

[illegible] సత్కారణము దిక్కులు [illegible] చెప్పెనా
పుడు దప్పెప్ప [illegible]గి యూ [illegible] తొప్ప [illegible] [illegible]

ఉ॥ గౌరికిఁ బూజఁ జేసి తనకన్యను నెచ్చెలులు జాలువారఁగా
కోరినభర్తఁ గూర్పుమని కోమలభక్తిని మ్రొక్క [illegible]
భూరిమవాద్యసంతతి నభోగతిఁ బర్వఁగఁ దెర్లు జార్చి [illegible]
రా [illegible] యు మం [illegible] కము నర్పించి [illegible] వేడ్క [illegible] సిరిన్

చం॥ అనుకొని పెండ్లి బ్రాంకున కప్పుడె వచ్చెను శాకిణిమ్నల।
ఘనమగు వ్యాఘ్ర లగ్న శుభకాలము చేరువ యయ్యెఁ బూలతో
టనుగల రాణమారికు నడంకువఁ దెచ్చిరి వారెయందఱా
బనిచిరి మేనమామ ముదమంగుచు నల్లుఁ దెచ్చెఁ బెండ్లికిన్

కం॥ అప్పుడు వస్త్రత్రయములు
చెప్పి పాణిగ్రహణము జేయించిరి నే
ర్పొప్పఁ బ్రమాణవచనముల
నప్పెండ్లి వధూవరులు ముదంబునఁ దేలన్

ఉ॥ మంగళవాద్యనృత్తవర మంత్రసమాదరధర్మసత్క్రియా
మంగళసూత్రధారణము మవ్వపుఁ గూర్మిఁ జెలంగ నెల్లరున్
బొంగుచుఁ జూడ సప్తపదముల్ మొదలౌ విధులెల్లఁ దీర్చ్చి
రింగని సాధులెల్ల భళిరే యని దీవనలిచ్చి రత్తఱిన్ ।

శా॥ శయ్యాగార మలంకరించి చెలులా శ్చర్యంబు సంధిల్ల

ట్లైశ్వర్యోత్కర్షల నవ్యభావముల నత్యాసక్తిఁ గ్రైసేసి రా
మొయ్యారంపు గడానిబొమ్మ కెదురై యుగ్రాహిగన్పట్ట న
య్యయ్యో భర్త కపాయమానో యనఁడాయఁ వచ్చిధీరాత్మయై

మ॥ తనకై మంగళగౌరి నోముసకు నా స్థన్ దల్లియుద్యాపనం
[illegible]చానర్ఁ జేసిన కుండ చెంతనిడి లోనూహించి సర్పంబు పు
ట్టనపైఁ బెట్టెన్ బసిఁడిబుంచుచున్ గనుచు కుండన్ రైకతోఁ గట్టివా
సెనఁ గట్టెన్ దగుచోట భద్రమొనరించెన్ సాధ్వినిశ్చింతయై

మ॥ తొలిజావాటను మేనమామ యతనిన్ దోడ్తెంచు నే
గంభ్రభా
తలసద్వాద్య చయంబు మ్రోయు తఱికాంతారత్నమున్ మే
ల్కనెన్॥
తెలిసెన్ మూర్ఖు వమండితండనిరి సా ధ్వీరత్న మీక్షించి బి
ట్టులికెన్ మత్పతిగాఁడితండెవఁడటంచూహించి బేరల్కతోన్

ఉ॥ కూడదు కూడదంచు తనకున్ గలవారలు దెల్పనెచ్చెలుల్
వీడుట పాడి కాదని వివేకముపోలె వచింప నీతఁడే
వ్వాఁడని ధిక్కరించి నృపబాల చివాలున లేచి క్రమ్మఱన్
వాడిఁ గలట్టి తెల్విఁ గొనక వన్నియగా మది నెవగించుచున్

మ॥ అగునే యింతటి నీతిబాహ్యము గుకార్యం బిద్ధరన్ జెల్లునే
తగువారంచను పేరుఁ బెట్టికొను పెదల్ జెప్ప వాక్యంబులి
టగునే సిగ్గఱి తానె పెండ్లికొడుకం చాతం డెటు లంచ్చె బే

లగునే నామనసెట్టు లొప్పు నకటా యన్యాయమై పోవఁ జెడిన్

ఉ॥ కాలము శీతమైన వడ గ్రీష్మమె పోలెడి వస్తుజాలము
కాల్పలమౌ యున్నతిన్ బరయఁ గ్రాఁగెడి నిష్ఫలకీర్తిఁ దోఁచు న
ల్లేలిక చిత్తవృత్తి మది నెన్నుచు నెప్పుడు భీమ నక్కటా
శీలము దూల బోధనము చేసెద రింతటి పాపమున్నదే

శా॥ రానీ కోప మెవారికైన విడనే రక్తి తిమార్గంబెదన్
కాని దైవము నాదెసం గలిగి సత్కారుణ్యముం జూపడే
నేనే నిక్కపుగా చబిక్షవని మన్నిల్ మెచ్చఁ బ్రాశస్త్యమున్
జ్ఞానానందము జెల్లఁగ వర్తిలెద నాహ్లాదంబు సంధిల్లఁగన్॥

మ॥ అని తీర్మాన మొనర్చు నెమ్మనము తో నక్కాంత దీపింప తత్
జ్జనకుండుం గని సంతసిల్లి తనయన్ స్వాదూక్తులన్ దేర్చి తత్
ల్పనయా తార్థలెవారో యేగుటను స్వాస్థ్యరత్నమ్మనా రాతే
జనిరేమో యను సందియంబొదవ బజ్జన్ గ్రుడ్డిలో నిల్పెనన్॥

ఉ॥ పట్టిరి యొక్కసద్వ్రతము పాంథజనాళికి నన్నసత్రమున్
బెట్టి భుజించు వారలకు వీడెములం బెదనొక్క యేడు నా
కట్టెదుటన్ హృదీశ్వరుని గన్గొని ప్రాణము నిల్పు దాన న
ట్టిట్లనసేల దీనికిఁ గడింది విచారము నొంద నేటికిన్

చం॥ అనుచు విరక్తయైనసుతకో యిది కాదదినాఁగ నోడి త
జ్జనకుఁడు సమ్మతించె నలసాధ్వి వ్రతంబటు సల్పజొచ్చెనో

య్యనదెస చాటుగా నిలిచి యాకులంబొగల నందువారలన్
గనుగొను చుండె నిత్యమును గన్నులు కాయలు గాచునట్లుగన్

శా॥ ఏ రాజ్యంబున వాఁడొ యిల్వెడిచిరా నేకారణంబొనొ, యూ
రూరేలన్ దిరుగాడఁగా వలసెనో యుద్యానకేళీవసన్
జేరన్ గారణమేమొ పెండ్లికెటువచ్చెన్ గ్రమ్మఱన్ బోవఁగా
నా రాజన్యునకెట్లు తోఁచె జనకుండమ్మాయనూహింపఁడో॥

మ॥ వ్రతకాలావధి చేరువయ్యెనిక నా భాగ్యంబదెట్లున్నదో
యతఁడేలా గనుపించు నాకనుఁ గత్యాపన్ననై యుంటి ని
వ్వెతలన్ బాపుట కెవ్వరోపుదురు దేవీ సన్గటాక్షించి మ
త్పతిరాకన్ గనఁ జేసి కావఁగదె త్వత్పాదాబ్జముల్ నమ్మితిన్

ఉ॥ నవ్వుల కేని గష్టములు నాటునటంచును నేనెఱుంగనీ
యవ్వెత బాలుగావలసి యాయెగ నాహృదయంబొనర్చెనో
యివ్వెతలెట్లు వాయు పరమేశ్వరి బ్రోవఁదలంపుమక్కటా
గవ్వకు సాటిరాదనెడి కాయము మోయుట కెట్టులోపుదున్

ఉ॥ గండముగాచి కొమ్మనచుఁ గన్నులఁగట్టిన యట్లు సర్పము
ద్దండతరాంగలన్ బలికి తల్లిరొ బొట్టనవ్రేలఁ గట్టుల
క్షుండనుగాటునందుచు మహాహారగ మప్పుడెకుండ జేరనా
ధుండు మనన్ గటాక్షమిడు తొయ్యలి మంగళగౌరి ప్రోవవే॥

మ॥ అనిలోలోన, గృశించు కూర్మిసుత సత్యాపన్నఁ గన్గొంచున

జనపాలుండును బంచె వేగరుల దీక్షన్ సద్రిసల్ మూకఁ బు
ణ్యనదీక్షేత్రచయంబులన్ వెదకి కానన్ రాలు గారట్లు చె
ల్విన ఖిన్నుండయి యల్లునింగనక నిర్వేదంబుతో వర్తిలెన్॥

మ॥ తెరచాటై విడెమందు పాండతతిపై దృక్సంతతుల్ పర్వన
చ్చెరువౌనట్లు మనోహరుండు గనుపించెన్ బ్రాణసంస్థామ
త్తరుణీరత్నము, ముద్దుటుంగరములం దార్కొణగాబాపె
నెల్లరుమెచ్చన్ సురదుందుభుల్ మ్రోసె మ్రోలన్ హ్లాదఘోషానా
దనన్

సీ॥ పుత్రిప్రాణము నిల్పి ప్రోచితేయని కౌఁగి
లించి యల్లునిగారవించె ఱేఁడు
ననుఁ గూర్చి నీవిటు నవసి తేయని మెచ్చు
కొని ప్రేమఁ జూపె నవ్వనితభర్త
బ్రతికివచ్చితె తపః ఫలమయంచనురక్తి
పతి సేవఁ జెలఁగె నున్నత గుణాఢ్య!
తల్లిఁ దండ్రులఁ జూడఁ దలచితే యని వారి
నానందమునఁ దెచ్చె మేనమామ

అచట హా! పుత్ర ! యను వార లలర మ్రొక్క
తనయుఁగాంచు మోదము బలంబొనరఁ గూర్చె
దంపతుల వేడ్క తామరతంపరయ్యె
సతత మిలమెచ్చె మంగళవతి చరిత్ర

సత్యవతి

శా॥ శ్రీవీరాఖ్య నిరతాన్నదాత యను వార్తం గాంచుచుం గాఢమౌ
గ్రామస్థుండు గుణోత్తరుం డొకఁడు మిత్రఖ్యాతి దీపించు న
మ్మాత్రమ న్గొల్చును భక్తుఁడై తనరు శ్రీరామానందగోస్వామి నెం
తే మన్నించును సాధ్వి సత్యవతి తన్నిష్ఠించు వారౌ ననన్

శా॥ లాహోర్ప్రాంతమునన్ జనాళి మది నుల్కం దొమ్మి గావించుచుం
బేహారుల్ వెలిగంది లెచ్చువడ గేవీ సింహుఁ డుద్యోగియై
బాహాటం బగు కంపెనీ ప్రభుత పర్వన్ హల్లకల్లోల మా
హాహారావమెసంగఁబన్ను గొనుచి-త్యంబున్ దయాశూన్యుఁడై॥

ఉ॥ లేదు సుభిక్ష మన్న పలుకు లేఁజివురుం గనరాదు చెట్లఁబై
కేదియు మొల్వ నేల పదునెక్కదు గ్రీష్మము మెండుకాపుఁ బం
బేదఱికంబు నొంద పను వీథికి నల్లని మబ్బు కప్పదున్
రాదు పొటుక్కునన్ జినుకు రాలుట లేదది యేమి చిత్రమో!

శా॥ మాన్యంబై తగుభూమి పన్నడిగి రామానందగోస్వామి సా
త్త్వన్యాయంబుగ నాక్రమించి కొనె వాఁ డాతం డురంగాపురిన్
ధన్యుల్ శిష్యు లఁటంచుఁ దావలస పోద్దారి న్నిరోధించి దా
క్షిణ్యం బొప్పఁగ రాట్సభ న్నిలిపిరా రక్షాభటుల్ క్రూరులై

సీ॥ క్రూరశిక్షలకు నలుగుచు దండనంబుల నచ్చి
కొనలేక బెగ బొందు గుంపుతోడ;
గొల్లఁ గొట్టిఁ బాత్తు నెల్లఁ జూచుచు నొద్ద
సందడి వాపోవు జనులతోడ;
మరియాద గలకుటుంబముల రచ్చలఁ బెట్టి
పట్ట భీతిలు మానవతులతోడ;
సిగపట్టి యీడ్చి తన్నగను చేయఁగఁ దాళఁ
జాలక విలపించు సతులతోడ;

గీ॥ పెద్ద కొరడాల దెబ్బల పెంపుతోడ
దండి మగలైన సరివారు పిండుతోడఁ
గొలువు దీరు దేవీసింహు బలిమిఁ దూఁక
ఖడ్గ మెత్తెఁ బ్రేమానంద ఘనభుజుండు!

మ॥ జడుపొక్కింతయు లేని యాఘనభుజుం డంకించుచు నా డ్యాటుల్
పెదతెక్కల్ వ్యాపింగట్టి వీపుపంచులన్ బెద్దెబ్బల న్నొందుచుం
బడవై వంగని శోకవేగమున రామానంద గోస్వామి యా
కొడుకుం బాసి తపించుకోడలిని దోడ్కొంచుం జనెన్ గ్రాసల॥

చ॥ సహగమనం బొనర్తువని సారెకు వేడెడి ముద్దుకోడలిన్
బహువిధ నీతివార్తల నివారణఁ జేసె నతండు మామయై
సహనము దాల్చి సత్యవతి చక్కఁగ సేవలొనర్చి కొల్చుచు
విహితగతిం బ్రవర్తిలెఁ బవిత్రచరిత్రి వివేకసంపదన్

సీ॥ పను లేమి వలయునో యనుభీతి మాకు లే
వక మున్నె సమకూర్చు వలయువాని
గమ్మనికూరఁ జక్కఁగఁ జేసి యన్నంబు
నాదరంబునఁ బెట్టు నమితభక్తి
మడిపంచె మొదలుగా నిడువస్తుసముదయం
బడుగక మున్నె నెయ్యమున నిచ్చు
బనిలేని తఱిఁ గనంబడ స్వామి నూహించి
యొదిగి కాలము పుచ్చు నొక్కరీతి

గీ॥ నేల బ్రతికితి నే నంచుఁ జాలి నొందు
సహగమనము మాన్పుట దుఃఖ జనక మౌర
యేమియుపకార మిది యంచు నేవగించు
మతికి విశ్రాంతిలేమి సన్నుతగుణాఢ్య॥

ఉ॥ అట్టు లరణ్యమార్గ చరులై చనువారికి భీకరంబుగా
గట్టుఁడు కొట్టుఁ డానరులఁగా తియ పెట్టుఁడు స్త్రీలఁబెన్ జెరల్
పట్టుఁడు నిల్పుఁ డన్నఱిన వాక్కులు వీనులసోఁక మామ హా!
కట్టిఁడి దైవమా! యని వగన్ దనకోడలిఁ జూచియిట్లనున్

శా॥ బిడ్డా! సన్నొకతండ్రిగా మనుతు నీ పేరెల్లులన్ వింటివే
బిడ్డండాగతి దూరమయ్యె నికదే నీసిం హుఁ డిక్కానలో
నడ్డంబై చెఱఁ బట్టునన్విడిచి పో మ్మమ్మాయనన్ దుఃఖమే
యొడ్డంగానని సంద్రమట్లొదవ ధైర్యోపేత దానిట్లనున్.

చ॥ సినుమీక నాగగా(గోతైని వేసి చకొ తు [illegible] [illegible] నా
చనుగొను [illegible] [illegible] నుదా ఘు(గ(జే(ని [illegible] త్తెన్లుమ
ఘ్కను జెప్పు(ణటు(గోపెగాని గన్యస్నురు బాసు [illegible] కనుగా గ
న్నసూదు [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

మ॥ సుకుమారీమణి ధాత్రియైన [illegible] [illegible] నిత్య ప
మ్మిక(జేకొందిక దాసి యీమె గానివా [illegible] సౌభాగ్యనై
యిక నాలస్యము లేదు లేదనియె నమ్మ్యో జ్ఞాక్షి యాజెల్లచెం
తకు డా(గంజనె ముట్టడించి రతసం దర్పాన్వితు లాద్యభటుల్

చ॥ కుటజము చెంత నిల్చి యల కోమలి దుష్టుల దుర్వినీతికిం
గటకట నొంది తచ్చపడి(గన్గొనె(గన్గవ(గెంపు దోప వా
రటు మొగమా సెటింగి హృదయంబు చలింపసుశీల సువ్రితం
బెటు లగునోయటంచు వగ నెంతయు యోజనసల్పె నెమ్మదిన్

సీ॥ హా! జీవితేశ్వర యడవిపా లగునన్ను నా
దరించుటకు రా వైతివేల?
పలుమాఱు గని యింటి పనులు సేయుటకేని
నైపక తిరుగు నీచందమేది?
గృహకృత్యముల నెల్ల నెఱిగి చేయుదువంచు
నుపొంగుచుండు నీయూహలేవి
పరవఘాటుల భంగ పాటొర్వలేవు నీ
యిల్లాలికష్టంబు లెట్లుతప్పు?

నేమి చేయుదు నీమఃఖ మీఁదు బెట్టు
లనుచు బెగ డొందిమూర్ఛిల్లి యపుడె తెలిసి
మాటలోఁ బ్రాణవిభు వస్త్రములను దీసి
గోలుగోలున విలపించెఁ గోమలాంగి

శా॥ నీకై తెచ్చితిఁ గొన్ని వస్త్రముల వీని న్రితుగా నిచ్చితే
నా కీరూపము దాచికో ల్వలసె హా నాథా! యనుజ్ఞార్థమై
నే కేల్మోడ్చెద దీనురాలి మొఱ మన్నింప న్మదిం గోరెదన్
లోకు ల్న న్పురుషాకృతి న్గనఁగ నాలో నిల్చి కాపాడవే!

మ॥ అని శోకం బాక కొంత మింగుకొని యయ్యె వస్త్రము
ల్దాల్చుచున్
జనము ల్తన్గనుఁగొందు రేమొ యనుచున్సంకోచముఁత్పన్న మా
టను నల్దిక్కులఁ బాఱఁజూచి తనదండ న్గల్గు నయ్యశ్వరం
దను రక్షింపఁగఁ గోరె నామె విధి కృత్యం బంచు వారెన్నగన్

శా॥ నేనేపుత్రుఁడనౌచుఁబట్టుదలతో నెగ్గింతు నికార్యమున్
మానప్రాణము లిప్డు కావవలె రామానందగోస్వామి కం
ఛానారీమణి పూర్ణియాదరిశి కారాగారనాథు న్ఘనుం
దానై గాంచెను రామసింహుని జమా దారంచు విఖ్యాతిచేన్

మ॥ భయభక్తుల్గల బాలకుం డనుచు విశ్వాసంబు గల్పించి త
ద్దయకుం బాత్రతఁగాంచియల్పమగు జీతంబందుచుం గొల్వులో
నయమొప్పం బని చేయుచు న్మెలఁగి నానక్నామధేయంబు ని

శ్చయమై వ్రాసి గడింప నయ్యధిపు నుత్సాహంబున న్వర్తిలెన్

చ॥ తనపను లెల్లఁ దీరిచి యథార్థముగా మనుచుండి యెవ్వరే
పని యొనరింప వేడిన నవశ్యము చిక్కను దీసినట్టులా
పని నెఱవేర్చు నన్నెలఁగి వన్నియు వ్రాసియుఁగాంచుచుండె మ
న్నన గలవాఁడటంచును ఘనంబగు నమ్మిక నుంచి రెల్లరున్

ఉ॥ ఇట్టులు కొల్వుచేయఁగఁ దదీశ్వరుఁ డొక్కెడ బందిశాలలోఁ
బెట్టినవారిఁ జూచుపని పెట్టెను వీనికి మామ నానవాల్
పట్టి సదూహఁబన్ని యొక వైఖరిగా విడిపించె కానఁ గ
న్పట్టిన యోగినీగృహము పజ్జ వసించిరితాను వారలున్

శా॥ వారల్ మాటల వెంట మాటలుగ దుర్వారంబులౌ కష్టముల్
ప్రారంభించిన దాది వాకొనడుచో నాలించి కంటెన్నమీ
మా రాకారుని బందిశాలకడఁ బ్రేమానందుఁడన్వాని నం
చారాధ్యన్ వచియించె యోగినియు హర్షస్వాంతులై రెల్లరున్

మ॥ పదిరెండేడుల నుండి దుఃఖములకై పాల్పడ్డ డెందంబుచే
బ్రిదికెన్ భర్తయ టన్న వార్తవినికిన్ బల్మారు యోజించినే
నిది నిక్కం బనఁ జాల న న్తలఁపుతో నెంతే వితర్కించి యా
పద వాఘయ న్సతి యోగినిం బిలిచె సంభాషించి రాయిర్వురున్

ఉ॥ చూచితె సుందరాంగుఁడనుచు న్వచియించితి యకాను వీరిలోన్
నాచెలువం బెవారికడ నైనఁ జెలంగునె తాతపోలికం

గో॥ చెనుబెద్దవాఁడోఁ యటు తో పవ నింపు నరాస్సు [illegible] డేయగా
నా చెఱసాల యొక్క నీ మహాత్మ్యలు [illegible] శాళికాపురీ

చ॥ [illegible] గ్ని [illegible] కల్పగించి వా
సిని [illegible] జేసు [illegible] భ_క్తి [illegible] వి వా
రను [illegible] జేసె [illegible] భృత్యులు [illegible] సూప న
చ్చెను సతి శాళిపుట్టము విశేష[illegible]ల గ్గన రామకృష్ణుఁడై

ఉ॥ అక్కడి కార్యసాధన ధనార్జనకెద్దియుపాయ మంచుఁ దా
నొక్కడ నిల్చి నిందుమది యోజనఁ జేయుచు నున్కి నెవ్వరో
చక్క నికాకితంబు లఁట జారు చెఱుంగక యేగుచుండ నా
దిక్కున కేగివాని నిడె ధీనిధి గైకొని యాతఁ డిట్లనున్

ఉ॥ ఇచ్చితి ప్రాణదాన మిపు డేమిగొనొనర్చి ఋణంబు తీర్తునో
వచ్చినకార్యమే మనిన వానికిఁ దద్విధ మెల్లఁ దెల్పెనా
వచ్చిన చిక్కుదీర్చి తనభ_ర్త నతండిడె భ_క్తిమీఱఁదో
డ్తె చ్చెను సాధ్వీమామ తన తెల్వికి నీతికి మెచ్చి మేలనన్

సీ॥ తండ్రి గు_ర్తించి వందనమొనర్చుచు దాసి
సేమం బడిగిభృత్యుఁ జేరఁబిలిచి
యటునిటుఁజూచి సత్యవతి యెక్కడగాన
రాదుగాయనుచు సంభ్రమతనొంది
మునుపటి స్త్రీరూపమును దాల్చి సతియుంట
గనులారఁ గనిహర్ష కలనఁగాంచి

Sree Satkathamanjari.

Vol. III.

(SITA)

By

G. ATCHAMAMBA.

PRINTED AT THE CHANDRIKA PRESS, GUNTUR

1920

PRICE RE. 1.

శ్రీ సత్యభామఞ్జరి.

(తృతీయభాగము)

శ్రీమతి గుండు, అచ్చమాంబికా ప్రణీతము.

చంద్రికా ముద్రాక్షరశాల

గుంటూరు.

1920

దీనివెల 1-0-0

శ్రీ ర స్తు.

విషయసూచిక

శ్రీపరబ్రహ్మణేనమః.

పీ ఠి క.

ఇయ్యది శ్రీ సత్యభామాసాన్త్వనయందు తృతీయభాగము. ఇందు సీతమనోభావములు తొమ్మిదిస్థితులయందు వర్ణింపబడియున్నవి.

ఈగ్రంథమున మొదటి సంపుటమును బ్రచురించునపుడు నామేనమామగారైన కీ॥ శే॥ గుండు వాసుదేవశాస్త్రిగారు నాపేర పండితాగ్రేసరులకుఁ జేసిన విజ్ఞాపననే తిరిగి వక్కాణించుచు నీ సంపుటమును బ్రచురించుచున్నాను.

చ॥ ఇలగల సత్కవిప్రకర మెంతయు లక్షణవేత్తలై సభా
స్థలులఁ జెలంగు పండితపితానములుం దమకూర్మిపుత్రియుం
జెలియలుఁగాఁ దలంచి ననుఁ జిత్తములన్గరుణించి తప్పుల
న్గలిగినఁ జూచిదిద్దుడురుగాత క్షమింతురుగాత నిచ్చలున్॥

వాసుదేవసదనమ్
అరండిల్ పేట
గుంటూరు, 14—12—20.

ఇట్లు,
గుండు అచ్చమాంబ.

క॥ శ్రీమెఱయఁగ ముమ్మూర్తులుఁ
దామై మేఁగ్గోరఁదగు సుధానిధి వాత్మా
రామబ్రహ్మము సీతా
రామా! యవధారు లోకరక్షణకామా॥

శ్రీరస్తు.

శ్రీ సత్యభామఞ్జరి.

— సీత —

(విల్లుగాంచిన తరువాత)

ఉ॥ శ్రీవిలసిల్లు బాటఁబొలిచెన్ శివువిల్లటు నైదువేపురా
చేవను రాకుసోపములచే జనకాత్మజుజార్తి కశ్వినీ
దేవతలట్లు రాఘవులు తేజరిలన్ వరకన్యసీత స
ద్భావసుఖాబ్ధి సూహాలోకభంగిఁ దరంగములై ప్రవర్తిలన్॥

మ॥ తలఁపుల్మిక్కుటమైన వేనగన్న నంతంతన్ వెసం బుచ్చునె
చ్చెలులం జూచినఁ జంకుఁ గ్రొత్తసొగసై చెన్నొందు నెమ్మో
ముఁగాం
దళుకుల్ చిక్కడు వింతమాధ్యలోలయం దన్వంగి చిత్తంబుఁగాం
దల మెఁదంగదు వెచ్చనూర్పులు చెంతల్ దాఁబరీక్షించుచున్॥

॥ఏమది? విల్లదెచ్చుటకె? నెవ్వరికై? మునివెంట వచ్చు శ్రీ
రామకుమారశేఖరుఁడె ప్రాణవిభుండగుఁగాక యీశ్వరుం
డామహనీయ కార్ముకము నల్లన వంపఁదలంచుఁగాక నా
క్షేమమె కోరుమాజనకు చిత్తమెలర్చునుఁగాత నెమ్మిమై॥

మ॥ కనునో వింటిని బ్రాఁతదన్ తలఁపునం గైకోలుపేక్షించునో
జనకుండిప్పని చెప్పఁ బూనుకొనునో సందిగ్ధమంచెంచునో
మునిచిత్తం బెటులుండునో! విభుని తమ్ముండెట్లు భావించునో
యనుమానాస్పదమైన గొప్పవిషయం బైనట్లు కన్పించెడిన్॥

ఉ॥ రాజకుమారవర్గము పరాజయమొందు టెఱింగి శౌర్యవి
భ్రాజితమూర్తిఁ గైకొనుచు రాఁడుగదా రఘురాముఁడిత్తఱిన్
మాజనకుండు మెచ్చఁగ నమానుషవిక్రమ మాచరించువాఁ
డై జిగిసూపునట్లి హృదయంబున నమ్మికదోఁచె నియ్యెడన్॥

ఉ॥ వన్నెలరాచబిడ్డ గరువంబిగురొత్తమునుల్ నుతింపఁగా
జన్నముఁ గాచి రక్కసుల జక్కడఁగించిన దిట్టయౌట వి
ద్యున్నత వైఖరిన్ ధనువుదగ్రితనొంపఁదలంచి శౌర్యము
త్పన్నతఁజూపకున్నె? సమరోగ్రజయావహబాహుసంపదన్॥

ఉ॥ చెంపకుఁ జేరెఁడై సిరులఁజిల్కఁ గనుంగవవాఁడు నిక్కువా
మెంపెదఁగోరువాఁడు తగు పెద్దల మన్ననఁజూచువాఁడు వ
ర్ణింపఁ దరంబుగాని కరణిన్ నెఱిచక్కఁదనంబువాఁడు పా
లింపఁగలాఁడు నన్నుఁదగు లీలనటంచుఁదలంతు నాత్మలో॥

ఉ॥ ఎక్కడఁ బోవు నద్ధనువు నెల్లరుఁ జూడఁగ దీర్ఘబాహువుల్
చక్కఁగఁ జాచి గైకొని ప్రశస్తగుణాఢ్యుఁడుఁ జేయు వేళనే
నక్కడ నిల్చి యా సొబగు నారయ నర్హత లేని పుట్టువా
టక్కట! యెన్నుకోవలసె నవ్విధి చెయ్దికి మాఱు కల్గునే!

చ॥ అనుపమమై చెలంగు జనకాజ్ఞను బువ్వులదండఁ జేతిలోఁ
గొని నును సిగ్గునొందునను గూర్మిఁ జెలుల్ బలవంత పెట్టితో
డ్కొని చనఁ దద్గళంబునఁ దగుల్కొన మాలిక వైచు టెట్లొకో? తీ
అని పెను లజ్జయుక్ భయము నాపిడికయ్యె మొనర్చుఁ బేర్మితో॥

మ॥ జనకుం డచ్చట నిల్వ మంత్రివరులున్ సామంత రాజన్యులున్
జనముల్ గన్గొన యజ్ఞశాలకడ నిత్యోకు ప్రభుం జూడనే
జన నెట్లో? నిసుమంత లజ్జ వలదా? సద్బుద్ధి నీక్షించి యో
చన నొక్కించుకయైనఁ జేయ వలదా? సందర్భ మెబ్భంగి యో॥

చ॥ తెలినును సోగకన్నుఁగవ తెల్వి సిరుల్వెదచల్లు చూడ్కులా
యెలనగవుం గనుంగొనిన నించుక పల్కఁ దలంచి నట్లగున్
బలుకఁ దొడంగఁ దేనియకుఁ బ్రాపగుఁ దియ్యఁదనంబుతోఁ చుము
ద్దులొలుకు మోము రీవి కనుఁదోయికి బంధువు సేయు నిచ్చలున్॥

చ॥ మనిచెను బ్రేమ నన్ను నభిమానము పెంపున రాజవీరులన్
ఘనబలసంపదం బ్రథమ గణ్యునకీయఁ దలంచె దానికై
యనుపమ కష్టముల్ వడియె నత్యనురక్తినిఁ గాచి పెంచు మ
జ్జనకుఁడు కోర్కెఁ దీర్చికొన జాలెడి కాలము వచ్చె నేటికిన్॥

కం॥ ఎక్కడ నయోధ్యా పాసుతుఁ
డెక్కడ మిథిలేశునగర మింతటిప్రేమం
బెక్కడ దనని చెలులు నగద
రక్కట! యూర్మిళయునిచట నారయుచున్నే!॥

మ॥ తనయాత్మన్ ఘనయోజనల్ దగిలి చిత్తంబుత్తలం బందనో
ర్పునఁ జెన్ లజ్జకు నాట్యరంగమగు మోమున్ వంచి నంజూచిమ
న్ననఁ నొప్పెన్ నృపవీరు తమ్ముదెస నెన్నన్ గాంక్ష గ్రైసేసెనో
యనుమానింపఁగ నేల యట్లయగు నెయ్యంబగ్గలం బారయన్॥

ఉ॥ రారె నృపాల నందనులు ప్రాభవ మొప్పగ విల్లుఁజూడరే
పోరె యెదుర్పరే జనక భూవిభు గౌరవమాత్మ మెచ్చరే
వారల గాక పోకంలోక వైఖరి నీనృపబాలు సాటిరా
రార త్రిలోక పూజితుఁడయ్యెకనుపట్టెడు నాదు బుద్ధికిన్॥

చ॥ పలుకు సదుత్తరంబె వరభావ గభీరత కాటపట్టువె
న్నెల వెదఁజల్లుఁజూడ్కులవి నీటగు నెమ్మొగ మెన్ననౌర స
ల్లలిత సువర్ణనంబు శుభలక్షణ లక్షిత దివ్యమూర్తి రా
చిలుక వజీరునబ్బయయి చిత్తమెలర్చు హాయల్గనుంగొనన్॥

చ॥ అగునది యట్లె ధీరహృదయ ప్రతిభన్ గనుచాలె నారు సో
యగమున నట్టిదే, భళిర యందముఁ జెప్పఁ దరంబు కాదు ని
న్నఁగదె, యొయారపున్నడల నాడెపు సోయగమెన్న కొంటవిం
తగు ముదముప్పతిల్లెడుగదా విధి చిత్ర మెఱుంగ శక్యమే॥

కం॥ ఒక కొఱఁత యైన నెఱుఁగక
యకలంకాభ్యుదయ హేతువగు వస్తువు నె
న్నిఁ గొనం దగియెడి భాగ్యం
బె కాదె ముల్లోకములఁ బవిత్రితఁ గాంచన్॥

ఉ॥ రాఁగల మేలుకీళ్ళకు నిరంతరముల్ దనయంతరాత్మయే
బాగుగ సాక్ష్యమిచ్చునను పల్కు బుధుల్ వచియింత్రుగాదె న
న్నీగతి నొంపఁజాలువిధి యేక్రియనానొసటన్ లిఖించెనో
రాగ మిదేల కల్గె నల రాచకుమారు తలంప దెట్టిదో॥

శా॥ తానై కోరెనొ భూపుఁడో మునియొ యుద్దానింబ్రశంసించిరో
యానిక్కంబెటు లే నెఱుంగనగు దైన్యంబొందెడుం జిత్తమా
రా! నిశ్చింతతనుండు నామనసునోర్వన్ రాని వెంగొంతలం
బై నిర్విణ్ణతనొందె నిట్టితరి నాహా! యేమి కానున్నదో ? ॥

ఉ॥ మవ్వపుఁబేర్మి నెమ్మనము మార్చి చికాకొనరింపఁజొచ్చె నీ
రవ్వకు నేమికారణము రాముఁడె నన్ను నిరాకరించునో
నెవ్వగపాలు కావలయు నేనిఁక ! నెట్లు భరింపనేర్తునో
నవ్వెదరేమొ నెచ్చెలులు న్యాయమెఱుంగక యున్నదైవమున్॥

మ॥ మనసున్ వాక్కునునీదెసన్ జనుటరామా!నిక్కమెబ్బంగినై
ననుగానీ హరువిల్తుణంబనుచు నెన్నంబోలు నీశక్తికే
ననుమాసింపను గాని నీమనసదెట్లై యుండునో నేనెఱుం
గను నా ప్రాణములెట్లునిల్పెదవొనిక్కంబారయన్ లేవుకో

ఉ॥ తీర్పొనరించు దైవగతి దెల్పక తీతమయాటఁ జేసి యే
నేర్పును జెల్లదార! ధరణిన్ నగుబాట్లగు నేమొ? దైవమా
యూర్పులు మెండుగా దొడఁగెనొక్కెడ నిల్వఁ దలంపు రాదు హ
యోగ్నిక యింత లేమి మది నూహలు పిల్లుగ నుద్భవిల్లెడున్॥

ఉ॥ ఏగతినైన నన్ను వరియించిన మేలగుమాట యమ్మహా
భాగుఁడు తా నిరాకరణ భావముఁ జూపఁ దలంచె నేని స
ర్వాగమవంద్య నిశ్చలసుఖాబ్ధికిఁ బోనయి చిత్తశాంతితోఁ
యోగిని రీతినుండెద నొహోహో యిఁక సందియమంద నేటికిన్


మ॥ బదులేలా వచియింప లేదనుచు నే భావింతు నౌరౌర! కా
త్తదశన్ బొందుట కేమి కారణము? చిత్తం బేల? యిట్లయ్యె? వ
చ్చెద రేమో చెలులంచు లజ్జవొడమున్ జిత్రంబగున్ జూడఁగ
నిది యేపిచ్చిగదా యటంచు మదిలో నేనే వితర్కించెదన్॥

మ॥ ఎదలోఁ జొప్పడు నూహ లేయుబికిపై కేతెంచునన్ భీతియా
వదనం బెవ్వరు కందుగో తలఁపు దీప్తంబౌ నెయన్ లజ్జయా
బెదరుం బోతు వలెన్ దెసల్ గనుట విస్ఫూర్ధిన్ విలోకించుటన్
మదిలోఁ బుక్కిన నవ్యనూహ పొడమెన్ మర్యాద యిట్లేగదా॥

సీ॥ వెళవెళనినదంబు పిల్లుగాఁ జెలరేగ
దిమ్మునమ్రోసె నల్దిశల దేల ?
బెదరిపక్షులుగుంపు చెదరఁ బారియును గ్రి
మ్మరఁ బ్రదక్షిణముగాఁ దిరుగు టేల?

భూమి క్రిక్కదల నిప్పుడెగుభిల్లనుశబ్ద
మొక్కమ్రాడినిదోఁచె నిక్కమేల?
మేలు మేలనుశబ్దజాలంబు వినువీధి
కెగయభోరున మ్రోసె జగమదేల?

గీ॥ విల్లువిఱిచెనుశ్రీరామ విభుఁడటంచు
సాటిభేరులు మొఱయించు మాటలోదవె
ననుచుసంభ్రమాశ్చర్యహర్షాత్మ దనరె
వచ్చెసీతాపతియటంచు మెచ్చిరిలను॥



సీత

(వరనిశ్చయమైన తరువాత)

శా॥ శ్రీరంజిల్ల సుహర్ష తోయనిధియై శ్రీరాఘవుండొప్పె నేఁ
...ో రేపో పయనంబటండ్రకట! యెట్లో ముద్దుచెల్లెండ్ర నా
...రాబుం జెలులన్ నిమేషమును నేగన్గోకవర్తింపలే
...రా! యన్ తలఁపుల్ సతింగలఁచె నెయ్యంబొప్ప విశ్వోన్నతిన్॥

మ॥ అకటా! యెంతటి కష్టదాయకముగా నౌనాఁడు జన్మంబుక
...కికి రెప్పట్లటుచూచి పెంచికొను పుట్టింటిన్ వెసం బాసి ...
...సుకుసత్కీర్తికి సర్వసంపదలకున్ మర్యాద కత్తింటికే
... కనన్ గ్రొత్త ప్రపంచమట్టాలయి జంకించున్ గదా నెమ్మదిన్॥

చ॥ ఇలపయినాఁడు పుట్టువనహీనతఁ జూతురు కొందఱాకిరియన్
...లఁపక తల్లిదండ్రులు ముదంబునఁ బెంచిరి మమ్ము ప్రేమతో
...మెలఁగితి మింతకాలమును మేమొకరిన్ విడనేర మిత్తఱిన్
...లువుర మొక్కచో మనికినామదికిన్ బ్రియమై కనంబడున్॥

ఉ॥ నాలుగు సౌధముల్గలవు నాకడనే నివసించి యుండురే
...లలకేని నేఁబిలిచి లెమ్మని చెప్పక చేయఁబోరు నా
...పాలిటి ముద్దుగుమ్మలగు బంగరు బొమ్మలు నెయ్యపుం గనుల్
...బాలిక లెట్లువీరి నెడఁబాసి సహింపగ నేర్తు దైవమా॥

మ॥ జనముల్మ్రొలన రాచకన్నియలుగా జన్మించి మేమొక్కచో
...నకతమ్మ్రొవరు ముద్దుబిడ్డలన నిచ్చల్ మెచ్చికోల్గగ్గె నౌ

క్క నిమేషం బెడఁబాయఁ జాలరను ప్రఖ్యాతిఁ దెసల్నిండెనే
[illegible] బ్రహ్మ లిఖించెనో నోసట! కార్యం బెట్లు కానున్నదో॥

ఉ॥ దవ్వులనుండి న[illegible]ఁగని తాతయటంచునుఁ జేతులెత్తుటల్
జివ్వన లేచి నిల్చికడుఁ జిత[illegible]మోగా న్నిడు తప్పుటడ్గులుల్
నవ్వుచు నాటపాటల మనంబలరించుట నిన్న మొన్నగా
నివ్వటిలుల్ దలంప విడనేర్తునె నాకడఁగొట్టు చెల్లెలిన్॥

కజ.
రగ~ అనురాగంబునఁ బెంచి నీతిమెయి విద్యాబుద్ధులుం జెప్పుచుం
దన ప్రాణంబునుఁబోలె జూచికొని నిత్యం బాదరం బొప్పఁదీ
అని వేడ్కం బెను పొందఁగా ముదము మీఱన్ బొల్చు సద్ధర్మమా
జనకుం బాయుట కెట్టులోర్తునకటా! సంతాపమే పారెడిన్॥

ఉ॥ పేర్మి వహించు నిందుమది పేదఱికంబునఁ గుంద నిక్కమౌ
కూర్మికిలోంగి యోజనలకున్ నెలవయ్యును లజ్జపెంపుచే
నర్మిలి నెచ్చెలుల్ నగెదరన్ భ్రమమో మఱ వంచియున్న మా
యూర్మిళ తీరుఁ జూచుటకు నుమ్మలికంబగు పారెసారెకున్॥

చ॥ పలుకదు తోడివారుచను ప్రక్కఁజరింపదు పాటలాటలున్
సలుపదు, నవ్వుమాటల దెసన్ దలపొప్పక మిన్నకుండు బు
వ్వులయినఁగోయుటొల్లదు గుబుల్ జనియించినయట్లు దిక్కులన్
గలయఁగఁ జూచుఁ జంకుసతి గ్రక్కునఁ దెప్పరిలున్ గ్రమంబునన్

చ॥ నలఁగెను మోము దమ్మి చిఱునవ్వు సుమంతయుఁ గానరాదు నె
చ్చెలుల దెసన్ గనుంగొనదు చేష్టలొకించుక తాఱుమాఱుగాఁ

దెలివినిఁ జానెదిద్దికొను ధీబల మద్భుతమార! దీనికే
లలనలు సాటిరారు శుభలక్షణలక్షిత మెచ్చఁగొల్తెదన్॥

చ॥ ధరనొకనల్వురా దశరథక్షితిపాలుని పుత్త్రులింద్రసుం
దరులును సుప్రసిద్ధులు వదాన్యులు మారశుభాకృతుల్ దురం
ధరులగు రాముతమ్ములకు ధర్మసతీమణులైన యూర్మిళా
ద్యరుగుణ లొందువారు సుఖమున్నతినామనమారడిల్లెడున్॥

కం॥ ఎన్నఁదగిన సంబంధము
లున్నెడఁ దలిదండ్రులకు మాహాత్మ్యవమెకదా !
కన్నియలదృష్టవతులై
యున్నెడఁదగువరుల కొసఁగు టుత్తమమె కదా !

మ॥ తలిదండ్రుల్మోదలైనవారివిడువం దాత్మాలగుంజిత్తగు
వ్వలఁ బ్రాణేశ్వరుఁగొల్వ నేగువిధిప్రాబల్యంబుగాఁదోఁచుఁగు
య్వ్యాలచందంబునడెంద మొప్పనకటా! యుర్వీశనిక్కంబుగాఁ
దులదూఁగందగుఁ బ్రేమరెండుగతులం దోడ్తోనలంచుంగడా॥

ఉ॥ రాజులవంగడంబులఁ దిరంబొనరించిన కట్టుబాట్లనే
రాజసిభాస్యలు స్మరలగారుగద్రాతమపుట్టినిండ్లకీ
రాజితధర్మసంపద నిరంకుశవృత్తిని జెల్లుచుండురా
రాజులుమెచ్చ గౌరవధురందరవిక్రమ పౌరుషోన్నతిన్॥

ఉ॥ అందునుసూర్యవంశజుల కగ్గలమౌనభిమానమంద్రుఁవా
రిందడవంగనేల? తగురీతి మగంటిమి వన్నెకెక్కు రా
కేందుకులాబ్ధిలోఁజె? గరునేల్బడి నేలవసించువారినే
చందమునంగనంజను నసాధ్యము రాట్కులజప్రసిద్ధికిన్॥

చ॥ నిజముగఁ బ్రాణనాథుపద నీరజభావనమాత్మరతుఁడై
గజిబిజిలేక నెమ్మనముగాఁచి బలంబును దేజముం దిగ్లో
కజయము ధైర్యసంపద సుఖంబు వివేకము నిత్యకీర్తిస
ర్వజనసమాదరంబును నిరంతరహర్షము గూర్చుసాధ్వికిన్॥

ఉ॥ చూచినయంతమాత్రమునసోయగమన్నెనుమచ్చుచల్లుచుం
దోఁచెనుమన్మనోధనము దొంగవలెన్ రఘువీరుఁడౌర! యే
యోచనలేక తచ్చరణయుగ్మమె కన్నులఁ గట్టినట్టుల
య్యెచెలువంబె తోఁచుక్షణమైనఁ దదర్శనఁ బాయనెట్టులో!॥

ఉ॥ కూర్మికినాటపట్టయిన కోమలనీలనిభాంగుసోయగం
బర్మిలిసూత్రబంధముగనై కనుపట్టెడునౌర! కోవిదుల్
ధర్మముగావిధించి పతిదైవసమానముగా వచింతురి త
ద్ధర్మపుఁబేర్మినిక్కముగ దైవమయైకనుపట్టు నాత్మకున్॥

ఉ॥ ఎవ్వరో వచ్చుచుండినటులే గనిపించును గూర్మి నెచ్చెలు
ల్నవ్వట తోఁచు నేలొకో! జనంబులసందడి రాచబాటలో
నివ్వటిలెన్ ధరారమణునిం గొనియాడువిధంబదేల? నే
డెవ్వరి కెట్టిమేలొదవె? నిత్తఱి నిమ్మద మావహిల్లఁగన్॥

మ॥ జయశబ్దోన్నత భేరిభాంకృతులనుత్సాహంబు గల్పింపఁగా
బ్రియ పూర్వాంబగు భాషణంబుమదికిం బేరాసనిర్మింప నూ-
న్నయనానంద సుశాష్పధారలొలయ న్నామేడ మెట్లెక్కన
ట్లై యథార్థంబుగఁ దోచుచున్నయది నాడెందంబునం దెవ్వరో॥

ఉ॥ రాముడుఁ గాఁడుగా! మదిభరంబగు కూరిమికల్మి పెంపునం
బ్రేమకులోఁగి యంతిపురి వే దరియంజనుదెంచు వాఁడు కా
పేమి విధంబునం గడచు? నేక్రియ నిట్లరుదెంచువాఁడు? నే
డేమఱియుండి నెచ్చెలులు నెచ్చటికేగిరొ నిక్కమెట్టిదో॥

చ॥ మది భ్రమఁజెందెనేలొకొ ప్రమాదము వచ్చునొ యెందు పోవనా
బదములు తొట్రిలందొడఁగెఁ బక్కన నవ్వెరివారు లేరెయిం
డెదియును గానరాదు మది కిత్తఱి జంకొదవందొడంగె న
న్ని దెసలు నిక్కమారసితి నెచ్చెలి యొక్కతెయైన లేదొకో॥

ఉ॥ నీలపుడాలొ నీరదవినీల నిభాంగుని దివ్య తేజమో
నేలతళుక్కనన్ మెఱసె నిక్కముచూడ నదృశ్యమయ్యె వ
జ్రాల బెడంగు సౌరో! సిరిజాల్కొను కన్గవకొమ్మెఱుంగులో
పోలుప నేరనైతి నుడివ్రాపని కోర్కులమోసకృత్యమో॥

ఉ॥ ఆకసము న్నిరామయమమ్మై కనిపించెడు గాలిలేమిఁజె
ట్లాకు లొకింతయుం గదలు నట్టులు లేవు శకుంతజాలమున్
మ్రాకులఁగూరుచుండి కదుమక్కువ లేఁ జిగురాకు మేఁతన
వ్యాకులతం గనంబడె నహో యపరాహ్ణపుఠేవఁ దెల్పుచున్॥

ఉ॥ మూఁకలు మూఁకలై జనులు మూఁగిరి వీథుల బావుటీల
క్ష్మీకరతోరణావళియుఁ జెన్నలరారఁగఁ బట్టణంబులో
జోక నలంకృతంబగుచు శోభవహింపఁగ సేనలుం గజా
నీకము రాక భవ్యధరణీసురయుక్తి ముదంబొనర్చెడిన్॥

కం॥ అదె! భద్రి గజము భేరియు
ముదంబుగా మ్రోయఁ దోడఁ గొంబురవీథులలో
నెదిరెదో చాటఁ బడియెడు
హృదంతరం బలరవినుట నింపొదవఁగ దా॥

శా॥ ఏమేమీనిజమానెయిప్పలుకులే యింకొక్కమార్వొందునా
యాముఖ్యంబగు సూక్తులెయ్యవియొనాహా! ముద్దుచెల్లెండ్రని
చ్చో మాతండ్రియె రాముతమ్ములకు నిచ్చున్నంతసంబాను వా
ర్తామాహాత్మ్యము వింటినేఁడనుచు సీతాకాంతతృప్తింగనెన్॥



సీత

(పరశురాముని గాంచునపుడు)

క॥ శ్రీమైథిలి పెనుబాటను
ధీమంతుండైనవిశ్వ తేజోనిధి శ్రీ
రాము నెదుర్కొను సందడి
నేమఱనికడంకఁ గనుచు నిట్లు తలంచెన్

ఉ॥ అందలమేలొకో నిలుపుఁడాపుఁడటంచును పల్కులొప్పె వీ
రందఱు నేలనిల్చిరెటులాపిరి నూచతురంతయానముల్
ముందుడు కేలకగ్గెనొకొ తొందరపుట్టుట కేమి కారణం
బందురొకో యయోధ్యదరియంజనుదెంచుట దోఁచుచుండెనే॥

క॥ సుడిదిరుగుగాడ్పుతోడన్
గడలుకొనె దుమారమేమి కారణమగునో
వడివడినడచెడిగుఱ్ఱపు
దడములునిక్కరణినిల్చు తలఁపెయ్యదియో॥

శా॥ ఆకస్మించెను బాటకడ్డువడి నక్లైరెవ్వరో సేనలున్
జీకాకై చెదరెన్ మనోవికృతులున్ జేడ్వడ్డలా గొప్పెదున్
గాకోలంబుదయించి దేవతతి నుల్కించేయునట్లిత్తఱిన్
గాకుత్‌స్థాన్వయదీపకుండె శివుఁడైకల్యాణముల్ గూర్పుతన్॥

ఉ॥ నెచ్చెలిపిండు సూచుటకు నిల్చినయట్టులె గానిపించు నీ
యచ్చెరువేమి మాజనకుఁడారయ నిప్పుడె వీడుకొల్పెనీ

వచ్చినరాఘవప్రభు లవార్యబలాఢ్యులు దండు వేడుగా
వచ్చుటయైన లేకు నిలువంబనియో డీఁక నేమియుండునో॥

ఉ॥ ఎవ్వఁడొకో యరాతి బలమేక్రియఁ గొల్లఁ జేసి తెచ్చెనో
చివ్వకు నేమికారణము చేఁజనుదెంచుచు నున్నవాఁడొకో
మువ్వురు తమ్ములుం దొరలు మూఁగికొనం గతమేమి నాథునిం
నివ్వెఱపాటునం దధరణీపతిపుత్రులఁ జూచుటేలొకో॥

శా॥ మారీచాదులపాటు చేనలిగి దుర్మాత్సర్యమేపార ధ
ర్మారూఢిం విలసిల్లు రామునిపై సత్యుగ్రదైత్యాధముల్
క్రూరాస్త్రాజినొ సర్పవత్తురొకొ దిక్కుల్మ్రోయగర్జిల్లరే
వా రెవ్వారనుగారు మాయలును బర్వన్లేదు నల్దిక్కులన్

ఉ॥ ఈశెలు దాల్చియుం బొడుచు టేలొకొ కాల్బలముజ్జగించె బ
ల్ఘోటము లెక్కి రాహుతులు కోల్తలమాని తొలంగుచున్నవా
ర్మేటి మగంటిమిం గడిమిమీఱిన భద్రగజాధిరోహకుల్
బాటనొసంగుమం బొలఁగుపద్ధతి వింతగఁదోఁచె నిత్తఱిన్॥

ఉ॥ తొండము లెత్తి ఘీంకృతులు తోరముగా నొనరింపకుండియుం
గండతలంబులం మదము కాఱవలై ప్రవహింప మత్తవే
దండచయంబు హేషలనె దగ్గదియించియు మోరలెత్తి బ్ర
హ్మాండము నాక్రమించునటులై హయముల్భయసూర్తిదెల్పె
డున్॥

ఉ॥ పాద్యమునర్ఘ్యముంగొని తపస్వినెదుర్కొను పట్లుతిత్త్వసం
వేద్యమహర్షిపుంగవు పవిత్రకరాంబుజముల్దనర్చె స
ద్విద్యకుఁదోడు శాంతిగుణ విస్ఫురణంబును వన్నెవెట్ట మా
హృద్యతరాంగుఁ డెక్కరణి నెన్నునొకో తన నమ్రనంబునన్

శా॥ హుంకారంబునదల్పునొక్క మొగినత్యుగ్రాకృతిందోఁచె జ్యా
టంకారంబు దిగంతరాళములు బీటల్వాఱునట్లొప్ప సా
హంకారాద్భుతరుద్రరూపమున డాయన్వ్రీకనే శెంచె న
హ్యోంకారాత్మకరామతత్త్వ మెఱుఁగండోయీ ఋషీంద్రుం డెదన్॥

క॥ సుమహిత తేజోగరిమం
బమానుషాద్భుత తపోమహాత్మ్యాంగవిలా
సముచెలిమిమైనిదంతూ
త్రిమిదం బ్రాహ్మ్యమును నట్లితని పెనుపొప్పెఁ॥

చ॥ చిడిముడిపాటుతో ధనువుచేకొని మైమఱువందుకొంచు బల్
కడిమిదలిర్పఁ దండ్రిబిగి కౌఁగిలిఁ దాల్మి విదల్చి మొక్కి వే
ఱడఁకువ దోఁప దీవనల నందుచు ధీబలగర్వసంపదన్
విడివడఁబోవు నాగమన వింతగఁ దోఁచె రఘూద్వహుం డిటన్॥

ఉ॥ సన్నపుమంచిముత్తెములు జాల్కొను కైవడి లేఁత చెక్కులన్
నెన్నొసటం జనించు శ్రమనీరము పైఁటచెరంగు త్రోఁగడున్

మన్ననవద్దనెట్టులగు మామమఱుందులు చుట్టుచుంటనే
నెన్నికఁ బ్రాణనాథు గెన కెట్లుజనంగలదాన నిత్తఱిన్॥

మ॥ పెనుమంచున్నివారియించుసూర్యగతినుర్వింగల్గుదివ్యౌషధుల్
పెనుపన్నెమునిభాతిజీవతతికే వేప్రోచుచున్ వ్యాధిబా
ధనునిర్మూలన మాచరించి మనుపన్ధన్వంతరిన్బోలు రా
ముని శౌర్యోన్నతి పత్కటాత్మము స్ఫురన్మూర్తిత్వమున్ బా
ల్పెదున్॥

కం॥ అదె పెద్దరాజుకొడుకుల
నెదంగదియఁగౌఁగిలించు చెంతయుభక్తిన్
సదయుఁడవఁటమని యమ్ముని
పదాబ్జములఁ బట్టఁబోవుపగిదిఁ గనఁబడెన్॥

మ॥ కొడుకైతండ్రికి ముద్దుచూపునెడనాకుఁబ్రేమ రెట్టింపఁగా
గడకంటన్ దిలకించుచున్నటులె నిక్కంబారయన్దోఁచె ని
య్యెడ నేనిల్చుట తప్పుగాఁదలచునో యేమోమనోవీధిలో
నడయాడన్దొడఁగెన్ మనోహరుఁడువిన్నాణంబుదీపింపఁగాన్॥

క॥ నిలు నిలు రాఘవ రామా
బలసంబుగలవాఁడవేని పల్కుమునా వి
ల్దిలకించిగెలువరమ్మను
పలుకు లుఱుములట్లు ప్రబలెభార్గవుఁడితఁడే॥

మ॥ ధనువెచ్చోటనొ రాఘవప్రభుని చెంతన్నిల్చి నేనిత్తతిన్
గొనయంబెక్కిడి బాణజాలముల కోర్కుల్మీఱ శత్రుల్ ఘనా-
ఘనవర్షంబున నగ్నిదేవు కడిమింగారించి నిర్మూలనం
బొనరింతున్ రణశూరులెల్లరు నహోహోయంచు గీర్తింపగన్ ।

శా॥ ఈక్షోణీశ్వరు లిర్వదొక్క పరిసన్నిక్షించియున్నారు ఘా
లాత్మున్మద్గురు లెక్కసేయక ధనుర్జ్యాఘాతమున్మార్చితే
దక్షత్వంబుననిల్చి పోరుమని నిర్ధాక్షిణ్యుడై మానిని
ర్లక్ష్యప్రౌఢి నెదుర్పఁ జొచ్చె పతి సంరక్షింపు! సర్వేశ్వరా॥

చ॥ ఇరువదియొక్క మాఱు ధరణీశ్వరుల న్బరిగొన్న దిట్టఁడి
ట్లురువడి నేగుదెంచుట మహోన్నత రోషపరీత చిత్తని
ష్ఠురతరవాగ్వితానముల సుక్కనదల్చుటఁజిన్న పాపఁడి
ట్లురుదుగ నిల్చిపోరుటకు నాయితమౌటిది యేమి చిత్రమో॥

ఉ॥ వెచ్చని గాడ్పులుప్పతిలె వీనుల కన్నుల కెల్ల దిక్కులన్
బచ్చనమైగనంబడియె బల్మఱు యోజనసేయనోర్వలే
దెచ్చటనిల్చియుంటినొకొ యెట్లు విపద్దశ దాఁటశక్యమౌ
వచ్చెరువయ్యె నూర్పులిటు లారట మొందజనించు నేలొకో

శా॥ ప్రాణేశున్ననితోడు సూపి రిపుగర్వంబార్ప నాగ్గానిని
స్త్రాణంగుందుట వీరపత్నిగుణమే నక్షత్రియుల్ మెచ్చగాఁ
దూణీరంబును విల్లునందుకొని సంతోషంబు మీఱందను
స్త్రాణంబున్గొని పూరుషాకృతిని జెంతన్నిల్చి పోరాడెదన్ ।

కం॥ నరశిఖా శిఖ్యాదుల
శిరాజిత శిరంతమాత్మ శ్రీపవను తోడన్
గరతాళనినాదముతో
ర్వ్యారావములు భూనభోంతరాళము నిండెన్॥

మ॥ వినతుం గాంచు మహార్షిపుంగవులతో నిచ్చేసె నాభార్గవుం
డనుమానంబికలేదు రామవిజయం బామోదముం గూర్చెనే
పునవింటన్గురి చేయు కార్ముకము నీ ప్రఖ్యాత బ్రోచితత్పుణ్యాలో
కనికాయంబును దున్మి క్రమ్మరక దంకం జేరె తూణీరముఖ్

చ॥ కొడుకును బెద్ద రాజుగను గూర్మి గడల్కొనఁ గౌఁగిలించి మైం
బుడికి శిరంబు మూర్కొని యెఁబెంపీరిపోవని భక్తిఁ బుత్రకుం
డడఁకువఁ దండ్రి పాదములకల్లన మ్రొక్కి వినమ్రభావమే
ర్పడఁ బసిబాలు పోల్కి నిలువంబడెఁ గన్నుల విందొనర్చుచున్॥

మ॥ జయభేరీనినదంబు వీనులలరన్ జంచద్గతి న్మ్రోసెను
న్నయ నానందము నా ఋషీశ్వరులు మన్నాథు న్విలోకింపన
వ్యయ శోభాభము గోడ దిగ్వితతిఁ దూర్యధ్వానముల్ మించె నే
నె యథార్థంబుగ ధన్యురాలనని యెన్నెన్ సాధ్వి నిశ్చింతయై॥

⊷⊶

సీత

(అడవికి వెళ్ళునప్పుడు)

ఉ॥ శ్రీరమవిష్ణుప్రాణసఖిసీత, మనోహరుఁడట్లు కానలన్
గూరిచి యేగుమాటవిని కొందలమందుచు రాజ్యమేలు శృం
గార మదెట్లుమానె నిది కైకకు సమ్మతమెట్టులయ్యె తేఁ
డాఅడికెట్టులోర్చెనని యచ్చెరువొందుచు ధీరచిత్తయై

చం॥ తన ఘనరాజ్య మొక్కనికిధర్మవిరుద్ధముగా నొసంగుటన్
మనసొకక్రొత్తయయ్యె నభిమానము వేఁగనిపించె వీనులన్
వినుటకునైపవయ్యెఁగను వెచ్చనియూర్పులుఁగోఁచెఁగన్నులన్
గనుటకునెజ్జ్వావాటె క్షణకాలమె జామగుచుండె నత్తఱిన్॥

గీ॥ సూర్యవంశ మందుఁ శుభచరిత్రం బందుఁ
సాటిలేని మేటి శౌర్య మందుఁ
ధర్మమందుఁ భార్య తప్పుదిద్దుట కేల
చాలకుండె తేని సాహసంబు॥

కం॥ పతితోడిదె ప్రాణంబని
సతి యుండుట ధర్మ మరయ సమ్రాట్పదవీ
చ్యుతుఁడై ఘోరాటవులన్
వెతలగుడుచు ప్రాణనాథు విడుచుట కెట్లా॥

గీ॥ ఇష్టమెట్లుండునో శ్రీకా నీ వింటనుండి
రావలవదంచుఁ బల్కినో రాఘవుండు
వస్వతంత్రలై యబలలో నట్టివారి
నాదరించుటె ధర్మమం చరయకున్నె ?

ఉ॥ అక్కట జీవితేశుఁడట నాపదనొందెడివేళలందు నే
నిక్కడ నామఱందియిడు నన్నికబోనము నారగించుచుం
డెక్కడిమాట సౌఖ్యమన నట్టిది సంతసమెట్టులబ్బు నిం
కొక్క నిమేషమేని నిట నుండుట కోర్చునె చిత్తమిత్తఱిన్ ॥

ఉ॥ సంతసమొందునాఁడు పతిసన్నిధినుండి సమస్త సౌఖ్యముల్
స్వాంతమెలర్పఁ గాంచుచు వశంవదనై చరియించి యవ్విభున్
జింతకలంచునాఁడు విడఁజెల్లునె చిత్తమదెట్టులోర్చు నే
నంతటిపాపకర్మమునకై యొడికట్టు వివేకశూన్యనే॥

కం॥ దుష్టమృగాకులమై బహు।
కష్టము లొదవించు ఘోర-కాననమున నం
తుష్టిన్ బతి చరియింపఁగ
నిష్టమగునె యింటనుంట కేసతి కేనిన్ ॥

మ॥ పతివెంటన్ జనుసాధ్వి కెట్టిభయమున్ బాటిల్ల దచ్చోట చే
మతిమంతుల్ చరియింతు ప్రాణపదమా మర్యాదనీక్షించుచున్
బతిప్రాపున్ విడియుంటకంటె జగతిం బాపంబులే దక్కటా!
వెతలంమున్గుచు నుండుటొక్కబ్రతుకే వేమార్లుయోజించినన్।

కం॥ నేడు చని వచ్చు పురుషుం
డాడుది కాల్వెల్ల గించి యరుగఁదగదనన్
బాడియె? సరిగాఁబడునా
ల్గేడులు పతిఁ బాసియుంట కెట్లు సహింతున్॥

మ॥ మగవారెప్పుడు స్త్రీలతో బయనమున్ మాన్పన్ బ్రయ
త్నించి బి
ట్టుగ వాదింతురు పాయలేక సతులెప్డున్ దోడరానెంతురీ
జగతిన్ వారలమన్ననన్ మనుటె సత్సౌఖ్యాకరంబౌ మదిన్
దిగులొక్కుమ్మడి వేపఁజొచ్చెనిది సందిగ్ధంబుగాఁ దోఁచెడున్

ఉ॥ తోడ నెవత్తునన్ పలుకు తోడనె తాఁగను లెత్తి జేయునో
కోడిగమాడునో మదినిగోపమునూనునొ బేలవైననీ
వేడ నరణ్యమేడ యనియెన్నునొ ప్రాణవిభుండదేమొ నా
నీడను నేనెచూచికొని నివ్వెఱనొందుటఁ దోఁచె నిత్తఱిన్

ఉ॥ ఈధర ఘోరగాత్రులు నహీనబలాఢ్యులు దుర్మదాంధులౌ
యోధులు దుష్టరాక్షసు లహో! కడుభీకరులంద్రు దానికిన్
బాధయొకింత లేదు ఘన బాహుపరాక్రమ సంపదాఢ్యుఁడౌ
నాథుఁడె తోడునీడయగు నాకొక లోపము కల్గనేర్చునే॥

ఉ॥ ఇంపుజనించు పల్కులకు నిచ్చమెయిన్ ననుగారవించి పా
లింపఁదలంచినన్ సరియె లీలగనాథుఁడిఁ దూలనాడెదో

దెంపరినా మాణిక్యముకు శైబలమొప్పఁగ మాటలాడి మ
న్నింప ననుజ్ఞగైకొని వనిం బయనంబొనరింతు భర్తతోన్॥

కం॥ పతిమాటకు జవదాటుట
సతీమణికిఁ బోలదండ్రు సదభిప్రాయా
న్వితనై యతనిహితముకై
వ్యతిరిక్తంబాడినన్ శుభంబగుఁగాదే॥

ఉ॥ ప్రేమభరంబుచేత సతి పిల్లుగఁ గష్టముఁబొందునేమొ యం
చామహాశయమూర్తి వలదన్ పలుకాడిన నాథుఁగాక న
న్నేమియుఁ బాయనేర్చు నదియెక్కడిమాట సమీపవర్తినిన్
సేమమెఱుంగఁజాని విడఁ జెల్లునె నాథుఁడెఱుంగకుండునే॥

కం॥ నెయ్యమున విన్నవింతునొ
కెయ్యాలులు బోధచేసి వినుపింతును నేఁ
డయ్యనకులాధినాథుం
డెయ్యది యుచితంబటంచు నెంచునొ యెఱుఁగన్॥

ఉ॥ పుట్టిననాఁటనుండి కడు ముద్దుగఁ బెంచిన తల్లిదండ్రులే
నట్టడవిన్ జరింపుమని నాథున కాజ్ఞయొసంగువేళ నే
నెట్టులిటన్ వసింపనగు నియ్యెడ నొందువిచారమేల నీ
పట్టణవాస మేటికని పక్కున నవ్వరె లోకులెల్లరున్॥

క॥ ఆహో, యయోధ్య మనదను
నూహావిడువవలసె నిదియు నుచితంబె కదా

బాహాటమగునరణ్యమె
సాహాయ్యమొనర్చు భర్త సన్నిధి కలుగన్॥

గీ॥ దేశకాలపాత్రంబుల స్థితులతోడ
మార్పులగు చిత్తవృత్తుల మహిమఁజేసి
సౌఖ్యమిడునవె కష్టముల్ సంఘటించు
తమకుఁగూర్చు వారలు లేమి ధాత్రిలోన॥

చ॥ ఇలఁ బలుమాటలాడిన సహించుమనం బలరించునాత్మలో
దెలివిగలట్టిదంచు నతి ధీరయటంచు నుతించు పెక్కుమా
టలకొకమారుబల్కిన నడంకువమెచ్చుచు నోర్పుఁగల్గి వ
ర్తిలుటఁదలంచుమానిని భరింప సమర్థుఁడు భర్తయర్మిలిన్॥

గీ॥ తగినయుపచారములను సంతసమునొందు
శక్తిలేమి దోఁచిన నాత్మ జాలినొందు
ఇతరులాడు మాటలను సహింపలేదు
ప్రాణనాథుఁ బాయుటకెట్లు భామనేర్చు॥

చ॥ ఇతరులు లేని మన్ననల నెక్కుడుచూపిన లాభమేమి యా
త్మతిని మఱందితల్లివలె జిత్తమునన్ దలపోయఁగాక బల్
వెతలకుఁ గారణంబగు వివేకముతో మది నెన్నికొన్నచో
నతివలు భర్తలున్ జనము హాటవులైనముదబ్ధిఁదేల్పవే॥

క॥ వనిత పతితోడ జోలెన్
గాని ముష్టికినేగనేని గొప్పతన మగున్

తనపతినిఁ బాయ హీనత
యనుటయె నిక్కంబులోక మందుఁ దలంపన్

మ॥ మంచి ముదంబుఁ గూర్పఁ దగు మాటలు వీనులసోఁకు నాఁడు క్రొ
మ్మించు మెఱుంగు లాకసము మీఁదికిఁ బర్వెడునాఁడు వేడ్కరా
యంచలు గోయిలల్ చిలుక లందముఁజూపెడునాఁడు నాత్మన
న్నెంచి తపించు ప్రాణవిభు నెట్టులు పాయఁదలంతు దైవమా॥

ఉ॥ పెంకెతనంబు మాను మటపీస్థలి రావల దీవటంచుఁ బై
కీఁ పుమాటలాడి వెఱపింపఁ దలంచునె కాని నాపయిం
గింక నిజంబుగా మదిని గీల్కొనఁ జేయునె రిత్తమాటలా
జంకొకయింత లేక పతి సన్నిధినుండుటె సేమ మారయన్॥

క॥ అదె ప్రాణనాథుఁ డల్లన
పదంబు లిడుకొనుచువచ్చు పగిదిగఁ దోఁచున్
మదికని యడఁకువతోఁ బతి
నెదుర్కొనుటకేగ నమ్మ హిమసుత భక్తిన్॥

సీత

(రావణుని రథముమీఁద)

ఉ॥ శ్రీవనితన్ రఘూద్వహుఁడు చెంగట లేనితఱిన్ మదాంధుఁడై
రావణుఁ డట్టులవ్వరుణ రాజపథంబునఁ గొంచు నేగ న
ద్దేవి మనోహరుం దలఁచి దీనదశ న్వసుధాద్రివఁద్యనన్
గావ సమర్థు లెవ్వరిట గల్గుదురో యనియార్తచిత్తయై

ఉ॥ వెచ్చనియూర్పు లుప్పతిల వీనులశబ్దమెఱుంగ రాదు నే
నెచ్చటనుండి నెచ్చటకు నేగెద నాహృదయేశ్వరుండు లేఁ
డిచ్చట దుష్టరాక్షసున కెట్టులు చిక్కితి నన్నుఁ బ్రోవ వే
వచ్చుచునుండు రాఘవుఁ డవార్యపరాక్రమ ముల్లసిల్లగన్

చ॥ విడువిడు రావణా ననుఁ బవిత్రశరీరము సోఁకెనేని నీ
పొడవడఁగున్ యశంబు చెడిపోవుఁ జుమీ నరకార్ణవంబునం
బడకుము దుష్టబుద్ధి గరువం బెదమానుము జీవితేచ్ఛతో
నడఁకువ నన్నొసంగి శరణార్థివియై రఘువీరుగొల్వుమీ॥

శా॥ రాముం గన్గొని నాయవస్థఁ దెలుపన్ రారైరి గాయెవ్వరున్
సౌమిత్రింగని సీతఁ గావుమనరే! సన్యాసియై బల్మినీ
భామన్ దైత్యుఁడు గొంచుఁ బోయె ననుచున్ బ్రాణేశుతోఁ
దెల్పరే!॥
నామాటల్ విని ప్రాణముల్ నిలుపుపుణ్యం బించుకేన్గాంచరే!॥

ఉ॥ మోసము మోసమంచుమునుమున్న వచించెనుగాదె లక్ష్మణుం
దాసడిసన్నునించుకయునారయ నేరని బుద్ధిహీననై
చేసిన సేతకుం ఫలము చేకుఱె నిప్పుడిఁకెట్లు తప్పు రా
మా! సతిప్రాణము ల్నిలిపి మన్ననఁ జూపవె? రావె? ప్రోవవే?॥

చ॥ కలకలలాడు పక్షులు చికాకుగఁగూయుచుఁ జట్టువీడి ది
క్కులఁబఱచెం జటాయువును గూలెసిఁ కెవ్వరుతోడు చూపువా
రలు! రఘురాముఁ డెట్లెఱిఁగి రాఁగలవాఁడు? మదీయశీలము
న్నిలుపుట కెవ్వరోపుదు రనింద్యచరిత్రమె నన్ను బ్రోచుతన్॥

చ॥ మనుజులు లేరు కాల్నడకు మార్గ మొకింతయుఁగానరాదు పా
వనఘన సచ్చరిత్ర ఋషివాటిక యొక్కటియైన లేదు కా
ననమున జంతుజాలమయిన న్నడయాడు టెఱుంగరాదు రి
ఘృణజనుచున్న వీని రఘుపుంగవుఁ డెట్లు వధింపవచ్చునో॥

క॥ త్రుటిలోన నడ్డుపడనల
జటాయువునకైన జయము సమకూరక పో
వుట నాదురదృష్టఫలమె
కటా! ఇచట నెవరుతోఁడుగా వత్తురొకో॥

చ॥ ఎగిఛినిశాచరుండిటులనేగు బలాఢ్యుఁడు దుష్టబుద్ధి వీఁ
డగు పడునట్లు నిల్చునె యహంకృతితో వెసనేగుఁగాక మే
లుగలుగుటెట్టులింక దిగులుంబడి చేయునుపాయమెద్ది యే
తెగ మనుజు ల్గనంబడరు ధీనిధి నాతెఱఁగె ట్లెఱుంగునో

మ॥ వరభూషావళులున్ విఘల్ చెదరుఁదోఁ్రివన్ గుర్తుగాఁ
జాడన్

న్నెరులుఁ వీడఁగనీడ్చి తెచ్చిన ఖలుఁ నీచాధముంగూల్పవిఁ
కరుణాలేశము లేని మూర్ఖుఁడు బలాత్కారంబుగాఁ దెచ్చుచోఁ
జిరిగెన్ జీరెచెఱంగు లక్కటకటా శ్రీరామరక్షింపవే॥

క॥ ని నుమృగమును దెమ్మనినే
ననుచుటఁ దప్పాగ గడించి యగపడవేమో
మనియున్నాఁడవొ కన్నుల
కునీవు కనిపించుటెట్లు గుణరత్ననిధీ

ఉ॥ ఓరిదురాత్మ! దుష్టుడను యోచన నామది కెక్కలేదు నీ
గ్గారవమొప్ప నొక్కబుషిగాఁ తలపోసితి దుర్మదాంధతం
జేరితె పర్ణశాల? పతిచెంగట లేనితఱి న్ననుంగొనం
గోరితె? నీతరబంగునె? కొంపలుతీయుతలంపు చెల్లునే॥

కం॥ వికృతస్వరూపధరుఁడై
యకృత్యము లొనర్చుదానవాధము మాయన్
స్వకృతాపరాధ మొదవెను
సుకృతఫలంబైన నాదుజోడెడఁ బాపెన్॥

ఉ॥ తెంపరివై సురారివరఁ దీసికత్తియఁబోలె నన్నుఁగా
రింపఁదొడంగె రామ! వివరింప భరింపఁదరంబుగాదు నై
కంపము పుట్టసాగె పలుకంజవమైనను లేదు దుఃఖమో
పంపఁగడంగెఁ గాచికొనుపాపనిశా! చరగర్వమారణా॥

ఉ॥ శ్రీరఘురాముఁడుగ్రరణసింహపరాక్రమ బాహువీర్యుఁడై
ఘోరరణంబులో నొడిచి కుత్తుకలం దెగఁగోసి నిన్ను నీ
వారి నదల్చిచంపు బలవంతుఁడు మత్పతివచ్చువాఁడు నీ
కారయఁ జేరువయ్యెఁ దుదిహాని దలంప విదేమి దుర్మతీ॥

చ॥ గగనపదంబునందు వడిగాఁ జనుచుండుటఁ జేసి కంటికి
ట్లగపడు భూమిపైఁ గలుగునట్టి విశేషము లశ్రుధారలో
యగణితలీలఁ గ్రాలె నెటులా పెద దిక్కతిగాంచ నెట్టులా
వగ భరియింపఁజాలనొక వార్తయు భర్తకుఁ బంపలేనొకో॥

శా॥ ఈడీడై పెనుపొందు పుత్రికలు నీకెవ్వారలున్ లేరొకో
నాఁడాబై విలసిల్లుబ్రహ్మకుల మెన్నంజాలవొ దల్లియుం
దోడంబుట్టువు లెవ్వరుం గలుగరో దుష్టాత్మ నిన్గూల్ప ను
న్నాఁడా రాముఁడు లక్ష్మణాన్వితుఁడు మన్నాథుండు దైత్యా
ధమా॥

శా॥ ప్రాణేశుండరుదెంచువాఁడ నెడు సద్వాక్యంబు విన్పించు నా
యేణీలోచన వంచు మెచ్చుకొను పెంపీక్షింప నాకబ్బునా
ప్రాణంబిప్పటివంచనం దృణముగా భావించుచున్నాను క
ల్యాణశ్రీ ఖనియైన రాఘవుఁడు డాయన్వచ్చి రక్షించునే॥

శా॥ తల్లీ ! భూసతి నీవుగాంచుటఁ బవిత్రింబయ్యె జన్మంబు శా
ఖల్లీలన్ జనకప్రభుండు పెనుపన్ సంవర్ధమానాంగినై
ముల్లోకంబు లెఱుంగ రాఘవుకరమ్ములన్ బట్టి పెంపారు నే
నిల్లాలం గనుఁగొనఁడిఖలుఁడు రావే వీని శిక్షింపవే॥

ఉ॥ నాకథ వాకొనన్వినుజనంబులనెవ్వరు గల్గకుందురే
శ్రీకరుఁడైన రామునకుఁ జెప్పకయుండునె యొక్కఁడేని సు
శ్లోకుఁడు తమ్మునిం గలసి శూరశిఖామణి యీనిశాచరు
స్వేఁక నెదిర్చి గెల్చినను వేగమె దోడ్కొని పోవకుండునే॥

సీ॥ కోసలాధిపు పెద్ద కోడలి దుఃఖంబుఁ
నరసి రక్షింపరే యమరులారఁ
జనకభూపతి ముద్దుతనయ కష్టముఁ బాప
సాక్షాత్కరింపరే సాధులార
ధరణీతనూజ నిర్భరవేదనను మాన్పఁ
దలఁపరే పంచభూతంబులార
రఘురామచంద్రు నర్ధాంగలక్ష్మిని బ్రోచిఁ
వెతదీర్పరే మహావీరులార

గీ॥ నగములార, మహానదీ నదములార
వనములార సమస్తజీవనములార
మృగములార ఖేచరులార ఖగములార
సీతమాట రాఘవులతోఁ

మ॥ అన్నా! లక్ష్మణ! కన్నతల్లివలెనన్నారీతి రక్షించు ని
న్నెన్నన్నోపను షోక్తులాడు ఫలమిట్లై తెంచెఁగాఁబోలు నే
డిన్నిబాధముఁడిట్లు సల్పుటకుఁగా నీమాయఁ బన్నించెలో
నెన్నంజాలక మోసపోయితినిదిక్కెవ్వార లిక్కానలోఁ

ఉ॥ ఎక్కడ రామలక్ష్మణులికెట్టులు వారలఁజూతుఁ బ్రాణముల్
త్రెక్కసమైకనంబడియె విక్రమశాలిరఘూద్వహా! నువెన్
గక్కసు బారినుండి ననురక్షణసేయుటకెన్నఁడయ్యయో
యొక్కనిమేషమేని యిటులుండిన నార్తిభరింప నేర్తునే

శా॥ కన్నీరా! క్షణమైనఁదాళుము విన్నైవారణన్ జేసెదన్
మున్నెవ్వారలొ! కీచుకీచనురవమ్ముల్వీనులన్ సోకెడున్
మన్నాథుఁ గని యానవాల్తెలుపు సామర్థ్యంబుఁగన్పట్టున
ఖిన్నంబోలునగాగ్రమందెవరొకో యీప్రక్కఁగాఁదోచెడున్ ॥

గీ॥ కొండగవిఁ దొంగిచూచు నాక్రోఁతులెవియొ
వాలమల్లార్చు నబ్బలశాలి యెవఁడొ
ధైర్యసాహస వీర గాంభీర్య పరులు
కార్యఘటనాప్రవీణులొ కరణిఁదోఁచు॥

శా॥ రామా! సద్గుణవల్లరీకరుణచేరన్వచ్చి కాపాడవే
సౌమిత్రీ పరమార్తురాలి మనుపన్ జాగేల మీయన్నతో
నీమార్గంబునవచ్చి యడ్డుపడ రావే యంచు వాపోవుచున్
భామారత్నము కొన్నిమైతొడవు లొల్వం జొచ్చెధీరాత్మయై॥

ఉ॥ ఏవురునొక్కచోఁగలసి యిక్కడనుండినవారు నాథుఁడీ
త్రోవనెవచ్చునేని కృప తోనెఱిగింతురుగాక యంచున
వ్వావని కొన్ని సొమ్ములను పైటచెఱంగునగట్టి దీనయై
రావణుఁడన్విధంబెఱుఁగ రాని గతిన్ విసరెన్ నగస్థలిన్॥

— సీత —

ం గల్గకుందురే
(అశోక వనమున) యొక్కఁడేని నుఁ
వాక్కు

శా॥ శ్రీరుద్రాంశజుఁ డంజనాతనయుఁడా సీతామహాదేవి న
న్నేరీతిన్ మఱిగినమ్మిమూర్పలుకునం చెంతేవితర్కించుచున్
శ్రీరామప్రభుసచ్చరిత్రము పఠింపందీనయైపొక్కు సా
ధ్వీరత్నంబు గనుంగొన న్వరుణవీధిన్ దిక్కులం జక్కఁగన్

చ॥ పలికినయట్టులయ్యె నలుప్రక్కలు చూచినఁగానరారు వీ
రలెవరొకో నవీనమధురస్వనమై విలసిల్లు వాక్తతిన్
విలువగడింపరానిగతి వీనులవిందొనగూర్చిక్రమ్మఱన్
బలుకకమిన్నకుంటగన భావవికార మెసన్ గలంచెనో?॥

ఉ॥ వింటినిరామునామము పవిత్రతఁజెందెను వీనులారనా
కంటె నదృష్టశాలినులఁ గానటంచుదలంతునెమ్మి ని
ష్కంటకవాగ్విలాసమిది గావునసంతసమయ్యె రాఘవుం
గంటినటంచుఁదోఁచెఁ బులకల్జనియించెనిదేమిచిత్రమో॥

కం॥ హీనస్వనంబుగాక న
వీనజలధర స్వరప్రవీణతనితరుల్
గానని తెఱఁగునఁ బలికెడి
ధీనిధు లెవ్వారొ పలుకు తెఱఁగిట్టిదియో॥

ఉ॥ ముష్కరరాక్షసుల్వినిన మోసమటంచుఁదలంచి నైపుణిన్
శుష్కవచస్సమాకలనఁజూపకపండితవాక్యపద్ధతిన్

నిష్కపటప్రబోధమట నెమ్మనొసర్పఁ గడంగెనిత్తఱి౯
బుష్కరభక్తిభావ పరిపూర్ణవచోనిధి ప్రాలెతెన్వఁగో ॥

చం॥ శుభశకునంబులె౯ ననుఁజూడఁగా నె౯ రఘురామచంద్రుఁడే
యభయమొసంగినట్లు నెదిరెఁ జనించెను నిక్కమానకో
శుభమగుఁగాఁకయంచు సతిచూడఁగ మారుతి స్వామిభక్తిమే
ప్రభవమునొందినట్లుకనుపట్టెను చెట్టుపయి౯ వినమ్రుఁడై॥

చ॥ కనుఁగొని దైత్యమాయయిది కాదుగదాయని శంకితాత్మయ
య్యెనుఁగడు నమ్మకంబొదవు సూక్తులగుర్తెఱుంగఁబల్కన
య్యనిలజు రామదూతయితఁడౌనని నిశ్చయమైన వెంటనే
కనులను జాఱుబాష్పములు కాల్వలుగా సతిపల్కెఁగ్రిమ్మఱ౯॥

కం॥ నిను రామప్రభుఁడే యం
పినట్లయిన దత్స్వరూప వీరగుణాదుల్,
వినిపింపుమనఁగ మారుతిఁ
ఘనంబయినభక్తి ముద్రికం జేకొనుచు౯॥

ఉ॥ సేమము రామలక్ష్మణులు చెచ్చెరదానవుఁగూల్ప వత్తురో
భూమిజ! ఋశ్యమూకగిరి పొంత నెసంగితినాఁటిసొమ్ములా
స్వామినినుంగనుంగొనిన చందమునవ్వెలపించి ముద్రిక౯
నీమదికానవాలొసఁగి నిన్గన నన్నిటఁబంచె నర్మిలి౯॥

కం॥ శ్రీరామరూపసుగుణ
శ్రీరాజిల నానవాలుఁ జేకొమ్మనుచు

న్మారుతియొసఁగిన ముద్రికఁ
గూరిమిసతికనుల నద్దుకొనెఁ గైకొనుచున్॥

చ॥ తనపతిముద్దుటుంగరము దప్పకఁజూచుచు గద్గదస్వనం
బున నినుఁదాల్చుమేల్మి కరమంగను భాగ్యముఁ కెన్నడోయను
న్మనుపటి చెయ్యులందలఁచి ముప్పిరిఁగొన్న వియోగవేదనం
దనువు వడంకఁ గొంజెమట దార్కొన సీతకలంగియిట్లనున్॥

శా॥ ఉన్నాఁడా! రఘురాముఁడిట్టిదశలో నూరార్చిరక్షింపఁగా
సిన్నంపించెనె? లక్ష్మణాన్వితుఁడు మన్నిల్మెచ్చ ఘోరాజిలో
నిన్నిచున్ బరిమార్చి, నన్నుఁగొని పోనేతెంచునా? యిట్టి యా
పన్నన్ దీనశరణ్యుఁగావుమని మత్ప్రాణేశుతోఁ దెల్పవే॥

ఉ॥ అంతిపురంపు నెచ్చెలుల నందఱ వీడెడి, నాఁడు. నే నెద
న్వంతఁ గలంగలేదు పతిపార్శ్వఁబొకపెన్నిధిగా దలంచి యీ,
చింతలపాలుచేయు ఖలుఁజీలిచి కత్తులఁగోసి ముక్కలిం
తింతలుచేసి పక్షిగమికిచ్చినఁ దీఱునె శోక మక్కటా!॥

కం॥ నను వీరపత్నియనిరై
న నెంచనేరఁడు యశోవినాశనమనిరై
నను జంకఁడు తెంపరియై
యనేక దుర్భాషణంబు లాడుఁచునుండున్॥

ఉ॥ ఒక్కనిమేషమేని మదికూఱట చిక్కుటలేదు దానవుం
డక్కట! నేఁడుపెద్దపులి యైనటులాఱట మొందఁజేసె నే

సెక్కురణి న్మనంగలనో! యిమ్మనుజాశన కోటిలోన నా
దిక్కగు రామభద్రుసనిఁటఁ, దెచ్చిముదంబొనఁగూర్పు మారుతీ॥

క॥ వింటివి తల్లీ దైత్యుని
కంటకవాక్యంబులనుచుఁ గనలియతఁడు ని
న్గంటిఁ గృతార్థుఁడ రాముని
బంటను, గొనిచనెద రమ్మబల యనిపలికెన్॥

మ॥ ఘనమారాదస్రిరసంబు రూపయుతమై కన్పట్టనయ్యంజనా
తనయుండద్భుత తేజమొప్పఁ బలుకన్ ధాత్రీతనూజాతత
త్తనువుశ్శక్తియుమెచ్చి నిక్కమగు చిత్తస్థైర్య మూహించియో
చనముల్లోకములున్నుతింపఁ బలికెన్ సత్త్రిత్రియుల్మేలనన్

ఉ॥ పుట్టితిరాజవంశమున భూరిజయోన్నతుఁడైనరాముఁజే
పట్టితి దొంగనై లెనొక నైపునకిప్పుడు పారిపోవఁగా
నెట్టులు నేర్తు దుష్టుఁడెటు లీల్గును జెప్పుము ప్రాణనాథుఁడే
కట్టిడి రక్కసుంమునిమి కైకొనునన్న నిపల్కె ధీరయై॥

క॥ నను సత్కులాంగనను బ
ల్మినెత్తుకొని పోవుఖలుఁడు మేల్కొచెడిధరన్
ఘనబలములతో నాశన
మునందఁగని లంకవెడలి పోవుటచెల్లున్॥

ఉ॥ పొంచివిరాధుఁడట్లు కొని పోవుతఁటిన్ దిగులొందలేదు ర

శ్రీంచుటకారఘూద్వహాలు చేరువనుండుటంజేసి యిప్పుడీ
వంచనరక్కసుండు బల వంతుండు ద్రోహ మొనర్చినన్ను నీ
పంచకుండెచ్చి కష్టములంబాల్పడంజేసె నింకేమి సేయుదున్॥

క॥ ననుతల్లి పోల్కిం జూచుచు
ఘనంబయిన భక్తింజూపు గాదిలిమఱందిన్
గనినెవ్వనాడుఫలమి
ట్లనంతమై కలంచెనంటి ననుమాతనితోన్॥

ఉ॥ మాయల మారిరక్కసుని మాటగ్రహింపంగ లేక నిన్నన
న్యాయంపుం బల్కులాడియిటు లాఱడిపాలయితిన్ సుమిత్రిజా
తోయధిదాటి యగ్రజుని తోవడిరాంగదె! నిష్ఠురోక్తులం
తీయుత! పాడిసేయక వధింప వెదుష్ట నిశాచరాధమున్॥


క॥ మున్నీరదెట్టుదాంటునె
మన్నాథుండనియె సాధ్వి మారుతి తల్లీ!
నన్నంపు మానవాలిడి
యిన్నెలవునకిపుడె దెత్తు నేలిక ననియెన్॥

ఉ॥ వామనమూర్తివెట్లు రఘువ ర్యులందెచ్చెదో వార్థిదాటినాన్
భూమికిదూంకి మైంబెనిచె భూధరమట్టులు నింగిముట్టంగా
నామహనీయ తేజుంగని యచ్చెరువొందుచు యోగశక్తికిన్
స్వామిహితాదరంబునకు సంతసమొందుచు సాధ్వియిట్లనున్

శా॥ వీరాకారము నుజ్జగింపుము జగ ద్విఖ్యాత సత్కీర్తి దే
హారోగ్యంబు చిరాయురున్నతియు నీకౌఁగాక పెంపెక్కు సు
ల్నీరూపుంగనుఁగొన్న విఘ్న మొదవుఁ నెగ్గింపుమి కార్యముఁ
శ్రీరామప్రభుదేవికై యతఁడు నిల్చెం బూర్వరూపంబుతోఁ॥

కం॥ నీరనిధి దాఁటువంతటి
వీరునిబంటుగనొనర్చి వెతకించితివే
శ్రీరామసన్నుచుసతి
భోరున విలపించెవాయుపుత్రునిఁ గనుచున్॥

శా॥ నాకాంతుంగనియానవాలొసఁగుమీ! నాపాలిభాగ్యంబ నీ
రాకంగోరుచునున్న దాననుమీ రామానుజుం శాత్రవా
నీకంబుంబరిమార్పుమంటి ననుమీ నీవేగుమన్పల్కుతో
శోకంబాఁపుచునిచ్చి సాధ్వియనిపెన్ జూడామణిన్మారుతిన్॥



— సీత —

(రావణ సంహారము తరువాత)

శా॥ శ్రీకై రాఘవ రామచంద్రుఁ డమరుల్ సేవించి కీర్తింప రు
ద్రాకారుండగు రావణున్ దునిమి నెయ్యంబొప్ప శాంతించి సు
...ఁ వాయుతనూజు నంపె నతఁ డా సూక్తిన్ నివేదించె సీ
తాకళ్యాణిముదశ్రువు ల్దొరఁగ తత్తద్వార్త లాలింపఁగన్॥

చం॥ బొమముడిపాటువీడెఁ దలపుల్ చరితార్థతనొందె ఫాలభా
గమునువిశాలమయ్యె బులకల్ జనియించె వగల్ ముగుద్చునే
త్రములును విప్పదోఁచె విదితంబగు తేజముదాల్చెఁ జెక్కులున్
సుమహితశీల కప్పు డరిసూదనముల్ వినుటన్ శుభాంబులోన్.

మ॥ అగునే నిక్కము దుష్టదైత్యకులసంహారంబు నిర్మూలనం
బుగ శత్రున్దెగటార్చు రాఘవుకరమ్మున్ జూచు భాగ్యంబు గ
ల్గెఁగదా నేఁడని తన్మయత్వమునఁ దేలెన్ సాధ్వి యమ్మారుతిన్
బొగడెన్ వచ్చెదభర్తచెంతకని నాప్తుండేగె తద్వార్తకై॥

కం॥ మేనికి నారోగ్యమొదవె
నానెమ్మది ధైర్యమే మనంబలరించెన్
దీనిధియగు శ్రీరాముఁడె
దానిక్కపుదైవమగుచు దయరక్షించెన్

గీ॥ దిగ్విజయమందె శ్రీరామధీబలంబు
జీవకోటి దీర్ఘాయువై చెలువునొందె
హృదయమా సంతసముతోడఁ బాడలుమీవు
నిర్భయంబుగ మనుచుంటి నిందువేడ్క॥

ఉ॥ వీనులవిందుగా జయమువింటిని గన్నులకర్వుతీఱఁగా
శ్రీనిధియైన రాఘవుల జెచ్చెఱఁజూడఁగఁ, గల్గెనిత్తఱిన్
నేనెయదృష్టశాలిని వినీలనిభాంగుఁ బ్రాణనాథునిన్
మానితమైనభక్తిని సమర్చనచేయుచుఁగంటి చిత్తమా॥

ఉ॥ చిత్తములుల్లసిల్లఁగ శచీవిభుఁడాదిసమస్తదేవతల్
తత్తఱపాటుపీడి కనుతామరలన్ దెసలెల్లఁజూడఁగా
నిత్తఱిఁగల్గె లోకములకెల్ల సుఖంబాదవెన్ రఘూద్వహుం
డెత్తు పతాకదిగ్విజయహేతుకమై చెలఁగన్ క్షణంబులోన్

గీ॥ క్షణములోనఁ కనులకాంతి సంఘటిల్లె
వీనులు సుశబ్దజాలంబు వినుటనేర్చె
నెమ్మనంబును సంతోష నియతిగాంచె
దేహమారోగ్యదశతోడఁ దేజరిల్లె॥

చ॥ దురితములెల్ల బాసెమదిఁదొందరనొందుటమానిభూప్రజల్
బరఁగిరి మానివర్యులు శుభస్థితి జన్నములాచరింతు రా
దరమున సాధువుల్ హృదయతామరసంబలరన్ సుఖింపగన్
బరమపతివ్రతల్ చెఱఁబాసిరి శీలము నిర్వహించుచున్॥ —

కం॥ అనఘాత్ముండైన మత్పతి
ఘనశత్రుల్ గూల్చి నన్నుఁ గాపాడుటచేఁ
దను హృత్తాపము తీఱెను
ఘనంబయినసౌఖ్యమందఁగలిగె సతతమున్॥

గీ॥ హృదయ మారోగ్యదశతోడి నెలమినొందె
నిర్భయంబున నాయాత్మ నెగడుచుండెఁ
గోర్కెలెల్ల ముమ్మాటికిన్ గొనలుసాగె
నేనె ధన్యాత్మననుమాట నిక్కమయ్యె॥

ఉ॥ నీతి గలట్టి మానవులు నిర్మలమై తగుచిత్త మేర్పడన్
ఖ్యాతి జగంబులోన గలకాలమువర్తిలునట్టు లెన్నుచున్
సీతకతంబునన్ దనుజశిక్షణమయ్యె నటంచు నెల్లరున్
జేతులుమోడ్చి మ్రొక్కి నుతిచేసిసుఖింతురు సారెసారెకున్॥

క॥ అర్కకులుఁడు దైతేయుల
మార్కొని విజయంబొనర్చుమాట జగములోఁ
దర్కించిచూడనాచం
ద్రార్కంబై కీర్తినిల్చె నద్భుతలీలన్

శా॥ సంతోషంబున నిద్రలేచి పతినుత్సాహంబుతోఁ గొల్చె, సే
వింతున్ హృత్కమలంబు భాసిలఁగ నువ్విళ్లూరుచున్నట్టి న,
న్నెంతో ప్రేమఁగనంగ రాఘవుఁడిదేయేతెంచుచున్నాఁడు, నా
చింతల్ బాసెను ధన్య నే నని మదిన్ జర్చింప నింకేటికిన్॥

క॥ ఈజగతి రామచంద్రుఁడు
తేజంబున నేలుచుండి తెలుఁగుఁదలఁచుచుఁన్
రాజెవరికొడుకురా యని
భూజనములు నిర్భయంబు పొందెద రాత్మన్॥

వ॥ మదమున దైత్యుఁ డల్కఁగొని, మత్తిలిపల్కిన నాఁటనుండియున్

గదుముచుఁగారులన్ దనుజకాంతలు నాడిరి బ్రిహ్మవాదినో,
రదిమెను రాజునాజ్ఞబలమాటనువారలతప్పగాదునైఁ
పఁదగును దైత్యకాంతల నపారదయన్ ద్విజటన్ గనందగున్॥

క॥ అమృతప్రవృష్టి వానర
సమూహములఁబ్రోచు రామచంద్రునిదయచే
విమలాత్ములైనజనులకు
సమస్తకపిసంఘములకు సంతస మొదవున్॥

గీ॥ పాపకర్ముండు మసిపాతవలెనశించె
పుణ్యమొనరించుఫలము సిప్పుడెదఁగంటి
జయము జయమని ముమ్మారుసాటఁగల్గె
తాపసులవేడ్క తామరతంపరయ్యె॥

చ॥ కలకలనవ్వు రాఘవు మొగంబుఁగనుంగొనునట్టితోఁచె నై
పులకలుఁగ్రిమ్మదేరె మదిపొంగఁగ రాజ్యరమావిభూతియున్
గలిగెను సత్యకీర్తిచెలగన్ గలిమిన్ మనుటొప్పదే మనో
బలమెబలంబు మానినికి భాసిలు దేహబలం బొసంగుచున్॥

కం॥ కైక కడుజిన్న రాజ్యము
గైకొనుతఱి నాఁడటుల్ విఘాతమొనర్చెన్
శ్రీకరుఁడగు రాముఁడు నే
డేకచ్ఛత్రాధిపత్య మిట్లు గడించెన్ ॥

మ॥ చెలియండ్రన్ గను మంచికాలమిది వచ్చెన్ సేమమేయంచు వా
రలు మొక్కన్ గడు ప్రేమతోఁ గనుచుఁ జేరందీయుచున్ మేనిపైఁ
బులకల్ క్రమ్మఁ గవుంగలించుకొను పెంపున్ గంటి నామేల్మి నె
చ్చెలులెల్లన్ ముదమొందఁ గాంచుటకునై చిత్తంబులో నెన్నెదన్॥

కం॥ కలకలనవ్వుచు మనియెద
రిలాతలమునందు సాధ్వులెల్లరుఁ బ్రీతిన్
బలవంతుఁడయిన దుష్టుఁడు
కులాద్రివలెఁ గూలె రామఘోరాస్త్రమునన్॥

శా॥ రామున్ గన్గొను భాగ్య మెన్నఁడనునా రాటంబు శోభిల్లఁ గాఁ
బ్రేమన్ భాసిలు కోసలాత్మజ మదిన్ బెంపొంద దీవించుచో
సౌమిత్రిన్ గని తల్లి యూర్మిళయు నుత్సాహంబుతో నొప్ప నే
నామోదంబును జూడఁగల్గుటయొ బ్రహ్మానందమై భాసిలున్॥

క॥ ధర సూర్య చంద్ర తారక
లు రాజులు నవగ్రహంబులున్ శుభము లిడున్
మరహంకారం బడఁగును
విరోధినాశనము రామవిభుఁ డొనరించెన్

ఉ॥ వాయుతనూభవుండు బలవంతుఁడు తెల్విగలట్టివాఁడు దీ
ర్ఘాయువుగాఁ బ్రవర్తిలుటయయ్యెను నిక్కముగాజయంబునాఁ
డా యెడ నన్నుఁ బ్రోచి పతికట్టులె సేమమెఱుంగఁ దెల్పి నేఁ
డీయెడనీ శుభంబు మదికింపుజనింప వచించె భక్తితోన్॥

క॥ నామాటకు జనదాఁటని
రామప్రభుఁ జూడ వేగిరపడెను మదియం
చామానిసి పతిభక్తిని
వేమాఱుదలంచుచుండె వితరణకలిమిన్॥

క॥ సదలంకృతాంగిగా సీ
తఁదెమ్మని విభీషణాఖ్యుఁ దనపతియనిపెన్
మదిలోన రామునాజ్ఞను
సదమలమతి తల ధరించె సద్భక్తి మెయిన్॥

సీత

(అగ్ని ప్రవేశ మొనర్చునపుడు)

క॥ శ్రీరాముఁడు పూషకులజుఁ
డారయవిధి రుద్రవినుతుఁ డాత్మేశ్వరి స
ద్గారవము లోకు లెన్నన్
ధీరుఁ డెదఁ దలంపఁ దత్సతియుఁ జనుదెంచున్ ॥

చ॥ తనమదినాటు కష్టమును దాల్మియు శోకముసందడింప రా
ముని వచనంబుల న్వినుచు మోమరవంచి ఘుబుల్లనింపఁగాఁ
గనుఁగవ నశ్రుధారలొలుకం బలుకంజవలేక గోలుగో
లునవిలపించె దీనత నెలుంగు బయల్పడరానితీరునన్ ॥

ఉ॥ రావణనిష్ఠురోక్తులకుఁ బ్రాణములం ద్యజియింపనున్నడన్
నా విపదంబుధిన్ గడపు నావవలెం జనుదెంచి తక్కటా
చేవజనింప, నమ్మకము చిక్కఁగఁ గన్నులకెట్టుదోఁచితో
నీవును మోసకారివని నేనెఱుగ స్వర రామముద్రికా॥

చ॥ మదిననుమానముంగలుగుమాత్రి యొకింతయుఁ గానరాదువి
న్నఁదనమునొందునట్టులయినం గనిపింపదు సంతసంబుతో
బొదలుటలేదు కైకతలఁపు ల్చరితార్థతనొందునేమొ యీ
యుదనువ రామభద్రు మొగమారగనుంగొనఁజాలనేలకో॥

మ॥ పతిమదికెన్ని యప్పుడు సుపావనశీల తడిఁ గనా త్రతిన్
వెత భరియించు తీక ... వెచ్చని యూర్పులు వోవఁ గన్గవన్
పతితము జాలు గాద్పుమలు జాలొత్తి ... నశ్రులు రాలనేడ్చెన్
గతియిఁక నేమిఁ గల్గునని గాఢకిశోర్వ్యక శాక్షెత్తులుత్తురున్॥

క॥ నను సామాన్యవనితఁగా
మనంబున గలంచి వింతమాడ్కిఁగఁ బలుకన్
జనునే వివేకనిధి వీ
వన కరముఁజూప సర్వాంగునే జగతిన్!

ఉ॥ ఏ సూదుపల్కులవి వ్రీలు హృదంతర మక్కటక్కటా!
యీ తీఁదప్పు యోజనము నెట్టులు నేర్చితో నాశరీరముం
బ్రాణము నీయధీనము ప్రభాకర తేజ ప్రమాణమిచ్చెదన్
మానవిహీనతం బ్రదుక మైథిలి కోర్వఁగ శక్యమెటగున్॥

మ॥ పదిరెండేఁడు లయోధ్యలో నిలిచి మద్భావంబు వీక్షింపవే
పదునాల్గేఁడు లరణ్యము ల్దిరుగు సద్భక్తి న్విమర్శింపవే
పదిమంది న్వినుఁడంచుఁ బెద్దసభ నన్వంచింపఁగాఁ జెల్లునే
మదిలో యోజన నైన సేయవలదే మర్యాదగాఁ దోఁచెనే॥

చ॥ ఎఱుఁగ వెనన్ను! నాతలఁపు లెక్కకయున్న వె నీదునెమ్మదిన్
మొఱకుజనంబులట్లు నను మొక్కలమౌ పలుకాడుటొప్పునే!
కెఱపును సత్యశీలము పవిత్రచరిత్రముగలు నాదెసం

కం॥ కైకకుఁ దృప్తిగ రాజ్య
స్వీకృతివదలితిమి! దుష్టశిక్షణమయ్యెన్
గాక! నను నొవ్వనాడిన
లోకులు మెచ్చెదరె నెచ్చెలులు వినఁ గలరే॥

మ॥ పతితాపంబునఁ జేసి ప్రాణము తృణప్రాయంబుగా నెంచి పె
న్నురవేఁడిం గళమున్ దగిల్చికొనుచో నిన్గాంచుమోదంబిడెన్
స్వరమాపుం డగు వాయుజుం డతని సంభంగారణంబేమి నీ
కరుణాలేశమె తత్ప్రియత్నమును విఘ్నంబాచరించెం జుమీ॥

చ॥ అనిశము సీతసీతగాను నా త్రిభరింపఁగలేక దీనతం
గనుఁగవ నశ్రుధారలొలుక స్వలపించుచునుంటివంచు ని
య్యనిలసుతుండు వల్కె వినువప్పటినుండియు నిన్ను గూర్చి చా
వనుతలపున్ జగించి భరమా తనువ్రానితి నీముదంబుకై॥

కం॥ నిను గాంతు ననెడు నాస
క్తి నిక్కముగఁ దనువు నిల్పె కీర్తికినై నీ
వును శ్రేత్రుం బరిమార్చితి
వనింద్యమగు బ్రిదుకువలయు నఖిలజనులకున్॥

చం॥ అని పతిమానముద్రఁగొనినట్టుల మిన్నకయుంటలక్ష్మణుం
గనుఁగొని దీనత న్మోగముకందఁగ వెచ్చనియూర్పులొప్పఁ జె
ప్పనలవిగాని తెంపు తనభావమునం జనియింప నోర్వ జా
లని యవమానవేదన నిలాసుత నిశ్చయబుద్ధి నిట్లనున్

ఆపన్నునైన నన్నాదరించుటకుఁగా
వాత్రకంపుట నేఁటికిఁజనియెనయ్యొ
నిండాయుధాలుపంగోనుండి రక్షింపను నీ
రాజసం బొకవెక్కి రకుయయ్యొ
దపియించు మనాకు నోదార్పు సొమ్ములుపాల్చి
యకుబెంచుమరుట బ్రహ్మాస్త్రమయ్యొ
నిండ తెఱుంగ ఓచొదాఁబుకోఁ బల్క
పసపొక్కులివి బాణపంక్తులయ్యొ

గీ॥ దుష్టరాక్షసుఁ గూల్చి సంతుష్టిఁ జెందు
టదియె పదివేలు మీయన్న కరసిచూడ
సీతకిఁక లేదు కొదువ మోజంపనేల
చితినిఁ బేర్పుము సౌమిత్రి సుతసుకీర్తి॥

మ॥ అని సీతాసతి పల్క సన్నమొగ మత్యాపన్నుఁడై దీఃతం
గనుసన్నం గని యట్లొనర్చి నతఁ డశ్రాంతాలలాముం బెదర్
దనివిందీరనియాసఁ గన్గొనుచు నిదాఘాక్షిణ్యుఁడై నాథుఁ డ
ట్లునికిం గన్నులనశ్రువు ల్దొరగ లోనూహించు నాపన్నుడై॥

ఉ. కందినమోము దమ్మియు నొకానొకసోయగమైకనంబడెఁ
జెం కజేకులై కనులు చెన్నువహించెను వేడియూర్పు లం
దందజెలంగ గ్రొంజెమటలద్దిన ముత్తెములట్లు దోఁచె నా
డెందము ప్రాణనాథునిఁగడించుటఁ బాయునె నిక్కమారయన్

చ॥ కలఁతజనించుచోఁ దెలివిగల్గఁగఁజేయును బ్రాణనాథునిన్
దలఁచినమాత్ర సంతసముదార్కొను నర్ధనిమేషమేని నా
తలఁపునఁ బాయుటెట్టులు సుధానిధిచంద్రికఁబోలె జన్మమున్
గలిగిన సీతఁడాత్మపతిఁగా నెదఁగోరెద నిశ్చలాత్మనై॥

మ॥ ఘనశీలంబు పతివ్రతాగరిమ నన్గాపాడున న్వలక్షణో
ననుమానంబెదమాసి సాధ్వి వరధైర్యాలంకృతోదారయై
తన కాశ్మీరదుకూలపుంజెరఁగు లంతంత న్వెసంజెక్కి నా
ధునకున్ప్రక్క ప్రదక్షిణించియనలున్ స్తోత్రంబుగావించుచున్॥

శా॥ తనసత్కీర్తికిమూఁడులోకములు నాస్థానంబులై యొప్పఁగా
ననుకంపన్ జనులెన్నఁగ న్నిలిచి నెయ్యంబేర్పడన్ మోడ్పుగే
ల్డనర న్నిర్మలచిత్తవృత్తి ననలున్ ధ్యానించి యాచిచ్చులో
ననుమానింపక ఁవ్°చ్చె నాల్గుదెసలాహారావము ల్సేయఁగన్॥

ఉ॥ అత్తఱిఁ ద్రోవనిచ్చినటులై శిఖ క్రేవలఁబ్రజ్వరిల్లె న
త్యుత్తమశీల సీత సుఖమున్నటులై విలసిల్లుచుండె మే
ల్పుత్తడిబొమ్మపోల్కి సిగపూవునువాడదు చీరచెంగులుం
గ్రొత్తఁగఁగాంతిఁదాల్పెఁ గనుఁగొన్న సురల్ వినుతించురీతిగన్॥

చ॥ దరిఁగొనునగ్నికాష్ఠముల దగ్ధమొనర్పఁదొడంగె మంటలు
ప్పరముఁన కంటుచుండె నలుప్రక్కలు ద్రిమ్మరుపీరశక్తి న
ప్పరమపతివ్రతం గనుచుఁ బాయనొసంగుచు నప్రమత్తతన్
బరఁగెను సీత శీలము నుపాసనశక్తియు నాత్మ మెచ్చుచున్॥

కం॥ ఇదిరా స్త్రీసాహస మ-
ముదంబునఁ బొగడఁ లోకములుఁ గొనియాడన్,
సాద వెల్లఁ జేయు తత్సతి
సదనుగ్రహపాత్రియగుచు సాటిలేకయుండన్॥

చ॥ మిసిమి గలట్టి మేను కసిమి ప్రేలికపై నెమ్మేనిబు సొం
పెసఁగిన మోము దమ్మి మొగ్గలకెఁ జాగరుచాయ విలువఁ
బెసఁగిన పెన్నెరుల్ వినుతికెక్కు సుమాల్యములకారాల వస్త్ర స
ద్దెసలు వెలుంగఁ జేసె సాధ్వి దివ్యమౌ సీత మహాత్త్వమెట్టిదో॥

చ॥ కనకనలాడు నిప్పులు ధగద్ధగ వెల్గెడు వహ్నికీలలుం
గనకశలాకఁ బోలె నుతిగాంచిన తత్సతి మైమెఱుంగులుం
ఘనతయు రాఘవప్రభుఁడు గాంచి వివేకపుబుద్ధి నద్దెసం
గనుఁగొనుచుండె నిశ్చలతఁ గ్రాలెడి యోగవరేణ్యు నైవడిన్॥

ఉ॥ ఈపగిదిన్ సతీతిలకమిచ్చె ప్రమాణమునగ్నిహోత్రుఁడు
దీపితుఁడౌచు సాక్ష్యమిడె తీక్ష్ణతరోగ్రక దిక్సమూహము
ల్పాపము సన్నుతించిరి విశుద్ధచరిత్ర పతివ్రతత్వమున్
తాపమునొందె లోకములు దర్శనమిచ్చెను దేవసంఘముల్॥

వ॥ పరమపతివ్రతామణి శుభప్రద యంచును జాలి వేడ్కఁ దా
కరమున రామభద్రు నరుఁ దాల్మినొసంగెను సీతఁ దెచ్చి ము
న్నరమగు ప్రేమఁ జూపె పతి మాన్యచరిత్రయటంచు భర్త సా
ఢలలరన్ స్వరాజ్యమును దాల్చి మహీసుత ధన్యయైమనెన్॥

సీత

(పట్టాభిషేకమున కేగునపుడు)

శా॥ శ్రీరామప్రభుఁడయ్యయోధ్యకరుగన్ శ్రీసీతతోఁ బుష్పకం
బారోహించెను బ్రాహ్మవంశకరుఁ డయ్యైతావులం జూపుచున్
గారుణ్యామృతధార లొల్కఁగ దళత్కంజాక్షి వీక్షింప శ్రీం
గారోద్భాసితుఁడౌచు బ్రహ్మానుతయోగ్యప్రాభవుండిట్లనున్॥

సీ॥ అదె లంకచూడు మయ్యదె రావణుని కోట
యిదె రణస్థలికూల్చి తిచట వాని
నదె సేతుబంధనం బగచరావళి త్రోవ
యిదె చూడు నీసొమ్ములిచ్చి రిచట
నదె సూర్యసుతు సఖ్యమాచరించిన నగం
బిదె వాలిఁదెగటార్చునిరవు చూడు
మదె వాననెలలనిన్నాత్మనెన్నుచుఁ బ్రొద్దు
లటుత్రోచి నివసించినట్టి తావు

నదియె నీయున్కి వినిన చో టబల చూడు
మిదియె సుగ్రీవవనము పెంపెస్న చూడు
మదియె కిష్కింధ పెనుకోటహరువు చూడు
తార వసియించుమేల్మి సౌధంబు చూడు॥

శా॥ తారన్ జూచెదె యంచుఁబల్కి సతిచిత్తంబెన్ని సుగ్రీవునిన్
శ్రీరాముండనిపెన్ హితుండరిగి తెచ్చెన్ వానరస్త్రీల వా
రారోహించిరి పుష్పకంబతివకయ్యో కాన్కలర్పించి రా
దారిన్ జూచుచు నెల్ల చేగిరి భరద్వాజాశ్రమంబున్ గనన్॥

శా॥ మునికై మ్రొక్కిరి రాముఁడున్ సతి కరంబుల్ మోడ్చి
నాలక్ష్మణుం
డును మోదంబున దీవెనల్ సలిపి మాహాత్మ్యంబునన్ సీతఁబో
లినవారెవ్వరు మూఁడులోకములఁగో లేరిద్ధరానందనం
గని నేధన్యుఁడనైతినంచు మునివర్యుండెంచె సద్భక్తితోన్॥

గీ॥ భరతుఁ డెట్లుండెనని రామభద్రుఁ డడిగి
ముని పలుకు విన్న నటకు పావనిని బన్చె
భరతశత్రుఘ్నులు సమస్తబలముతోడఁ
జేరవచ్చిరి రఘురాము చిత్తమలర॥

కం॥ అమ్మునివర్యులు రాముల
సమ్మతిఁ దనయింట విందుసల్పెను భక్తిన్
గ్రిమ్మరఁ బుష్పక మెక్కిరి
తమ్ములు దల్లులును గల్గుతావుఁ గనుఁగొనన్॥

చం॥ భరతుఁ గవుంగలించి తనప్రక్కను నిల్చిన ముద్దుతమ్మునిన్
కరుణను గారవించి నుతిగన్న విమానము వీడుకొల్పి యా
దర్శమున తల్లులన్ గని యథావిధి మ్రొక్కిరి రామలక్ష్మణుల్
పరమపతివ్రతామణి శుభప్రదసీతయు మ్రొక్కె వారికిన్॥

కం॥ ప్రీతిఁ దీవెన లిచ్చుచు
సీతను కవుఁగిటను జేరిచిఁ మంగళను
స్నాతను వస్త్రాభరణో
పేతను గావించి రత్తపిఁ త్రిలోగిఁ॥

ఉ॥ ధీనిధి తమ్ములన్ గలసి చేరుకయున్ రఘురామభద్రుఁడున్
వానరదానవేంద్రు లిరుపంక్తులఁగొల్వ నయోధ్య కేగుచో
మానవనాకముల్ దనర మానిని తారయు వానరాంగనల్
తాను స్వరాజ్యమున్ గన ముదంబున వచ్చెను సీతప్రీతయై॥

చ॥ అటునిటు బాటకున్ హిరివియై కనుపట్ట వటావనీజముల్-
దిటవుగ మింటికిన్ బొడవు దీర్చి పెంచుచు మీఁదిశాఖలం
తట రవిరశ్మి సోకనివిధంబున నుప్పరవీధిఁ గప్పఁ జూ
చుట కొక వింతమాద్రి సొగసున్ దలపించుచుఁ గూర్మి
భాసిలెన్

ఉ॥ జొంపములై వెడందనును సోగలునై వెడవిల్తుకైదువుల్
గెంపుల కాంతులన్ సొగసుగీలొక్కనఁ గొమ్మెఱుఁగుల్ ఘ
టించుచున్
గంపలఁగొల్వవచ్చునను కైవడి ముమ్మరమై కనుంగవన్
బెంపొనఁగూర్చుచున్ ముదముపిక్కటిలన్ జెలువొందె భూజ
ముల్॥

గీ॥ తత్తదర్హ యానంబులఁదగిన
నెల్లరేతేర తమయుండ్ల కేగివారు

విడుదులిడిరి వా[illegible]వైత్య [illegible]నదుల
కందళిక విందులొసఁ[illegible] [illegible]పుంజములది|

ఉ॥ అంతిపురంబునన్ [illegible]
ఇంతనరాని ప్రేమ గదియించి కవుంగిలి నిచ్చి [illegible]వేల్
స్వాంత మెలర్పఁగ[illegible] [illegible] [illegible]
లప్పొంగన్
జెంతఁజెలుల్ తనున్ గొలువ సీత మనో[illegible] [illegible]భాసిలెన్|

కం॥ ఎడలేని ప్రేమందమతము
విడుగుల నిదురించిలేచి వెలఁదులుఁబతులున్
గడువేడ్కఁ బ్రివర్తిల్లిరి
కడాని మేడలను సూర్యకాంతుఁబ దనరన్|

చ॥ జనకుని యింటఁబెండ్లితఱి సంతస మందిన రీతి నెచ్చెలుల్
తన చెలియింద్రుఁ దానునుముదంబునఁదేలుచు క్షేమవార్తలన్
ఘనముగ మేనిపైని పులకల్ జనియింపఁగఁ జెప్పుకొంచు న
మ్మనము వికాసమంద గరిమంబున సీతచెలంగె సత్తరిన్॥

చ॥ మొరసె బ్రిభాతతూర్యరవముల్ జయశబ్దములొప్పె
వందిబృం
ద రుచిర వాక్యముల్ ప్రిబలె ధర్మవిధుల్ నెరవేర్చి రాఘవుఁ
బరగిరి, మంత్రులున్ వరతపస్వి వశిష్ఠుఁడుగారవింపవ
చ్చిరి తగు రాజపుత్రిలు, ఋషిప్రకరంబునిరీక్షణేచ్ఛతోన్|

సీ॥ పాణిసమానస్థై [illegible] [illegible]
[illegible] [illegible] [illegible]
రణములోనిలిచి [illegible]
[illegible] దో [illegible] వారు
దయతోడ దీనుల [illegible]
ధనసహాయము [illegible]
తమలాభములనేని దలచనొకభక్తి
తాత్పర్య యుక్తులై తలచువారు

గీ॥ ధైర్యగాంభీర్య వితరణో దారమతులు
ధరణి సద్వంశజులును విస్తారయశులు
భరతఖండాధినాధులై వఱగువారు
వచ్చిరప్పుడు రామోత్సవంబుఁ జూడ॥

కం॥ మంగళ సూచకమగు న
భ్యంగన మొనరించినూత్న వస్త్రాభరణా
లింగై సేసిరి పట్టణ
ముంగల్బడి వేడ్క రాజపుత్రులకతివల్॥

కం॥ సీత నరుంధతి రాములఁ
బ్రీతివశిష్టుండునిలిపిరి పీఠముపై వా
క్యాతిశయం బెసఁగముని
వ్రాతాశీర్వాదరవము రాజిల్లెసభన్॥

చం॥ అమరులు సన్నుతింప శుభ వస్తు తథాస్తని పూనిస్తుం
గప్రల్

ప్రమదమొలర్ప పట్టమును పాలతలంబున గట్టి మంత్రిపూ
తముగ మహానదీజలయుతంబుగ వారలరూ మహాభిషే
కమును వసిష్ఠ ముఖ్యు లొకింపగ భక్తి నొసర్చి రత్తఱిన్॥

మ॥ చిరకాలంబు వనీజాయ రాగమున శ్రీరామభద్రుండును
స్థిరసామ్రాజ్యముఁ దాల్చెఁగాక ధరపై సీతామహాదేవితోఁ
బరమానందము జెందఁగా కయని యొప్పన్ బల్కిబుత్ర్యాగ్ధరా
మరబృందం బభిషేకముల్ సలిపెస న్నస్తోత్ర మారీతిగన్॥

చ॥చందురుమోము లేనగవు చక్కనినెమ్మెసరిగంచువల్వయున్
జెందొవసేలు కన్నుగవ చెక్కుల సొంపు నొయారపున్నడల్
విందొనగూర్చు భూషలును వెల్గఁగ నిర్మలచిత్తవృత్తి పెం
పొందఁగఁ గన్యకల్ సలిపి రుత్తమకేల వరాభిషేకమున్॥

మ॥ఎలమిం జెందుచు మంత్రియోధవరులల్లే భక్తిమూర్ధాభిషి
క్తులు సామంతనృపాలకుల్ మదినిఁగోర్కుల్ భాసిలన్ దండనా
ధులు సీతాయుతుఁడైన రామునకు సంతోషంబుతో నోషధీ
జలముల్ తారభిషేకముల్ సలిపిరిచ్చన్ దేవతాపంక్తితోన్॥

కం॥ పేర్మిన్ భరతుఁడు ఛత్రము
సౌమిత్రులు భక్తులిషిరి చామరములు చిం

తామణి సింహాసనమున
స్వామి సతిసహితుఁ డలరె పావని గొలువన్।

మ॥ ప్రమదంబారఁగ రాఘవప్రభుఁడు సంభావించి సుగ్రీవము
ఖ్యమహావీరుల సద్విభీషణుని తత్కాలంబునన్ భక్తితో
సమరేంద్రుండిడి గాన్కయౌచు నవరత్నప్రోత హారంబు భా
వమెలర్పన్ సతికిచ్చె మారుతికినై సాంద్రాంచలాగ్రంబునన్।

కం॥ తనపతిమోముం గని పా
వనిన్ మరలఁ జూచి మాలపదకించుచు రా
ముని కనుసన్నన్ జానకి
గని హారంబిచ్చె సతఁడు గైకొని తాల్చెన్॥

ఉ॥ వానరముఖ్యులన్ దగినవైఖరి వీడ్కొనె మైత్రి పెంపునన్
దానవనాథునిన్ దగువిధంబున బుద్ధులు చెప్పియంపె స
న్మానుల దీవనల్ గొనుచు మన్ననఁ బంచెను రామభర్తయు
మ్మానవతీలలామ పతిమన్ననఁ భాసలె రాజ్యసంపదన్॥

మాలినీవృత్తము.

మకుటమణివిభూషా[illegible] చిత్రి[illegible]హ
వికటవిజయకీర్తిస్ఫీతలోకైకధామా
ప్రకటితగుణశీలా రాజ్యలక్ష్మీసమేతా
సకలసుకవిపాలా సత్కథానందలీలా.

తప్పొప్పుల పట్టిక.

		తప్పు	ఒప్పు
1	1	[illegible]	[illegible]
	5	[illegible]	[illegible]
	6	[illegible] [illegible]	[illegible] [illegible]
3	12	[illegible]	[illegible]
	20	[illegible]	[illegible]
5	20	[illegible]	[illegible]
8	6	[illegible]	[illegible]
11	10, 11	[illegible]	[illegible]
18	7	[illegible]	[illegible]
19	4	[illegible]	[illegible]
26	6	[illegible]	[illegible]
28	9	[illegible]	[illegible]
	17	వర	[illegible]
	20	శా!	శా
30	1	[illegible] లకిని	[illegible]
32	1	డా	డా
	4	జనన్యు	[illegible]
	8	[illegible]	[illegible]
44	18	సేల	సేలా
45	20	[illegible]	[illegible]
48	8	[illegible]	హా
	5	ప్రత	ప్రతా
53	20	[illegible]	[illegible]
56	8	[illegible]	[illegible]

తక్కిన చిల్లర పొరపాట్లు చదువరులే దిద్దుకొనఁ బ్రార్థితులు.

[illegible] ...	0	8
[illegible] ...	0	8
[illegible] ...	0	8
[illegible] ...	0	8
[illegible] ...	0	2
[illegible] ...	1	0
[illegible] ...	1	0
[illegible] ...	1	0
[illegible] ...	0	2
[illegible]	0	8
[illegible] [illegible]	0	6

— [illegible] —

[illegible] ...	0	4
[illegible] ...	1	0

— [illegible] —

[illegible] టకము [illegible] ...	0	8
[illegible] నాటకము [illegible] ...	1	0

☞ [illegible] పుస్తకములు గుంటూరు [illegible] [illegible] బి. ఎ., బి. ఎల్., [illegible]

[illegible] ము [illegible] ...	0	12
[illegible] [illegible] ...	1	0

ఇవి [illegible] గారు బి. ఏ., [illegible] గుంటూరు అని వ్రాసిన చోటను.

[illegible] [నాటకము] ...	0	8
[illegible] ప్రహసనము [హాస్యము] ...	0	2

ఇవి [illegible] గారు, [illegible] గుంటూరు అని వ్రాసిన చోటను.

[illegible] అన్ని [illegible] మహాకావ్యము, [illegible] నాటకము [illegible] వెలువడును.

[illegible] నారాయణ [illegible] హరిరావు, బి. ఏ., బి. ఎల్.,

1922.

1-0-0

విషయసూచిక.

పీఠిక

[illegible] పుష్పములుగాదు. గుచ్ఛముగాదు. సంపూర్ణ
వృక్షము[illegible] వేళ్లు, కొమ్మలు, రెమ్మలు, పత్రములు, పుష్ప
[illegible]వసంత సౌందర్యమును వెదజల్లు చక్కనిపొద.

భగవంతుని సృష్టివైచిత్ర్యమెవరు వర్ణింపగలరు. సర్వము
[illegible] వివిధములగు [illegible] వెలసెడి పుష్పముల యం
[illegible]? [illegible] సీను నధివసించిన [illegible]
[illegible]యుండదేమి? మానవకరస్పర్శనంబున ప్రకృతి సౌష్ఠ
వము. మాధుర్యము విడనాడును.

[illegible] చాలకాలము తెరచాటున [illegible].
[illegible] విస్తరించినది. [illegible] తయు [illegible]
[illegible]పునవకాశము తగ్గిపోయినది. [illegible] కొమ్మలు [illegible]
[illegible] పుష్పముల [illegible] మొగలిడినవి. ఇయ్యది మొదటి కొమ్మ.

సంపెంగ లనేకరకములు. [illegible] కవిజనాశ్రితముగా ప్ర
స్తుతిం గాంచిన సకలఫలచంపకమే యిందు మీరుగాంచ
చిన్నచెట్టు. కొమ్మలున్నవా యనిపింపఁ జేయునాకులు,
[illegible]మధ్య దాగినపుష్పముల గుట్టు వెలిబుచ్చుచున్నవో యను
మనకానంద మొనఁగూర్చుసుగంధవాయువులు చూచితి
మును. వాసనను బట్టిగదా పూవు గుర్తింపవలసియున్నది.
[illegible]ంపుఁడు, చూడుఁడు.

నేనుతే! చెప్పినట్టు! [illegible] చంప

ప్రకము, గ్రంథకర్తగారి సన్నిహితుల వేలాది సహాయములు పత్ర

ములుపుడు, అమె మేడమీదను గాలిసహ్యములు. ఇక్క-డనాటిన

వినతైన [illegible] వృక్షమును వృద్ధిగా చేసి.

ఎప్పుడు, పుష్పములెన్ని? చంపకమున వెదకినట్లేనిదర

ఇం. నెన్నిగలెన్నిలనో, వానిలో పుష్పము లనంతముగ విచ్చినవి

బహునో యెవరు చెప్పగలరు? చూచువారు తమ చిత్తము వచ్చినట్లు

యిటుల లెక్కించుకొనవచ్చును. సగుచ్ఛమున వచ్చె మొగ్గలు నే

లవో మీరే లెక్కించుకొనుడు.

ఈ సకల ఫలచంపకమున పుష్పమునకొక వాసన. రేకునకొక

ఘుమఘుమ. ఒకదానికొక పరిమళము. ఒకదానికొక నెత్తావి రేకు

పుగ్గిన నెలగి పండువాసన. ఇదిగో నారజాముపండు వాసన

అదిగో మంచిమామిడి సువాసన. సకలఫలములసురభిళము.

సమయమున కొకటిచొప్పున గాన్పించును.

తలచినను, ఆఘ్రాణించినను, లెక్కించినను, ఎప్పుడు,

ఏ పుష్పము, ఏ సౌగంధ్యమిచ్చునో ఎవరు చెప్పగలరు? ఇదియే సక

లఫలచంపకముయొక్క నైజము. చంపకమునఁ గలపుష్పము

లు మీరుచూచుచున్నారు. వలసినవి చేకొనుడు.

పండితాగ్రేసరులగు మహాశయుల కేతద్గ్రంథకర్త యొనరించునే

తత్పద్యరూపకమగు విజ్ఞాపన:—

చా॥ [illegible] సత్కృపఁ బ్రకా[illegible] ◆ [illegible] [illegible] నేత్రత్ర సఖా
స్థలులఁ దెలుంగుపండితవి ◆ [illegible]నములు [illegible] ప్రవృత్తి యుక్
తెలియలుగా [illegible] ◆ [illegible]త్రముల [illegible] తప్పులం
గలిగిన జూచి దిద్దుడు ◆ [illegible] గాతసచ్ఛులుక్ !!

[illegible].
[illegible] సం॥ ఆషాఢ
శు ౩ శనివారము.

ఇట్లు,
సుజనవిధేయుడు.
[illegible] బి.యొ;బి.యల్.

సంపెఁగ

ప్రథమ పుష్పము.

* ఆంధ్రభాష *

కం॥ శ్రీరమ్య నవ్య పుస్తక
సారఫల వనప్రదేశ సంచార శుభో
దారా వ్యక్తమధుర వా
క్పూర సుకీరమ సహాయము నొసఁగు వాణీ!

కం॥ పదుగురొక పెండ్లి వేడుక
నెద న్ముదముగదురఁ జూడ నేతెంచు క్రియన్
సదభిప్రాయోన్నతులో
విదితయశు ల్వెలసి రాంధ్ర విద్యాభిరతిన్ ।   2

గీ॥ ఆంధ్ర సాహిత్య రసపూర్ణమై తనర్చి
పరఁగు రంగస్థలమె సరోవరముగాఁగ
పండిత సరోజమండలి ప్రభఁ జెలంగ
నర్తసంబాడు హంస విస్ఫూర్తి వాణి॥   3

చ॥ పలువురచేత మెప్పుగొని భారతభూమిని బెంపుగాంచు నీ
చెలువము నెన్నుకొన్నతమిచే మది నన్నము వీరు నిద్రియున్

[illegible] మొద్దు బి
లు కుమికూడి [illegible] భారతీ॥

॥ ఆదిమవాఙ్మయంబు మును [illegible] కృతమై చెలంగెన
వ్వేద విభాగ దక్షత వివేకధనుండగు వ్యాసునొందె న
ష్టాదశ సత్పురాణముల సమ్మహనీయుఁడొనర్చెనట్లె లో
కాదరులైన తద్జ్ఞు లిపుడాంధ్రము బ్రోతురు భారతీసతీ॥ 5

॥ వైదర్భ్యార్భాషలుఁ బ్రాకృతాదులగు సర్వం బెంపుదీపింపఁగా
నమ్యై వ్యాకరణంబు లుద్భవిలి యయ్యై మార్గముల్ జూపుచో
నెయ్యంబొప్పఁ బఠించి తత్ఫలము మన్నిమ్మెచ్చఁ గైకొన్న వా
రయ్యాసక్తిని వీడనేర్చెదరె హృద్యంబంచుఁ గాకాత్ములన్॥

వివిధములైన భాషలు వివేకమెలర్ప నెఱింగి యం
దవిరళమైన సాయగము వారయుచుండుట వానినెల్ల న
న్విధము నన్గ్రహించి తమభాష మెఱుంగిడ నెంతుఁ గోవిదుల్
ప్రవిమల వైఖరిందనరి భాసిలుచుండెద వాంధ్రభారతీ॥ 7

శ్రీచెను కృష్ణరాయలని పూర్వపు మాటల నెన్న నేల నీ
కాచదొరల్ మనంగని కరామరికం గరుణార్ద్ర దృష్టితోఁ
జూచిన సున్నతస్థితికిఁ జొప్పడకుందువె బిడ్డలెల్లరున్
చరణంబులం గొలువ నీకొక తక్కువయున్నె భారతీ॥

క॥ చదివిన వారలయినచో
నిది గ్రామ్యం బిద్ది శిష్ట మిది వ్యాకరణం
బిది సుప్రసిద్ధమనఁదగు
మొదలె తెలియకున్న భేదము గనరెట్లో॥

మాటలు నేర్చి యర్థమొక మాదిరి గ్రహించి కొందఱు నాటకములన్
వాటముగా నెఱింగి తమ భాషగ వ్రాయుచునుందు రెల్లరున్
మేటిమగంటిమిం జదువు మిక్కిలి శ్రద్ధవహించి నేర్చుచో
దేట సలక్షణంబనుచుఁ దెల్పక యుందురె నాదు భారతీ॥ 10

శా॥ విద్యాసక్తికిఁ దోడ్పడం దగు లసద్విఖ్యాత నామంబులన్
ప్రాద్యంబయ్యెడి గ్రంథరాజమునకై యేర్పాట్లు రాజిల్లఁ బో
బద్యంబే యననేల తత్తదుచిత వ్యాపార లీలాదులన్
గద్యంబై సరణోక్తులందనరుచోఁ గైవారముల్ సేయరే

శా॥ ఏయేజాతి జనించిరో మనుజు లేయే వర్తనం బొప్పునో
యాయారీతుల దేశభాషణము లాయానందము ల్చిక్కఁగా
వ్రాయంబోలును నాటకంబులని పూర్వాచార్యులే పల్కుచో
నాయాపద్ధతు లట్టివానియెడ నిత్యంబై ప్రవర్తిల్లవే॥

ఉ॥ ఒండొక భాష నేరిచి దదున్నతికిం దగువారలై మహీ
మండలిఁ బేరుఁ బెంపుగని మన్ననలందెడివారికోర్కెకై
దండిమగంటిమిం బ్రిబలి తల్లిగ నిన్గొనియాడు నజ్జగ
త్పండితు లెల్లరుం దగిన బాట నొసంగెద రాంధ్రభారతీ॥

ఉ॥ నూతనవస్తు సంతతుల నూనములౌచును రాజభాషలం
దేతఱి నుద్భవిల్లెనను నెన్నికకారముల్ గ్రహించున
ట్లై తగుమాటవాడుకలయందు గనంబడదేని వాని న
య్యైతరులందుఁ గైకొనెద రార్యులు మెచ్చఁగ నాంధ్రభారతీ॥

సంపెంగ

ద్వితీయ పుష్పము.

శ్రీ శంకరాచార్యకృత జీవన్ముక్తానందలహరి (తెనుఁగు)

తరుణీమణుల నలంకృత
వరవేషాన్వితల పురుషవరులఁ గనుచు మేల్
పురిమెలఁగునేని మోహము
పొరయునె గురుశిక్ష మౌనిముఖ్యుం డాత్మన్ ॥ 1

॥ వనమున మంచిచెట్లఁ గరువంపుచివుళ్ళను బండ్లుభారమై
నను గడులొంగుకొమ్మల ఘనంబగు నీడఁదనర్చువానిఁజో
త్స్న నొదవఁగూయు పక్షులవసంతితలీలలఁగాంచుచుండియున్
ఁడువిమోహమున్ మునియఖండపథిన్ గురుశిక్ష నుండుటన్ ।

॥ ప్రాసాదంబున సౌధరాజిని మహీధ్రంబందుఁగూలంబునన్
సామోద సరిత్ప్రదేశమున నల్పంబౌ కుటీరంబునన్
ంపత్తినిదాంత మౌని జనరక్తిన్ వర్తిలున్ గాని వే
ఱన్ మోహితుఁ డౌనె మౌని గురుశిక్షాధీనసంపన్నుఁడై ॥

గీ॥ బాల్యదశ నాఁటి పాటసంబరముతోడఁ
దరుణభావంపు యువజనాదరముతోడఁ

బలుగతుల చింతలఁబలొంగు వయసునోడఁ
గనఁడు మోహంబు గురుశిష్యఁ గనినమాని॥ 4

కం॥ విదుషుల విద్యాసక్తుల
పదలంకృతికావ్య సుప్రశస్తకవుల కో
విద తార్కికసద్గోష్ఠులఁ
బొదలుచు గురుశిష్యమాని మోహము గనునే॥ 5

కం॥ ధ్యానము సత్యరలుఁ శిక
చానూన సుగంధ సుమదళార్చనమును ని
త్యానంద దేవనతి యం
దేని మునికి మోహము గనఁడె గురుశిష్యుఁ॥ 6

కం॥ హరి హర రవి గజముఖ శాం
కరీరుచిర స్నానమహరనకాల జనిత భ
క్తిఁ గఁ పావందాసు ప్రఁ
బోరయఁగలఁడె మోహ ... మును గురుశిష్యఁ 7

మ॥ ఘనగంగానదియందుఁ గూపబున సత్కాసారముందున్నమం
దని కొంబుఁ జలి మంచు వానలను స్నానాదుల్ తాసఁ దీర్చికొం
చును గర్పూరజలంబులట్టులు దలంచుఁ దృప్తిన మ్యైతఁ
మునియాత్మఁ గురుశిష్య భాసిలుట సమ్మోహంబు పాటించునే॥

గీ॥ వివిధకార్యముల్ జాగ్రతిఁ వ్యవహరించి
విషయ భజన స్వప్నావస్థ వెలయఁజెంది
సుఖము సతతంబును సుషుప్తి జూఱఁగొనుచు
గనఁడు మోహంబు గురుశిష్యఁ గనినమాని॥ 9

ం॥ ఒకచో దిగంబరుఁడు వే
రొకచో దివ్యాంబరధరుఁ డొకచో గజచ
ర్మకలాపుఁడు సిన్నంగుం
డొకచో మునిమోహమూనఁడురుగురుశిక్షన్॥ 10

॥ సాత్త్వికుఁడు రాజసుఁడు తామసగుణుఁడౌచు
వృత్తిరహితుండు సంసారి వేదవేది
యగుచు నొక్కొక్కసమయమం దతిశయిల్లు
గనఁడు మోహంబు గురుశిక్షఁ గల్గుమాని॥ 11

ఉ॥ ఒకతఱిమౌనముం మరియునొక్కతఱిన్ వరవాగ్వివాదమొ
క్కొకతఱిహాసభాసురత యొక్కతఱిన్ గడుసంతసంబు వే
ఱొకతఱివాగ్విరామము మఱొక్కతఱిన్ జగతీవిలోకనో
త్సుకతను మాని మోహపతితుండగునే గురుశిక్షభాసిలన్॥

గీ॥ విమల వికచప్రసిద్ధషట్కమల దివ్య
శక్తిఁ సరోజముల బూజసలుపు తనకుఁ
దానె యర్చించుకొనునట్లు తలఁచువాత్మఁ
గనఁడు మోహంబుగురుశిక్షఁ గలుగుమాని॥ 13

కం॥ శివగౌరీ భక్తులవై
ష్ణవావళిన్ సూర్య విఘ్ననాథార్చనభ
క్తవరులగోష్ఠిమెలఁగి మో
హానశుఁడగునె మానిసిక్కమగు గురుశిక్షన్॥ 14

కం॥ సాకార నిరాకారము
లేకము శైవస్వరూప మిది గుణభేదా

నేకములనికని మోహా
వ్యాకులతఁ గనుచు మానవ గురుశేఖరా! 1

శా॥ ద్వైతంబంచు సమస్తముఁ గని మహావాక్యార్థ
మధ్యస్థమై
చేతోవృత్తి దురంతసంశయగణచ్ఛేదంబు గావించ న
ద్వైతంబై శివతత్త్వమెల్లెడలనిత్యంబౌట భావించి వి
ఖ్యాతంబౌ గురుశిక్షవెల్గు గని దుర్వ్యామోహమ్ముఁ
జెందునే! 1

కం॥ అనుదినము సహజసుఖమై
తనరు గురుకృపామృతోన్నత స్నానజహ
ర్షనిమగ్నమగు శివ పద
మును మత్త్రాణస్థ [illegible] తపింపకే! 1

కం॥ యుక్తాయుక్తవిచక్షణ
శక్తిని ద [illegible] జీవ
న్ముక్తానందలహరి [illegible]
ప్రాక్తనసూక్తుల [illegible] భావము దెలిపితి! 1



శ్రీ రామాయనమః

సంపెంగ

తృతీయ పుష్పము.

భద్రపురము - గాలివాన (క్రీ. శ 1909)

కం॥ శ్రీరామ భక్తవత్సల
గౌరవమున మమ్ముఁ బ్రోవఁగదె మ్రొక్కెద న
త్యారుణ్యాగ్ని శిఖాక్రీ
తాటకమదమణఁచినవా [illegible] రమ్మా! ॥

కం॥ దెసలెల్ల నల్లనయ్యెను
మసకగానయ్యె బెళబెళ నుఱుములు నుఱుముచుఁ జొచ్చెన్
వినరాడి సుడిగాలి కటా
పసిపాపల నెమ్మిఁ బ్రోవవె శ్రీరామా! ॥

ఉ॥ అల్లదె గాలివానయని యచ్చటి తద్జ్ఞులు పల్కువేళ నా
యుల్లమునందు సందియమునొందుచునుంటివి గాని నిక్కమై
జల్లులు గాలియుం గలిసె సందడిగాఁ బయికప్పు పెంకులన్
ఝల్లుగ రాల్చుచుం బ్రబలు వేళ నిజంబనికొంటి నక్కటా! ॥

సీ॥ తళతళ మెఱపులు దట్టమై విలసిల్లె
నిదియేమి చిత్రమో యెఱుఁగరాదు:

ఛత్రిపురము.

పెళపెళ నురుములు పెల్లుగాఁ జెలరేఁగె
నిదియేమి మాయయో యెఱుఁగరాదు;
జివ్వుజివ్వున గాలి రేఁచి వీవఁ గడంగె
నిదియేమి హేతువో యెఱుఁగరాదు;
గుభగుభ వర్షంబు కుమ్మరింపఁ దొడంగె
నిదియేమి ఘోరమో యెఱుఁగరాదు;

గీ॥ ధైర్యమొక్కింతయును లేదు తాల్మిరాదు
గుబులు జనియించె నీదెసఁ గూర్మిమించె
భక్తరక్షణ సర్వేశ పాపనాశ
రక్షకుఁడ వీవు శ్రీమాధవ ప్రభు॥

సీ॥ ఒకమాఱు సుడిగాలి యుగ్రత వీచుచోఁ
పెంకులు చిదుపులై వ్రీలఁజొచ్చెఁ;
నొకమాఱు చలిగాలి యుడుగక వీచుచో
భ[illegible]జొచ్చె;
నొకమాఱు వడిగాలి యుయ్యాల లూఁపుచో
గోడలు నేలపైఁ గూలఁజొచ్చె;
నొకమాఱు పెనుగాలి హుమ్మని వీచుచోఁ
బెళపెళఁ జెట్లెల్ల విఱుగఁజొచ్చె;

గీ॥ వాన సోనలు విసరుట వసుధయెల్లఁ
దడిసి బురదయ్యె పాదములడియు నీరు
గలిగి మోఁకాటిమున్కలై కడలి పొంగి
వచ్చునో యను భీతి తీవ్రమున హెచ్చె॥

కం॥ ఒక జామునుండి మామీద
తికమక నొందించుచున్నది కటా! కరుణా
ధికుఁడవు కాపాడఁగదే
సుకటాక్షామృత మొసంగి సుగ్రీవనుతా! ॥ 6

ఉ॥ తగ్గుచునుంటతోఁచె నొకదారిని గాలియువాన భూప్రజ
లెగ్గున లేచి పిల్లలనుదెచ్చి తటాలునఁగట్టి యిండ్లలో
నిగ్గుదుమంచు నిల్పిరవనిం బసుసంతతి గొంతిఁబ్రోచి తా
మగ్గలికం ధనాదికములట్టులె కావఁదలంచి రాత్మలన్॥ 7

కం॥ పరువు లిడుచునుండిరి నలు
తెరవులఁ బ్రజ లక్కటకట దిగులయ్యెడు నో
పరమ పురుష ! వడివడిగాఁ
బఱతెంచుట తోఁచె గలిచాన నిజముగన్॥ 8

కం॥ చుట్టుకొనియె గాడ్పులు నలు
తట్టుల వర్షంబు గురిసె దారుణభంగిన్
గట్టా! పసిపాపల నిం
కెట్టులు కాపాడఁగలము యెఱిఁగింపఁగదే!॥ 9

శా॥ నీనామస్మరణంబె రక్షయనుచు న్నిక్కంబుగా నెంచితిన్
ధ్యానాధీనుఁడ నీవు నమ్మితిజుమీ ధైర్యంబు లేదయ్యో దే
వా! నిక్కంబుగ నొక్కమొక్కెడెద రావా కావవా దిక్కునీ
వే నాతప్పిదముల్ క్షమింపఁగదవే వీక్షించి రక్షింపవే॥ 10

కం॥ ఎక్కడి యీ ఛత్రపురం
బెక్కడి చిత్తూరు మమ్ము నేరీతిగ నీ

విక్కుడికిఁ దోడి తెచ్చితి
వక్కటుంటట నా పక్షియము నరయుటకే విధీ! ॥ 1

చ॥ కలఁగజనించె నెపమ్మదికిఁ గాల్చిలుపం బడపుట్టుమందె నే
నిలుచుట కెట్టులో సుగుణ నీరధి ఘమ్మని వీచు గాలికిన్
దలతిరుగం దొడంగె వరదాయక జిల్లను వాసపోనలం
దెలివియుఁ దప్పెనుండె నెక ధీనిధి యీపని వానిఁ బ్రోవవే॥ 1

కం॥ ఇపు డారు గంట లయినవి
యెపు డీమెయి మఱచియుండి నెట్లు మనిపితో
నిపుణుఁడ వన్నిట బాలుని
గృపఁ జూచుట యుచిఁగ నీదు కీర్తి నిలుపుటే? ॥ 1

కం॥ రామ రఘురామ జగదభి
రామ పరంధామ ఘోర రాక్షసఘనసం
గ్రామ జయ రామ సీతా
రామా [illegible] లోకరక్షణకామా॥ 1

సీ॥ శరణాగతత్రాణ బిరుదు సదాటచే
దొడ్డగాఁ బ్రవలఁ బాఱ దోలినావు;
ఆర్తరక్షణపరాయణుఁడ వీవాటచే
నీరధి రాకుండ నిలిపినావు;
దాసుఁడఁ ... పాడు దైవ మీవాటచే
వానసోనల నిల్పి వైచినావు;
భయనాశన మొనర్చు పని నీదెయాటచే
చెంటి మేఘచయంబు చెండినావు;

గీ॥ నిన్ను విశ్వసింప నేరము నిగమసేవ్య
చిన్నమబ్బులు జడివానఁ జిమ్మవైచి
మదికి స్థైర్యంబు నొసఁగుము సదమలాత్మ
సద్గుణస్తోమ శ్రీరామ సార్వభౌమ॥ 15

మ॥ దెసలెల్లం దెలివొందె భానుఁ డుదయాద్రిం దోఁచెఁ జెం జీకటుల్
విపత్తాతెందగు నిండ్లకై ప్రజలు వేవేగుచున్నారు మా
దసివాంధ్రం గరుణించి గాచితివి మాపైఁ బ్రేమఁ జూపించినా
ప్రజకే ఘోరకష్టజంబాయె ప్రభో శరణంబున్ వేడెదం భక్తిలోఁ

సీ॥ చెరువులై యుండ్లలో బురదతోఁ బెనుకాంతి
యొకపుతో భరితమై యొప్పుచుండెఁ
చెరువులై దొడ్లు చిందఱవందఱగఁ దోఁచెఁ
జిక్కిరిసి కసిత్రాషి శేరియుండె
నదములై వాకిండ్లు నవరూపు తెలివిధి
ప్రవాహిణో ప్రా పిగ్గోఁ గూరియుండె
వనములై పొదలు నడుమ బెట్టిక చెట్లు
విరిగికూలుట దారి వెడలకుండె

గీ॥ మేడలు కవాటములుఁ గూలి మింటనుండె
పెంకులెగిరిన యిండ్లు వసంతముచుండె
గోడలును బూరికొంపలు గూలియుండె
నహాహా భీభత్సముగ గ్రామ మలరియుండె॥

క॥ ఒక వానజల్లుఁగురిసె నొం
డొక జల్లున గాలి కలియునో యను భీతిన్
వికలాత్ములగుచు జను లూ
[illegible]

సీ॥ గట్టిక వాలముల్ గాలివానకు వీడి
పెళ్ళు పెళ్ళునఁ గొట్ట బెగడువారు
శాలలు గూల పశ్వాది జంతుచయంబు
నడుమచోఁ బెకలించి వెడలువారు;
చెనుచెట్లు పడియుండ్ల పెళపెళ విరుగుచోఁ
గనిపించఁ బరుగెత్తఁ గడఁగువారు;
పశువులపై గోడ లెడలేక పడుచుండఁ
దప్పించుకొని వేగఁ దరలువారు

గీ॥ గాలియును వాన లేవంచుఁ గాంచువారు;
జీవములు నిల్చె ననుచును జెప్పువారు;
బ్రతికితిమి భీతి లేదంచుఁ బలుకువారు;
నయిరి వీధులఁ బ్రజలు దేవాధిదేవ!॥ 19

మ॥ తరువుల్ గూలెను దోఁట లెల్ల మడిసెం దంతీతతి స్తంభముల్
బురదన్ గూరెను ధూమయానములు రేవుల్ పాపుతావయ్యెనే
తెర్చివ్రం జక్కఁగ లేదు వార్త తెలియన్ డిక్కేదియో యాకలె
క్టరుబిల్డింగు నొకింత జంకెనని లెక్కల్ జెప్పువారైరిలన్॥ 20

చ॥ చిలుక సముద్రమే ప్రజలఁ జెందెననటంచును జెప్పువారు ని
ప్పులు బడి రంభలోని పశువుల్ జెడెనంచును బల్కువారు నా

వలుమునిఁగెంజుమీఁదుచువంచుచుచు వ్యాపించువారు పే
దల కిఁకఁ బండిలే దనుచు దైన్యమునొందెడివారుభూపప్రజల్!

క॥ ఛత్రిపురములో నిండ్లకు
ఛత్రము లల్లెగిరెఁ గప్పు చటచట నూకయుల్
మాత్రము చెదర దదిభవ
చ్చిత్రం బనికంటిమయ్య చిన్మయమూర్తీ!॥ 22


క॥ రంభ మొదలుగా నిట్లు వి
జృంభించిన గాలివానచేఁ జెట్లుఁబ్రజల్
కుంభిని నిచ్ఛాపురివఱ
కుం భీతి వడంకె ననిరి కోవిదులెల్లన్॥ 23

క॥ బట్టలు లేవనువారును
బట్టెదుకూడిదు మటంచుఁ బలవించెదు వా
రెట్టులు బ్రతుకుదు మను వా
రట్టిట్టన లేక యార్తి నందిరి బీదల్ 24

క॥ కొందఱుజాలి గలిగి మఱి
కొందఱు ధర్మమునెయెంచి కొందఱు విధిగా
నందంద బీదసాదల
యందలిదయా ధర్మదాతలైరి నిజముగన్॥ 25

చ॥ తడిసెనుగడ్డఁగట్టునని ధాన్యమునంబును మంటినీరు ప్రో
గడిగెదువారలు న్వడియఁ గట్టెదువారలు గాలి పోఁగా
నిడియెదువారలు న్మఱియు నెక్కువనానుట నెండఁబెట్టినం
జెడునని తోఁచుటంబసుల చెంగటఁ బెట్టెడివారు గ్రామప్రజల్

గీ॥ పెద్దవాఁడు మహారాజు జెడు దన్నఁగా నుండి
రనుచు దిగులు చెందు నట్టివేళ
మాతృసదృశులౌచు మమ్మాదరించిన
వారిమేలు తలఁపవలయు నీశ!! ॥



సంపెంగ

చతుర్థపుష్పము.

చంద్రగ్రహణము.

సీ॥ పూర్ణచంద్రుఁ డొకింత మొలికివాఱెడివేళ
భూమండలాకృతిఁ బోల్పనయ్యె;
ఒకవంతు శశి కాంతులకునల్పుఁ గొనువేళ
గైరికాధాతు శృంగార మయ్యె;
సగపాలు సోముండు సన్నమయ్యెడువేళ
నగరాజుపోల్కి విన్నాణమయ్యె;
ముప్పాళ్ళమృతరాశి యొప్పుఁ గప్పెడివేళ
సెలయేటిచాయ నిశ్చితమ యయ్యె;

గీ॥ నిండుబింబంబుపై భూమి నీడ పోవఁ
గందువాఱిన రవిబింబ మింపుఁ డయ్యె
సంతకంతకు నీలిమం బతిశయిల్ల
నాకసముజాడఁ గొనె రజనికరుండు॥

గీ॥ పదియేది బింబమేది • యేది యదృశ్య
మయ్యెఁ గుఱింకలే దహో యంటంచు

సూక్ష్మదృష్టితోడ ♦ శోధించి శోధించి
చూచుచున్న వేళ ♦ జోద్యమయ్యె 2

కం॥ ఇదిగా! గ్రహాంతర, బసి నె
మ్మదిం దెలియుదుర్తురైయు ♦ పరి నిక్కముగా
నది చంద్రబింబ మహా యొ
య్యది శుభ్రకాంతితేజమొ ♦ యెఱుకపడమిచేన్। 3

మ॥ అకటా! కాంత్రికవృత్తిరోశశిని భ♦క్తౌఘుంబు పూజింపనో
ర్వక కేతుగ్రహమెట్లు వచ్చెం బగమా ♦ ఆన్మ్రింగంగాజొచ్చెనం
చకలంకస్థితి విప్రకోట్లు కనసీ ♦ వ్యర్థంబు దివ్యౌషధీ
నికరార్థంబు కృతార్థముల ♦ మంత్రికార్థులై రత్తఱిన్। 4

ఉ॥ సన్మతి కేకభూమిలోఁ ♦ జాడనెఱుక్కున్నరు వేళ సోముపై
నున్నతిఁగప్పవారు న..ప ♦ సూక్తినెఱింగినవారు పల్కుచో
నెన్నడు లేనివింత యిది ♦ యెట్లుకమింట జనుల్గనుంగొనన్
బున్నమనాఁటిచందురుఁడె ♦ పొల్పెసమస్తవిధుల్గడించుచున్॥ 5

గీ॥ పూర్వదిక్ప్రాంతమునయుదయ♦ పూర్వమైన
యినకిరణవర్ణవివిధలే ♦ ఖినుల తోడ
నంబరపటంబునందుఁ జి ♦ త్రింబు లమర
సమయ మనుశిల్పకారుండు ♦ సంతరించె॥ 6

క॥ అప్పుడు రవి తేజముతో
నుప్పతిలెనొప్పెముఁ గాంచ ♦ నుండిరి ద్విజు లా
చొప్పెఱిఁగి నట్లు సంజయు
నొప్పుమిగిలె గ్రొంతపడకె ♦ నుర్విస్థలిపై 7

సీ॥ రజనీకాంతిపతి శిరో ◆ రత్నంబు గావున
నమిత తేజ స్స్ఫూర్తి ◆ నమరఁ గల్గి
తుహినాద్రిజాభక్తి ◆ సహితుండు గావునఁ
జల్లనిచూడ్కి ప్రభా ◆ సిల్లఁ గల్గి
యమృతస్వరూపుఁడౌ ◆ ప్రసన్నంబు గావున
సకలజీవులఁ బ్రోవ ◆ శక్తి గల్గి
యరవిందమందిరా ◆ వరజుండు గావున
సిరులీను వెన్నెల ◆ ల్బరపఁగల్గి

గీ॥ రాజనఁగ సర్వలోక సం ◆ రక్షణేచ్ఛఁ
గల్గిదోశ్శక్తి దిక్కులు ◆ వెల్గఁజేసె
కొల్వుఁడీ భూప్రజ ల్నిందు ◆ కోర్కులలరఁ
బ్రథితపథమున సంప్రార్థ్య ◆ విధి నెఱింగి॥ 8

ఆ॥వె॥ దివ్యమైనకాంతిఁ ◆ దేజరిల్లుచు మింటఁ
బొడము నోషధీశు ◆ పొలుపుఁ గాంచి
యుర్విసురలు భోజ ◆ నోత్సవం బొనరించి
రెలమి నొంది వెన్నె ◆ లలు సెలంగ!॥

సంపెంగ

పంచమపుష్పము.

గౌతమీనది.

కం॥ శ్రీరాజమహేంద్రి పురమున
గౌరవపుష్కరపుఁ దినముల • ఘనగౌతమి శృం
గారాస్పదమై కనుఁగొను
వారిముదము పెనిచెలోక • వంద్యమహాత్మా!

సీ॥ గోదావరీనదిం • గోటిలింగాల రే
విదిమహాస్థలమంచు • నెన్నినారు
రాచబాటలు తీర్చి • రమణీయముగఁ బెద్ద
పాకలవసతు లే • ర్పఱచినారు
కూరగాయలు వంట • కొనువస్తువుల నెల్ల
విరివిగా సంగళ్ళఁ • బెట్టినారు
కనువిందొనఁగు పండ్ల దినుసు లొక్కొకచోట
నేర్పాటుగా నమ్మ • నెంచినారు

గీ॥ పాత్రసామగ్రి మెండుగాఁ • బఱచినారు
వివిధదేశపు సరకులఁ • బెట్టినారు

బొమ్మలను లక్క పిడతల • నమ్మినారు
జనము లుపయోగముగను • బుమ్కరపువేళ! 2

...త్తు పల్లపు నేల • నెక్క చేసినవారి
జేసేత సాయంబు • చేయువారు
కాల్కారుకొను వారిఁ • గని యమాతకోల్త్రై
యదుసులోఁ బెకలించి • వెడలువారు
...రవడిసీటిలోఁ • నొరగఁ బోయిసివారి
నొద్దపై కీడ్చి తో • డొసఁగువారు
దేవస్థలములలోఁ • దెలిపి చూపుచు లోని
కంపించి రప్పించు • శక్తివారు

గీ॥ నగుచు నుపయోగ వేషంబు • లనువుమీఱఁ
జెంగుచెంగున దాఁటుచుఁ • జిత్రగతులఁ
బ్రజలరక్షించు నొకపట్టు • పట్టినారు
స్కౌటు లనుబాలభటులు సో • త్సాహలీల!! 3

...స్నానాలవేళఁ గా • ల్జారి కేగడనే...
నిసుక గంపలను జా • రించువారు
...నులు కాటమగు నీట • నోలాడు దేని గావఁ
దెప్పల నడపుచుం దిరుగువారు
...ప్రజలయొత్తిడికి నే • ర్పరచి బాడ్గెను వేయు
బాట నిచ్చుచు నొత్తి • పలుకువారు
...ముకమేనియు నేల • నెలవిని పెను బాట
నిలువనీయుచు చూడ్కి • నెఱపువారు

గీ॥ నగుచు నారక్షకభటులు • నక్షత్ర సమితి
గౌరవప్రోద్యోగు లధికార • గరిమతోడఁ
ప్రజాసౌఖ్యంబునకుఁ బాటుఁ • బడెను వేడ్క
రాజసంరక్షణముతోఁ బు • రంబు వెలఁగ॥ 4

సీ॥ పసపుఁ గుంకుమము మే • ల్పళ్లెరంబులు నిండఁ
బట్టించికొని పంచి • పెట్టువారు
గంగాభవానికిన్ • గౌరికిఁ బూజించి
మూసి, వాయన మిచ్చి • మొక్కువారు
స్నానంబులకు మహా • సంకల్పములు చెప్పి
వారికి దక్షిణ • లిప్పించువారు
కాశ్మీర చేలము • ల్కట్టి పిల్లలతోడ
దేవాలయమును జూడఁ • బోవువారు

గీ॥ భటులు మును వెన్కఁ దగులీలఁ • బాటఁబూను
గౌరవోద్యోగమున భర్త చేరి నడువ
చిఱునగవు వెన్కఁ జనుచుతోడఁ జెలిమి సేయ
రమణు లోక కొండ అచ్చోటఁ బ్రమద మిడిరి॥ 5

కం॥ ప్రార్థించి పితృగణము పర
మార్థంబున భక్తియుక్తు • లై తటి యగుటన్
దీర్ఘవిధుల నెఱవేర్చి
సార్థకమగు జన్మమనుచు • సకలజనములున్॥ 6

సీ॥ అయిదు మొదల్పది • యగు వేళ నాటకం
బులు బయస్కోపులు • ముదముకూర్ప

నాకలియును దప్పి • యలజడి లేకుండ
చలివేంద్రలును సత్ర • ములుఁ దలిర్ప
సామాన్యజనుల హె • చ్చరికకై తిరుగుడు
రాటంబు లోకకొ • స్న • సీటుచూడ
వంగడిఁ బెనుబాట • నమ్ము మేల్సరకులు
కనుఁగవ మిరుమిట్లు • గాఁ జెలంగ

గీ॥ నేల యీనినగతి ప్రజ ల్నెగడు వేళఁ
నురగముల నెక్కి నధికార్లు త్రోవచేయఁ
దరుముకొనివచ్చు తరగల కరణిఁ దోఁచుఁ
గాల్కొలఁది దూసికొనిరి నల్లడల వారు॥

సీ॥ పొలుపుగా స్పెషలు డి • ప్యూటీ కలెక్టరా
ఫీసునకొక పాక • వేసినారు
గది కర్థరూప్యంబు • గా దినంబున కద్దె
నిమ్మంచుఁ బ్రజ నిల్వ • నిచ్చినారు
పోలీసుస్టేషను • పొంత "పోస్టాఫీసు"
నుపయోగకరముగాఁ • నునిచినారు
ఒకపట్టణపు బ్రాంచి • యుండెనిచ్చటనంచుఁ
బ్రజలెన్నికొన సిద్ధ • పఱచినారు

గీ॥ ప్రజకుపన్యాసభవన మే • ర్పఱచినారు
పంపుతో జలయంత్రము • లున్నినారు
మధ్యరంగస్థలంబున • మర్చినారు
రక్షణవిధానగరిమ • సర్కారువారు॥

గీ॥ సింహరాశి బృహస్పతి చేరువేళ
జరుగుపదిరెండు తిథులు పుష్కరములందు
ఘనమయిన గౌతమీనది గౌరవంబు
పొగడఁదరమౌనె సిద్ధికైన నిగమవేద్య॥



శ్రీ వాణ్యైనమః

సంపెంగ

షష్ఠమ ప్రకరణము.

వస్తుప్రదర్శనము.

కం॥ శ్రీవెలయ నిఖిలజనుల కు
గావుము దీర్ఘాయువొసఁగి కల్యాణంబున్
దేవాదేవారోగ్యం
బీవ సతులొనర్తు లోకమునుమెచ్చ త్రా॥

గీ॥ పదియుతొమ్మిది పదియుతొమ్మిది [illegible]
రిరువదారుసాయనమునాఁట గనయువేళ
వివిధదేశాంగన లొనర్చువింత పనుల
గాదవెవస్తుప్రదర్శనం బుదితలీల ॥

కం॥ శ్రీరమ్యవస్తుదర్శన
గౌరవమునవరుగు వేళఁగనుపి[illegible]చెనుమో
టూరులుగుజ్జాపుఁబంప్లను
వారికి నిరుపక్షులందఁదఁగ చువరుసఁ ॥

సీ॥ వెయ్యార్లు వచ్చించు బియ్యె లెమ్యూల్
పరీక్షలకు నాస్థానమై వెలయు నెద్ది

ధర' యూనివర్సిటీ వరపరీక్షక రహ

న్యాలోచనల ముఖ్యశాలయెద్ది

పట్టపరీక్షలఁ గట్టి గెల్చువారి

కంగిలోసంగు మేల్ రంగమెద్ది !

ఇల పరీక్షలో వచ్చు గెలుపోటములఁ దెల్ప

గలపత్రికలమర్చు నిలయమెద్ది

గీ॥ కలశ మహాలుపక్రిక్కఁ గమించి విలయునెద్ది

మురువు జూపెడి సౌధమై పరగునెద్ది

నింపు సభఁజేయుటకు నెప్పునుండు నెద్ది

యదియె సెనెటు హాసనగంటిముదము మీఅ ॥ 4

కం॥ టిక్కెట్లిచ్చిరి నాలుగింటికిఁక చీటిందీసి వేసేగుచో ।

లెక్కన్నించిన విద్యనేర్చిన సతుల్లీలావతుల్ సావడిన్

పక్కన్నిండిరి నైసురాయన తిగవ్వర్నర్ సతిన్ గూడిమె

ట్లెక్కన్ బంగరు వన్నెపీఠములు రెండేర్పాటు గాభాసిలెన్

కం॥ కుడివైపు గద్దెఁదత్సతి

మెడన్ దనరురత్నమాల మెరయవసించెన్

కడమదెస గవర్నర్ సతి

విడిసె విపులకొమ్మ లిడిరి వేడ్కఁగరములన్ ॥ 6

చం॥ నగవు జనింపలేచి సతినాల్గు దెసల్ పరికించిచూచుచున్

తగిన తెలుంగునన్ మెరయు దా త్రిగవర్నరు రాజ్యలక్ష్మిమేల్

సొగసగు నీర్గులాబినునుసొంపిరుఁ జెక్కులఁజెంగలింప నీ

టుగ మొగమెత్తి తేనియచిట్టుల్ తెలుఁగొప్పఁగఁ బల్కెన త్తఱిన్

తే॥ గీ॥ సాజమునకు విరుద్ధంపుఁజాయ లేదు
ఎక్కువయుఁ దక్కువను మాటకెడము లేదు
వన్నె భేదబించుకయుఁ గనఁబట్టఁబోదుఁ
తావిపొట్లకెట్లబ్బెనో తలఁపరాదు॥ 19

క॥ ఇది మారుతము త్తమ్మాళ్
ముదమున హెడ్‌మిస్ట్రెసు పుదుకోటకు నీ
యదనున నిచ్చోటున కి
య్యదియంపించెనని చెప్ప నద్భుతమయ్యెన్॥ 20

గీ॥ తను తెలివికిఁదగినరీతి నమరువస్తు
తతులనంపిరి శృంగారవతులుఁ గొన్ని
వనితనము మెచ్చుకొనునట్లు దనరుచుండె
వివిధమగు దేశములనుండి వేనవేలు॥

క॥ అంపించిరా మిషనరీ
లింపుఁగొలుపఁజేయు పనులనెన్నికమీఱన్
సొంపొదవుఁ బూలమాలల
పెంపుఁదెలుప రాకమదికిఁ బ్రియమొనరింపన్॥ 22

క॥ కొలెంగోడు మహారా
ణీలంపిరికొన్ని వర్ణనీయపుఁబనులన్
మేలగుసాపడిమధ్య మ
హాలక్ష్మీకరములగుచు నబ్జములొప్పన్॥ 23

ఉ॥ విచ్చినపూవు రేకొకటి వీడిలుటరాలుటయున్ ముగుడ్పు లే
దచ్చపుఁ దెల్లతామరను గాయల్ దలఁపించుచు మధ్యకణికాక

బచ్చనికాంతివోఁపఁదగ పక్కలఁగేసరముల్ దలిర్పఁ బెన్
మెచ్చటఁగూర్చునాళమున మంజుల నొక్కించుక గాలిభాసిలెన్॥

గీ॥ చేనెఁబకస్వర సాహాయ్య సంఘమొకటి
వైద్యశాలయునుండెఁ దద్వస్తువులను
జక్కఁగాఁజెప్పె నరహరి సంగ్రహించి
వినుచు బ్రహ్మేశ్వరియునేరు వేడ్కఁజూడ॥ 25

గీ॥ చెలఁగి దక్షిణహైందవ స్త్రీజనంబు
సింహళద్వీపమునుండు స్త్రీజనంబుఁ
గలిసివస్త్రప్రదర్శనక్రమము నెరపు
టిదియె మొదలంచువచియించి రెల్లవారు॥ 26

గీ॥ పలుఁ దెఱఁగులఁ గోలాటం
బులువై చిరిబాలికల్ గుముల్ గుములై వా
రుఁజూచియెనిమిడింటికి
నిలుఁజేరితి మఖిలజగదధీశ్వర వేడ్కన్॥ 27

సంపెంగ

సప్తమ పుష్పము

అ. ఇ. బా. మిషన్ ఆసుపత్రి

సీ॥ శ్రీమిాఆ విక్టోరి • యా మహారాజ్ఞి స్త్రీ
వైద్యాలయంబుః • సుస్థిరిల్లె
నమెరికా వారి వై • ద్యాలయం బిదిపరీ
క్షులం జేయు స్త్రీలు ద • క్షుతవహింత్రు
రోగార్తులగువారు • రోజురోజును వచ్చి
మందులందుచు నిండ్ల • మసలుచుండు
రోకడాక్టరిసటజనా • ళికిం బరీక్షలొనర్చి
తగు నౌషధముల గూర్చి • త్తగ నొసంగు

వెంటనే దాని విలువ • రప్పించుచుండు
నాది బుధవారముల వైద్య • మచటలేదు
వ్యాధి హెచ్చైనజనులవే • ర్పాటిచి చూచి
పెద్ద వైద్యాలయమున ని • ల్పింపం బంపు॥

గీ॥ ఏతెగవ్యాధులో కనుంగొని
యాతరగతి గదుల నిల్వ • నంపుచు వారికి

రాతిరి పవలును నరయుచుం
శ్రోతురు సెల పడుచు రోగములు వాయు తఱిన్ ॥ 2

క॥ శ్రీ "కుగ్ల" రాదిగాంగ న
నేకులు క్రైస్తవులు మందు • లిడుచుందురు సు
శ్లోకముగ నార్యసత్ప్రీతి
భాకారణముని తలంపు • డఖిల జనములున్ ॥ 3

సీ॥ ఎడలేని బాట సం • దడిమీఱి రేవగ
లును మందులను గొను • జనులతోడ
వ్యాధి పరీక్షింప • వలెనంచు నియమింపఁ
బడి నిల్వఁబడు మాన • వతులతోడ
నాఫీసు పేమంట్లు • కని మందుఁ గొనిపోవ
వచ్చిన యజమాని • బంట్లతోడ
తమవారిఁ గాంచు సందడి • నిర్ణయపు వేళఁ
జను దెంచి నను బంధు • సమితితోడ
భాగ్యవంతుల మోటారు • బండ్లతోడఁ
గొలఁది గుఱ్ఱపుబండ్ల సం • కులము తోడఁ
గాల్నడక వచ్చు చుండు నా • గరులతోడ
వాసి గనుచుండ నటఁ బెద్ద • వైద్యశాల॥ 4

కం॥ ఎక్కువ కష్టపుఁ గాలపు
చక్కఁబడును మాని మాని • సమకూరదు పెం
పెక్కిన శోధక మూలం
దిక్కు లెఱుఁగ జనము లేగు • చెంతున్ సతతమున్ ॥ 5

సీ॥ అయిదు గంటలకు శ • య్యాగారముల వీడి
ముఖమార్జనాదు లి • మ్ముగ నొనర్చి
తగిన వస్త్రముల క్రొ • త్తగఁ దాల్చి రేల్వాచు
పసివార లిచ్చిన • పటము లరసి
వ్యాధిలక్షణముల • స్ఫుటములపై వ్రాసి
ప్రొద్దటిమందు లి • మ్ముగ నొసంగి
పగటి వంతునవచ్చు • పనివాండ్రు తమ విధుల్
నెరవేర్చి యాహార • నియతిఁ దీర్చి

గృహముఁ దుడిచి సమ్మార్జన • క్రియ నొనర్చి
పరికరంబులు పరిశుభ్ర • పఱచుచుండ్రి
విధి విధానంపు టుపచార • విధులుగూర్తు
రయ్యాయధికారిణుల శిక్ష • ననుసరించి

కం॥ సమదృష్టియు ధీగరిమయు
విమర్శనము సత్క్రియాప్తి • వీణత గరిమన్
క్రమమొప్ప నొక్కడా క్రైసు
సమస్తరోగులను జూడఁ • జనుదెంచువడిన్॥

సీ॥ కానుపుగదులక • క్కడమినాయనే తెంచి
బాలెంతలను క్షేమ • వార్తలడిగి
నాడి పరీక్షించి • నాలుక పరీక్షించి
కంఠస్వరము జక్కఁ • గా గ్రహించి
సూతికావ్యాధి నెం • చు విమర్శన మొనర్చి
గుణదోషముల నెన్ని • గుర్తు లరసి

కష్టపుఁగాన్పు నె • గ్గఁగ శస్త్ర మొనరించు
పురిటాలి పనుల నే • ర్పున నొనర్చి
వ్రాసియుంచిన దినచర్య • పటముఁజూచి
నేఁడు నడిపించు మందుల • నిర్ణయించి
పురిటిపాపల కుపచార • ముల విధించి
దినము దినమట్టురోగులఁ • గనుచునుండు॥

కం॥ తమపనులఁ దీర్చికొని య
ప్రమత్తతఁ మెలఁగుచుందురి • పనివారలులో
పము లొదవు తఱిని జక్కని
విమర్శనము కమ్మదలయు • వెలయుచునుండున్॥

సీ॥ కొంత కాలము నిల్చి • కొలువు చేసినఁగాని
యధికారధర్మంబు • నందఁబోరు
నిర్ణీత వర్షముల్ • నిండునంతకుగాని
పనినుండి విడుదలన్ • బడయఁబోరు
ఒకవర్షమునకునో • యొక్క మాసమునఁ గాని
తమయూరు గను నాస • దలఁపరారు
నెల నెల కొక నాఁటి • సెల వబ్బునే కాని
సరిహద్దు దాటు • నిశ్చయము లేదు
గీ॥ విద్యతో నాట పాటలన్ • విరివిఁ జెందు
తారతమ్యంపు టుద్యోగ • ధర్మములను
బెంపురాణింప మిషనరీ • వేతనముల
గొనుచు వర్తింత్రు తరుణులాకొల్వులోన॥

కం॥ ధనవంతులు చండాలని
ఘనంబగున వ్యాధి మాన్పఁగా నిత్తురుత
ద్ధనమే బీదల కుపయో
గ నిమిత్తంబగు నటంచుఁ • గైకొందురిటన్॥

సీ॥ నిలువెల్ల వీక్షించి • నిమిషంబులో రోగ
ములనిర్ణయముసేయునర్పు • బుద్ధినేర్పు
వ్యాధిలక్షణముని • ర్ణసంబు గావించి
తచ్చికిత్సలొనర్పు దండినేర్పుఁ
దేశకాలములవ • స్థలు బాధ శరీర
తత్వముల్ గుర్తించు • తలఁపునేర్పుఁ
దగునోషధుల నరచి • తల్లిఁ సమకూర్చి
మందుల నడిపించు • మంచినేర్పు

గీ॥ మెనర్పుపైఁ బడ్డగుజిన శాస్త్ర • మెఱయునేర్పు
సకలజనుల మెప్పించఁజాలునేర్పు
